సూర్య 19వ వసంతంలోకి ...
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
గురువారం | 1 జనవరి 2026 | హైదరాబాద్
సంపుటి 19 | సంచిక 72
పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, పుష్య మాసం శుక్లపక్షం ద్వాదశి రా.11.08, కృత్తిక రా.11.32, వర్జ్యం మ.12.21 నుంచి 1.50 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.26 నుంచి 12.11 వరకు

## తిరుమలలో వైభవంగా చక్రస్నాన
# మహోత్సవం

- మార్మోగిన గోవింద నామస్మరణ
- మూలవిరాట్టుకు ప్రాతఃకాల కైంకర్యాల తర్వాత సుదర్శన చక్రస్నానం
- సుదర్శన చక్రానికి సుగంధపరిమళ ద్రవ్యాలతో అభిషేకం



తిరుమలలో వైకుంఠ ద్వాదశి పర్వదినాని పురస్కరించుకొని చక్రస్నాన మహోత్సవాన్ని టీటీడీ శాస్త్రోక్తంగా నిర్వహించింది. తెల్లవారుజామున శ్రీవారి మూలవిరాట్టుకు ప్రాతఃకాల కైంకర్యాలు ముగిసిన అనంతరం గర్భాలయం నుంచి శ్రీవారి సుదర్శన చక్రాన్ని అర్చకులు ఆలయం వెలుపలకు తీసుకొచ్చారు. పల్లకిలో మాడవీధిలో ఊరేగింపుగా పుష్కరిణికి తీసుకెళ్లారు. వరాహస్వామి ఆలయ ప్రాంగణంలో సుదర్శన చక్రానికి సుగంధపరిమళ ద్రవ్యాలతో అభిషేకాన్ని నిర్వహించారు. అనంతరం వేదమంత్రోచ్ఛరణల మధ్య శుభముహూర్తంలో పుష్కరిణిలో చక్రాన్ని మూడుసార్లు ముంచడంతో ద్వాదశి చక్రస్నాన ఉత్సవం ముగిసింది. ఈ కార్యక్రమంలో వందలాది భక్తులు, టీటీడీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 2026లోనైనా మంచి పాలన
# అందించండి

- 2025లో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను గుర్తు చేసుకోండి
- ఎంఎన్ఆర్ఈజీపీ, ఎన్నికల రోల్స్ ప్రత్యేక సవరణ లు కేవలం ఉదాహరణలే
- కోట్లాది పేదల జీవనాధారానికి దెబ్బతీసే అధికారం మీకెక్కడిది
- 60:40 నిధుల భాగస్వామ్యం పెట్టడం రాష్ట్రాలపై భారం
- కేంద్రంపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విమర్శనాస్త్రాలు


6లో

కొత్త ఏడాది సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. 2025లో బీజేపీ పాలనలో దేశం అనేక సమస్యలను ఎదుర్కొందని ఆరోపించారు. నూతన సంవత్సరంలోనైనా ప్రజలకు మంచి పాలన అందించాలని కేంద్రానికి సూచించారు. బుధవారం బెంగళూరులో మీడియాతో మాట్లాడిన ఖర్గే, 2026లో అందరికీ మంచిగా ఉండాలి. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నాను. వచ్చే ఏడాదిలో ప్రభుత్వాలు నిజమైన మంచి పాలన అందించాలి అని అన్నారు. అయితే అదే సమయంలో 2025లో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను గుర్తు చేస్తూ బీజేపీపై విరుచుకుపడ్డారు.

## లాభాల్లో స్టాక్
# మార్కెట్లు


5లో

- 26 వేల మార్క్ దాటిన నిఫ్టీ
- వరుసగా పదో ఏడాది లాభాలను అందించిన నిఫ్టీ
- ఐటీ మినహా అన్ని రంగాల్లో కొనుగోళ్ల సందడి
- ఆకట్టుకున్న మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు

## రైలు ప్రయాణికులకు
# బంపర్ ఆఫర్


6లో

- అన్‌రిజర్వుడు టికెట్లపై 3% డిస్కౌంట్!
- డిజిటల్ పేమెంట్ ద్వారా టికెట్లు బుకింగ్‌పై 3 శాతం డిస్కౌంట్

రైల్‌వన్ యాప్ ద్వారా టికెట్లు కొనుగోలు చేస్తున్న వారికి రైల్వేశాఖ బంపర్ ఆఫర్ ప్రకటించింది. డిజిటల్ పేమెంట్ మోడల్‌లో రైల్‌వన్ యాప్ ద్వారా అన్‌రిజర్వుడు టికెట్లను కొనుగోలు చేస్తే 3శాతం డిస్కౌంట్ అందించనున్నట్లు తెలిపింది.

## సొరంగంలో రెండు లోకో రైళ్లు ఢీ

- 88 మంది కార్మికులకు గాయాలు
- సొరంగంలో ఢీకొన్న కార్మికులను తీసుకెళ్తున్న రెండు లోకో రైళ్లు

కార్మికులను తీసుకెళ్తున్న రెండు లోకో రైళ్లు సొరంగం లోపల ఢీకొన్న ఘటన ఉత్తరాఖండ్లోని చమోలీ జిల్లాలో జరిగింది. నిర్మాణంలో ఉన్న విష్ణుగఢ్-పిపాల్‌కోటి జలవిద్యుత్ ప్రాజెక్టు లోపల జరిగిన ఆ ప్రమాదంలో 88 మంది కార్మికులు గాయపడ్డారు.


6లో

## సరిగ్గా ఆరేళ్ల క్రితం కోవిడ్-19 ఎంట్రీ

- చైనా వూహాన్ నగరంలో మొదటగా కేసులు
- 2020 మార్చి నాటికి ప్రపంచంలో చాలా దేశాల్లో లాక్‌డౌన్


6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## తెలంగాణ పర్యాటక
# రంగానికి మహర్దశ

- రూ.22,324 కోట్ల పెట్టుబడి ఒప్పందాలు ; సుమారు 90,000 ఉద్యోగాల సృష్టి
- పర్యాటకుల భద్రతే ధ్యేయంగా టూరిస్ట్ పోలీస్ అద్భుత సేవలు
- తెలంగాణ టూరిజం పాలసీ 2025-2030 ద్వారా సమగ్ర అభివృద్ధి
- 2025 విజయాలను, 2026 లక్ష్యాలను వెల్లడించిన పర్యాటక శాఖ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దిశానిర్దేశంలో తెలంగాణ పర్యాటక రంగం అంతర్జాతీయ స్థాయిలో అద్భుతమైన ప్రగతిని సాధించిందని పర్యాటక శాఖ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొంది. 2025 సంవత్సరంలో పర్యాటక శాఖ సాధించిన ప్రగతిని, 2026 లో సాధించబోయే లక్ష్యాలు, భవిష్యత్ ప్రణాళికలను ఆ శాఖ అధికారులు వెల్లడించారు.


2లో

## యూరియా సరఫరాపై
# నిరంతర పర్యవేక్షణ

- అన్ని జిల్లాలలో సమృద్ధిగా నిల్వలున్నాయి
- రైతులలో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రయత్నాలు
- యాప్ అమలు చేస్తున్న జిల్లాలలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైతులకు అందుతున్నాయి
- ఈ యాప్‌పై కూడా దుష్ప్రచారం
- మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు


2లో

రాష్ట్రంలో ఎరువుల సరఫరాపై ప్రభుత్వం నిరంతర పర్యవేక్షణ చేపడుతోందని, అన్ని జిల్లాల్లో సమృద్ధిగా నిల్వలు ఉన్నప్పటికీ రైతులలో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రబీ సీజన్‌కు అవసరమైన మొత్తం 10.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాలో ఇప్పటికే సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేసినట్లు మంత్రి తెలిపారు. గత సంవత్సరం డిసెంబర్ నెల అమ్మకాలతో పోలిస్తే, ఈ డిసెంబర్‌లో రైతులు లక్ష మెట్రిక్ టన్నుల మేరకు అదనంగా యూరియా కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు.

## అంతా ఇంతే!




హేపీ న్యూ ఇయర్ !

## 2025లో మెరిసిన
# హైదరాబాద్

- ఒకవైపు అందాల భామలు, ఇంకోవైపు భారీ పెట్టుబడులు
- 2025లో హైదరాబాద్‌లో జరిగిన సంఘటనలు
- ఈవెంట్ నిర్వహించాలన్నా భాగ్యనగరమే కేరాఫ్ అడ్రస్
- పెట్టుబడులకు క్యూ కట్టిన కంపెనీలు
- ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇక్కడి నుంచే పరికరాలు


2లో

## నేటి నుంచి రోడ్డు భద్రతా
# మాసోత్సవాలు

- ప్రతి విద్యార్థి వారి తల్లిదండ్రులతో రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తామని హామీ పత్రం ఇవ్వాలి
- ప్రతి పాఠశాల రోడ్ భద్రతా క్లబ్‌లో చేరాలి
- రవాణా శాఖ సూచనలు పాటించండి
- హెల్మెట్ ధరించాలి.. మద్యం తాగి వాహనం నడపరాదు
- రాంగ్ రూట్లో ప్రయాణం వద్దు, అతివేగంతో వాహనం నడపరాదు
- మంత్రి పొన్నం ప్రభాకర్

నేటి నుండి జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలి అని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. నేటి జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు ప్రారంభం అవుతున్నాయి. తెలంగాణ రవాణా శాఖ పక్షాన జనవరి 1 నుండి 31 వరకు రహదారి భద్రతా మాసోత్సవాలు. అన్ని జిల్లాలు , మండలాలు , గ్రామాల్లో రోడ్డు భద్రత మాసోత్సవం కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్న.


2లో

## జెలెన్స్కీని
# చంపేస్తాం


6లో

### రష్యా వార్నింగ్!

ప్రపంచమంతా 2026 కొత్త సంవత్సరం వేడుకలకు సిద్ధమవుతుంటే.. రష్యా, ఉక్రెయిన్ సరిహద్దుల్లో మాత్రం మంటలు రేగుతున్నాయి. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ డ్రోన్లతో దాడికి ప్రయత్నించిందనే ఆరోపణల నేపథ్యంలో రష్యా మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత భద్రతా మండలి డిప్యూటీ ఛైర్మన్ దిమిత్రి మెద్వెదేవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

# బీసీ రిజర్వేషన్లు పెంచకుంటే ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలను అడ్డుకుంటాం




● బీసీ రిజర్వేషన్లు పెంచే బాధ్యత బిజెపి, కాంగ్రెస్ పార్టీలదే ● బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం అసెంబ్లీలో రాజకీయ కార్యచరణ ప్రకటించాలి ● ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలు పెడతామంటే అసెంబ్లీ ముట్టడిస్తా ● జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి ● రిజర్వేషన్ల పెంపు కోసం జాతీయ స్థాయిలో బీసీలు పోరాడాలి ● త్వరలో ప్రధానిని కలిసి రిజర్వేషన్ల పెంచాలని విన్నవిద్దాం ● బండారు దత్తాత్రేయ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీ రిజర్వేషన్లు పెంచకుండా ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తే వేలాది మందితో రాష్ట్ర అసెంబ్లీని ముట్టడిస్తామని బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బీసీ రిజర్వేషన్ల పెంపుపై బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో, గుజ్జ కృష్ణ సమన్వయం తో అఖిలపక్ష పార్టీలు బీసీ సంఘాల సంయుక్త సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, కాంగ్రెస్ నేత వి.హెచ్, టిఆర్ఎస్ నేతలు సీ మధుసూనా చారి, వి శ్రీనివాస్ గౌడ్, టీజేఎస్ నేత పల్లె వినయ్, సిపిఐ నేత ధనుంజయ నాయుడు హాజరయ్యారు. మొదటగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు పెంచకుండా ప్రభుత్వం ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల నిర్వహిస్తామంటే ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునే ప్రసక్తి లేదని కామారెడ్డి డిక్లరేషన్ చట్టబద్ధంగా అమలు చేసిన తర్వాతనే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో చర్చించి కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి పెంచడానికి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి రాజకీయ పోరాట కార్యక్రమం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లు పెంచకుండా బిజెపి మోకాలు అడ్డుతుందని, బిజెపికి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే నూతన సంవత్సరంలోనైనా బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం తెలిపాలని ఆయన డిమాండ్ చేశారు బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం జనవరిలో బీసీ సర్పంచుల రాష్ట్ర సమాచార ఏర్పాటు చేస్తామని ఫిబ్రవరి రెండో వారం నుండి బీసీల రథయాత్ర రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టి ఏప్రిల్ మాసంలో లక్షల మందితో హైదరాబాదులో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు బీసీల పోరాట ఫలితంగానే బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు 86% సర్పంచులుగా గెలిచారని ఇది తమ పోరాట విజయమని ఆయన తెలిపారు.

హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల అంశం జాతీయస్థాయి పరిధిలో ఉందని బీసీ సంఘాలు ఒక్కతాటి మీదికి వచ్చి బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం జాతీయస్థాయిలో పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఓబీసీ ప్రధానిగా ఉన్న నరేంద్ర మోడీ సామాజిక న్యాయం అమలు చేయడానికి ముందు వరుసలో ఉన్నారని మోడీ గారిని ఒప్పించి మెప్పిచ్చి బీసీ రిజర్వేషన్లు సాధిద్దామని త్వరలోనే ప్రధాని మంత్రి సమయం కోరుతామని బీసీ రిజర్వేషన్ అంశంలో ప్రధానమంత్రిని కలవడానికి ప్రయత్నిస్తానని దత్తాత్రేయ వెల్లడించారు. కాంగ్రెస్ నేత వి హనుమంతరావు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల అంశంపై కేంద్ర ప్రభుత్వాన్ని పైన ఒత్తిడి పెంచడానికి వచ్చే బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ తరపున ప్రైవేటు బిల్లు ప్రవేశపెడతామని ప్రవేటు బిల్లు ప్రవేశపెట్టే బాధ్యతను కూడా కాంగ్రెస్ సాధిస్తారని తనకు అప్పజెప్పిందని ఆయన వెల్లడించారు.బీసీ రిజర్వేషన్ల పై బిఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉంది, అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల పెంపు తీర్మానానికి మద్దతు తెలపడం జరిగింది, అఖిల పక్ష భేటీలో మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉందనీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, కోచెర్మన్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందరం గణేష్ చారి, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కుర్మా, బీసీ మహిళా సంఘం అధ్యక్షులు బి మని మంజరి సాగర్, బీసీ జేఏసీ వైస్ చైర్మన్ దీటి మల్లయ్య, కాటేపల్లి వీరస్వామి, పిట్ల శ్రీధర్, బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, బీసీ జేఏసీ కన్వీనర్ మట్ట వెంకట్ గౌడ్, జాజుల లింగం గౌడ్, ఇదిగ శ్రీనివాస్ గౌడ్, వేముల రామకృష్ణ, గూడూరు భాస్కర్ మేరు, ఉదయ్ నేత, తారాకేశ్వరి, మాధవ్ మేరు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పర్యాటక రంగానికి మహర్దశ

● రూ.22,324 కోట్ల పెట్టుబడి ఒప్పందాలు; సుమారు 90,000 ఉద్యోగాల సృష్టి ● పర్యాటకుల భద్రతే ధ్యేయంగా టూరిస్ట్ పోలీస్ అద్భుత సేవలు ● తెలంగాణ టూరిజం పాలసీ 2025-2030 ద్వారా సమగ్ర అభివృద్ధి ● 2025 విజయాలను, 2026 లక్ష్యాలను వెల్లడించిన పర్యాటక శాఖ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దిశానిర్దేశంలో తెలంగాణ పర్యాటక రంగం అంతర్జాతీయ స్థాయిలో అద్భుతమైన ప్రగతిని సాధించిందని పర్యాటక శాఖ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొంది. 2025 సంవత్సరంలో పర్యాటక శాఖ సాధించిన ప్రగతిని, 2026 లో సాధించబోయే లక్ష్యాలు, భవిష్యత్ ప్రణాళికలను ఆ శాఖ అధికారులు వెల్లడించారు.

ప్రధాన విజయాలు – 2025:

ఎకో (పర్యావరణ), మెడికల్ (వైద్య), హెరిటేజ్ (వారసత్వ), స్పిరిచ్వల్ (ఆధ్యాత్మిక), రూరల్ అండ్ ట్రైబల్ (గ్రామీణ, గిరిజన), సినిమా, వెడ్డింగ్ డెస్టినేషన్, స్పోర్ట్స్ టూరిజంపై దృష్టి సారించి తెలంగాణ టూరిజం పాలసీ 2025–2030 ని అమలులోకి తెచ్చామని, దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను () అభివృద్ధిని వివరించారు.

టూరిజం కాంక్లేవ్ 2025 ద్వారా 30 ప్రాజెక్టులకు గానూ రూ.15,279 కోట్ల పెట్టుబడి ఒప్పందాలు జరిగాయి, తద్వారా సుమారు 50,000 ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ద్వారా మరో రూ.7,045 కోట్ల పెట్టుబడులు, 40,000 ఉద్యోగాల సృష్టి జరగనుంది. ముఖ్యంగా ఫుడ్‌లింక్ గ్లోబల్ సెంటర్ (రూ.3,000 కోట్లు), సారస్ ఇన్‌ఫ్రా (రూ.1,000 కోట్లు), స్మార్ట్ మొబిలిటీ (రూ.1,000 కోట్లు) వంటి సంస్థలు భారీ పెట్టుబడులతో ముందుకు వచ్చాయిని చెప్పారు.

పర్యాటక రంగంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి సరికొత్త పథాన దూసుకెళుతుంది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 123 ప్రాజెక్టులలో ఇప్పటికే 78 ప్రాజెక్టులు విజయవంతంగా పూర్తయ్యాయి. దీనికి అదనంగా, కేంద్ర ప్రభుత్వ పథకాలైన స్వదేశ్ దర్శన్ 2.0 మరియు ప్రసాద్ కింద రూ. 275 కోట్ల విలువైన పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా అనంతగిరి కొండల్లో ఎకో-టూరిజం జోన్స్ , భువనగిరి కోట వద్ద ఎక్స్‌పీరియెన్షియల్ జోన్‌ను తీర్చిదిద్దుతున్నారు. అలాగే, జల పర్యాటకాన్ని ప్రోత్సహిస్తూ హుస్సేన్ సాగర్‌లో 120 మంది ప్రయాణించగల ముచుకుంద అనే డబుల్ డెక్కర్ బోటును పర్యాటక శాఖ అందుబాటులోకి తెచ్చింది.

ప్రపంచ సుందరీ వేడుకలు హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి గమ్యస్థానంగా నిలిపడమే కాకుండా, 110 దేశాల నుండి వచ్చిన సుందరీమణులు పర్యాటక రాయబారులుగా మారి మన పర్యాటక ప్రాంతాలను అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం చేశారు. ఇది హైదరాబాద్‌ను కేవలం పెట్టుబడులకే కాకుండా, వ్యాపారానికి సురక్షితమైన, అనుకూలమైన రాష్ట్రంగా నిరూపించిందని ఉద్ఘాటించారు.

బతుకమ్మ పండుగను ప్రపంచ వేదికపై నిలబెడుతూ.. అతిపెద్ద బతుకమ్మ (19.44 మీటర్లు), 1,354 మంది మహిళలతో అతిపెద్ద జానపద నృత్యం ప్రదర్శించి సెప్టెంబర్ 29, 2025న రెండు గిన్నిస్ రికార్డులు సాధించామని సగర్వంగా ప్రకటించారు

పర్యాటకుల భద్రత కోసం 80 మంది ప్రత్యేక శిక్షణ పొందిన అధికారులతో అక్టోబర్ 13, 2025న ప్రారంభించిన టూరిస్ట్ పోలీస్ వ్యవస్థ అద్భుతమైన ఫలితాలను ఇస్తోందన్నారు. పర్యాటకుల సౌకర్యార్థం యూనిఫైడ్ ఆన్‌లైన్ పోర్టల్, డిజిటల్ ట్రావెల్ కార్డులు వంటి వినూత్న సేవలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.

2026 లక్ష్యాలు :

రాబోయే 2026 సంవత్సరానికి గానూ పర్యాటక శాఖ స్పష్టమైన ప్రణాళిక వివరాలను ప్రకటించింది:

హైదరాబాద్ - సోమశిల - శ్రీశైలం సర్క్యూట్‌లో హెలీ టూరిజం సేవలను పూర్తిస్థాయిలో హెలీ టూరిజం అందుబాటులోకి తేవడం.

నాగార్జున సాగర్, సోమశిల, బస్వాపూర్ వంటి ప్రాంతాలను అత్యుత్తమ వెడ్డింగ్ డెస్టినేషన్లుగా అభివృద్ధి చేయడం.

నాగార్జున సాగర్, బస్వాపూర్, సోమశిలలో కొత్త వెడ్డింగ్ డెస్టినేషన్ల అభివృద్ధి

మెడికల్ టూరిజం సొసైటీని స్థాపించి, హైదరాబాద్‌ను గ్లోబల్ మెడికల్ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దడం.

జనవరి 13, 14, 15న ఇంటర్నేషనల్ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ షోలను నిర్వహించడం. 19 దేశాల నుండి 40 మంది అంతర్జాతీయ, 55 మంది జాతీయ కైట్ ప్లేయర్స్ భాగస్వాములు కానున్నారు.

హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్ 2026: జనవరి 16–18 వరకు ఐరోపా దేశాలకు నుంచి వచ్చే ప్రతినిధులతో అంతర్జాతీయ స్థాయి 15 బెలూన్లతో ప్రదర్శన.

డ్రోన్ షో 2026: గచ్చిబౌలి స్టేడియంలో జనవరి 13, 14న హైటెక్ డ్రోన్లతో వినూత్న ప్రదర్శన

జాతీయఅంతర్జాతీయ స్థాయిలో బ్రాండింగ్ పై ప్రత్యేక దృష్టి.

తెలంగాణ పర్యాటక రంగం కేవలం వినోదానికే పరిమితం కాకుండా, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా, స్థానిక ప్రజలకు ఉపాధి కల్పించే వనరుగా మారుతోందిని ఆశాఖ అధికారులు స్పష్టం చేశారు.



# 2025లో మెరిసిన హైదరాబాద్

● ఒకవైపు అందాల భామలు, ఇంకోవైపు భారీ పెట్టుబడులు ● 2025లో హైదరాబాద్‌లో జరిగిన సంఘటనలు ● ఈవెంట్ నిర్వహించాలన్నా భాగ్యనగరమే కేరాఫ్ అడ్రస్ ● పెట్టుబడులకు క్యూ కట్టిన కంపెనీలు ● ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇక్కడి నుంచే పరికరాలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : 2025లో హైదరాబాద్ ఎంతో కీర్తిని గడించిందనే చెప్పాలి. ఈ ఏడాది భాగ్యనగరానికి సిరులు కురిశాయి. హైదరాబాద్లో ఏ ఈవెంట్ నిర్వహించిన సక్సెస్ అయింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాలకు హైదరాబాద్ వేదికైంది. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్, మిస్ వరల్డ్, మెస్సి ది గోట్ పర్యటన, సల్మాన్ఖాన్ ఇండియన్ సూపర్క్రాస్ రేసింగ్ లీగ్, హైదరాబాద్ బుక్ ఫెయిర్ వంటి ప్రత్యేక ఈవెంట్లను సమర్థంగా నిర్వహించి ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. ఎక్కడైనా ఈవెంట్ నిర్వహించాలన్నా దానికి భాగ్య నగరాన్నే ఎంచుకునే స్థాయికి ఎదిగింది. ఆపరేషన్ సిందూర్లో యుద్ధవిమానాలు, చంద్రయాన్ పరిశోధనకు నగరం నుంచే పరికరాలు వెళ్లాయనే విషయం తెలుసు కదా. ఆయా కార్యక్రమాల సమర్థ నిర్వహణతో అత్యంత సురక్షిత నగరంగా ప్రపంచానికి గట్టి సందేశాన్నే పంపించింది.

ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు : ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ ద్వైవార్షిక మహాసభలు జనవరి 3 నుంచి 5 వరకు హెచ్ఐసీసీ వేదికగా వైభవంగా నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వాళ్లని సంఘటితం చేసి తెలుగు భాష, తెలుగు జాతి వారసత్వ సంపద, సాహిత్యం పరిపుష్టం చేయడానికి పలు సమావేశాలు, చర్చలు, సమాలోచనలు, కళా ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలకు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్రెడ్డి, చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. ఈ మహాసభలు ఎంతో వైభవంగా జరిగాయి.

భళా బయో ఏషియా సదస్సు : హైదరాబాద్ నగరం వేదికగా బయో ఏషియా సదస్సు ఘనంగా నిర్వహించారు. బయో టెక్నాలజీ రంగ పరిశ్రమలు, మార్పులు, నూతన ఆవిష్కరణలు చర్చించడానికి ఫిబ్రవరి 24 నుంచి 26 వరకు ఈ సదస్సును నిర్వహించారు. ఇందులో సుమారు 50 దేశాల నుంచి 3000 మంది ప్రతినిధులు హాజరు అయ్యారు. ఈ బయో ఏషియా సదస్సులో 200 కంపెనీలు తమ ఉత్పత్తులను ప్రదర్శించాయి.

నగరం వేదికగా బయో ఏషియా సదస్సు ఘనంగా నిర్వహించారు. బయో టెక్నాలజీ రంగ పరిశ్రమలు, నూతన ఆవిష్కరణలు, మార్పులపై చర్చించడానికి ఫిబ్రవరి 24 నుంచి 26 వరకు ఈ సదస్సు నిర్వహించారు. ఇందులో సుమారు 50 దేశాల నుంచి 3వేల మంది ప్రతినిధులు హాజరయ్యారు. 200 కంపెనీలు.. తమ ఉత్పత్తులను ప్రదర్శించాయి.

మెస్సి మేనియా : ది గోట్ ఇండియా టూర్ పర్యటన నేపథ్యంలో ఫుట్బాల్ దిగ్గజం మెస్సి డిసెంబరు 13న హైదరాద్కు వచ్చారు. మెస్సి రాకతో నగరం మొత్తం ఫుట్బాల్ జోష్లో మునిగిపోయింది. మెస్సితో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఎగ్జిబిషన్ మ్యాచ్ ఆడటంతో ఆ సంబరం అంబరాన్ని అంటింది. ఆరోజు రాత్రి సుమారు గంటపాటు ఉప్పల్ స్టేడియంలో కనిపించడంతో క్రీడా అభిమానులు ఉర్రూతలు ఊగారు.

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ : రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించింది. మీర్ఖాన్పేటలోని భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబరు 8,9 తేదీల్లో ఈ సదస్సు కొనసాగింది. సీఎం రేవంత్రెడ్డి సమిట్ విజయవంతమయ్యేలా కృషి చేశారు. ఈ సదస్సు చివరిరోజు తెలంగాణ రైజింగ్–2047 విజన్ డాక్యుమెంట్ను విడుదల చేశారు.

అందాల పోటీలతో అదరహో : హైదరాబాద్ సిటీ వేదికగా 72వ ఎడిషన్ మిస్ వరల్డ్–2025 పోటీలు ఎంతో ఘనంగా జరిగాయి. ఈ పోటీల్లో మొత్తం 108 దేశాల నుంచి పోటీదారులు పాల్గొన్నారు. ఈ ఈవెంట్ మే 10న ప్రారంభమైంది. గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియం వేదికగా నిలిచింది. అనంతరం చార్మినార్, గోల్కొండ కోట సందర్శన, లాడ్ బజార్ హెరిటేజ్ వాక్ చేశారు. మే 31న గ్రాండ్ ఫినాలేలో థాయ్లాండ్ భామ ఓపల్ సుచాత ప్రపంచ సుందరి కిరీటాన్ని దక్కించుకున్నారు.

ఇలాంటివి మరెన్నో : ఇలాంటి ఎన్నో కార్యక్రమాలకు హైదరాబాద్ మహానగరం వేదికైంది. హైటెక్ సిటీలో జనవరి 24 నుంచి 26 వరకు హైదరాబాద్ లిటరరీ ఫెస్టివల్ అనేక అంశాలపై చర్చించారు. డిసెంబరు నెలలో జరిగిన హైదరాబాద్ బుక్ ఫెయిర్. ప్రసాద్ ఐమాక్స్లో ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహించారు. హైదరాబాద్ నగర వేదికగా దేశంలోనే అతిపెద్ద పాప్ కల్చర్ ఫెస్టివల్ కామికాన్ ఇండియా 2025–26 జరిగింది. బాలీవుడ్ నటుడు సల్మాన్ఖాన్కి చెందిన ఇండియన్ సూపర్క్రాస్ రేసింగ్ లీగ్ కూడా ఇక్కడి గచ్చిబౌలి స్టేడియంలోనే నిర్వహించారు.

# మహిళల భద్రతకు దియా యాప్

● డేటా డిజిటలైజేషన్ సమస్యకు పరిష్కారంగా చిట్టి ఏఐ ● యువ ఆవిష్కర్తలకు వేదికగా టచ్ ఏ లైఫ్ ఫౌండేషన్ ● ఇంజినీరింగ్ విద్యార్థుల ఏఐ ఆధారిత ఆవిష్కరణలు




హైదరాబాద్ : ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ రంగాల్లో ఏఐ వినియోగం రోజురోజుకూ విస్తృతమవుతోంది. ఈ సాంకేతికతను కేవలం ఉద్యోగాలు, కెరీర్ అవకాశాలకే పరిమితం చేయకుండా, సమాజ సమస్యల పరిష్కారానికి వాడుకుంటున్నారీ విద్యార్థులు. ఈ యువ ఆవిష్కర్తల ప్రతిభను ప్రోత్సహించేందుకు టచ్ ఏ లైఫ్ ఫౌండేషన్ వేదికైంది. హైదరాబాద్ టీ–హబ్‌లో నిర్వహించిన ఇన్నోవేషన్ ఫర్ సోషల్ చేంజ్ కార్యక్రమం ఇందుకు నిదర్శనంగా నిలుస్తుంది. మహిళల భద్రత నుంచి వైద్య రంగం వరకూ విద్యార్థులు రూపొందించిన ఏఐ ఆధారిత వినూత్న ఆలోచనలివీ.

విద్యార్థుల్లో ఆవిష్కరణ దృక్పథాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో టచ్ ఏ లైఫ్ ఫౌండేషన్ ఇన్నోవేషన్ ఫర్ సోషల్ చేంజ్ పేరుతో ఓ కార్యక్రమం నిర్వహించింది. హైదరాబాద్‌లోని వివిధ కాలేజీలకు చెందిన 200 మందికి పైగా విద్యార్థులు ఇందులో పాల్గొని 20 ఆవిష్కరణలను ప్రదర్శించారు. వీటిలో ఉత్తమమైన 3 ఆవిష్కరణలకు నగదు బహుమతులు అందజేశారు. మొదటి విజేతకు 50 వేల రూపాయలు, రెండో, మూడో విజేతలకు 30, 20 వేల చొప్పున అందజేశారు.

దియా పేరుతో ప్రత్యేక యాప్ : సమస్య వస్తే మహిళలు ఎవరితో చెప్పుకోవడానికి ఇష్టపడరు. న్యాయ సలహాలు ఎవరినేం అడుగుతాములే అని వదిలేస్తారు. తమలో తాము నలిగిపోతారు. అలాంటి వారికోసం మల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజీలో మూడో ఏడాది చదువుకున్న విద్యార్థులు దియా పేరుతో ప్రత్యేక యాప్ రూపొందించారు. ఇందులో మహిళలు తమ సమస్యలు, మానసిక ఒత్తిడి, న్యాయ సహాయం వంటివి పంచుకోవచ్చు. తద్వారా మెంటల్, లీగల్ సపోర్ట్ పొందువచ్చు.ఈ ఆవిష్కరణకు ముదటి బహుమతి లభించింది.

మహిళల భద్రతకు దియా యాప్ – డేటా డిజిటలైజేషన్ సమస్యకు పరిష్కారంగా చిట్టి ఏఐ

మహిళలు సమస్యలను చెప్పడానికి ఎక్కువగా ముందుకురారు. మేము మార్చి నుంచి దియా యాప్పై పని చేస్తున్నాను. మహిళల భద్రతా, మద్దతు కోసం దియా ఉంటుంది. ఇది ఎక్కడైనా ఉంటుంది. అందరికీ యాక్సెస్ ఉండేలా రూపొందిస్తున్నాం. ఇది భవిష్యత్తులో కచ్చితంగా ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నాం –సోహా, దియా యాప్ ఫౌండర్

ఫార్మసీల్లో జంతు ప్రయోగాలను తగ్గించడం కోసమే : మెడికల్ రంగంలో జంతు ప్రయోగాలను తగ్గించాలనే లక్ష్యంతో ముందుకెళ్తుంది విద్యార్థిని. ఉస్మానియా యూనివర్సిటీలో ఇంజినీరింగ్ నాలుగో సంవత్సరం చదువుతున్న ఫాతిమా బిహేవియర్ నెట్ అనే ఏఐ ఆధారిత ప్రీ-క్లినికల్ డ్రగ్ టెస్టింగ్ టూల్‌ను ఆవిష్కరించింది. ఫార్మసీల్లో జంతు ప్రయోగాల వినియోగాన్ని తగ్గించి, డ్రగ్ టెస్టింగ్‌ను వేగంగా, నైతికంగా చేయడమే ఈ టెక్నాలజీ ప్రత్యేకత. భవిష్యత్తులో అన్ని ల్యాబ్‌ల్లో ఉపయోగంలోకి తీసుకురావాలని లక్ష్యంతో పనిచేస్తున్నామని అంటున్నారు. ఈ ఆవిష్కరణకు రెండో బహుమతి వచ్చింది.

డేటా డిజిటలైజేషన్ సమస్యకు పరిష్కారంగా రుత్విక్, ప్రశాంత్ 'చిట్టి ఏఐ' ను రూపొందించారు. కంపెనీల పాతడేటా డిజిటలైజ్ చేయడమే కాక, భవిష్యత్తు విజయావకాశాలను అంచనా వేసేలా ఈ టూల్ పనిచేస్తుంది. సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమలను పటిష్టం చేయడానికి చిట్టి ఏఐను ఉపయోగించి డిజిటల్ డేటాతో వేగంగా అక్యూరెసీతో పని చేసేలా వెబ్‌సైట్ ఉపయోగపడుతుందన్నారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు 8, 9, 13కు అనుగుణంగా ఈ ప్రాజెక్ట్ ఉండటంతో మూడో బహుమతిని సొంతం చేసుకున్నారీ విద్యార్థులు. మిలియన్ యువతకు శిక్షణే మా లక్ష్యం : యువత సమస్యలను గుర్తించి, పరిష్కారాలను రూపొందించేలా ప్రోత్సహించడమే తమ లక్ష్యమని అంటున్నారు టిఏఎల్ గ్లోబల్ ఛైర్‌పర్సన్ వీణ గుండవెల్లి. పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో 12 వారాల కార్యక్రమం ద్వారా ఏఐని సామాజిక మేలుకోసం ఎలా ఉపయోగించాలో నేర్పుతున్నామన్నారు. భారత్, యూకే, యూఎస్‌లలోని విద్యార్థులతో కలిసి ఒక మిలియన్ యువతకు శిక్షణ ఇవ్వడమే తమ లక్ష్యమని అంటున్నారీమె. సామాజిక సమస్యల పరిష్కారానికి ఏఐని ఆయుధంగా మార్చుతున్న ఈ యువత ప్రయత్నాలు భవిష్యత్తుకు ఆశాజనకంగా మారుతున్నాయి.




## నేటి నుంచి రోడ్డు భద్రతా మాసోత్సవాలు

● ప్రతి విద్యార్థి వారి తల్లిదండ్రులతో రోడ్డు బద్రత నిబంధనలు పాటిస్తామని హామీ పత్రం ఇవ్వాలి ● ప్రతి పాఠశాల రోడ్ భద్రతా క్లబ్‌లో చేరాలి ● రవాణా శాఖ సూచనలు పాటించండి ● హెల్మెట్ ధరించాలి.. మద్యం తాగి వాహనం నడపరాదు ● రాంగ్ రూట్లో ప్రయాణం వద్దు, అతివేగంతో వాహనం నడపరాదు ● మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో్రప్రతినిధిః నేటి నుండి జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలి అని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. నేటి జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు ప్రారంభం అవుతున్నాయి. తెలంగాణ రవాణా శాఖ పక్షాన జనవరి 1 నుండి 31 వరకు రహదారి భద్రతా మాసోత్సవాలు. అన్ని జిల్లాలు , మండలాలు , గ్రామాల్లో రోడ్డు భద్రత మాసోత్సవం కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్న. ప్రతి విద్యార్థి వారి తల్లిదండ్రులతో రోడ్డు బద్రత నిబంధనలు పాటిస్తామని హామీ పత్రం ఇవ్వండి. ప్రతి పాఠశాల రోడ్ భద్రతా క్లబ్ లో చేరాలి. రవాణా శాఖ సూచనలు పాటించండి.. హెల్మెట్ ధరించాలి.. మద్యం తాగి వాహనం నడపరాదు,రాంగ్ రూట్లో ప్రయాణం వద్దు ,అతివేగంతో వాహనం నడపరాదు. రోడ్డు ప్రమాదాల వల్లే మరణాలు అధికంగా సంభవిస్తున్నాయని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ,అధికారులు, విద్యార్థులు,ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి అని మంత్రి పొన్నం తెలిపారు.

## యూరియా సరఫరాపై నిరంతర పర్యవేక్షణ

● అన్ని జిల్లాలలో సమృద్ధిగా నిల్వలున్నాయి ● రైతులలో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రయత్నాలు ● యాప్ అమలు చేస్తున్న జిల్లాలలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైతులకు అందుతున్నాయి ● ఈ యాప్‌పై కూడా దుష్ప్రచారం ● మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో ఎరువుల సరఫరాపై ప్రభుత్వం నిరంతర పర్యవేక్షణ చేపడుతోందని, అన్ని జిల్లాల్లో సమృద్ధిగా నిల్వలు ఉన్నప్పటికీ రైతులలో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

రబీ సీజన్‌కు అవసరమైన మొత్తం 10.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాలో ఇప్పటికే సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేసినట్లు మంత్రి తెలిపారు. గత సంవత్సరం డిసెంబర్ నెల అమ్మకాలతో పోలిస్తే, ఈ డిసెంబర్‌లో రైతులు లక్ష మెట్రిక్ టన్నుల మేరకు అదనంగా యూరియా కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు.

రాష్ట్రంలో గత ఏడాది రబీ సీజన్‌లో 79.54 లక్షల ఎకరాల్లో పంటలు సాగవగా, ఈ సంవత్సరం ఇప్పటివరకు 13.89 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగైనట్లు అధికారులు మంత్రికి వివరించారు. ఇందులో ప్రధాన పంటలైన వరి 3.94 లక్షల ఎకరాల్లో నాట్లు పూర్తవగా, మొక్కజొన్న 5.45 లక్షల ఎకరాల్లో సాగైనట్లు తెలిపారు. ప్రస్తుతం దుక్కిలో వేసుకునే డి.ఏ.పీ మరియు కాంప్లెక్స్ ఎరువులను రైతులు అధికంగా కొనుగోలు చేస్తున్నారని, మొక్కజొన్న సాగు చేస్తున్న జిల్లాలలో మరియు కొన్నిచోట్ల రైతులు ముందస్తు జాగ్రత్తగా యూరియా బస్తాలు కూడా కొనుగోలు చేస్తున్నారని మంత్రి చెప్పారు. అయితే ముందుగానే అవసరమైన మేరకు ఎరువులను రాష్ట్రానికి తెప్పించి నిల్వ ఉంచినందున రైతులకు ఎక్కడా కొరత లేకుండా సరఫరా చేస్తున్నామని స్పష్టం చేశారు.

ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని, ఇప్పటికే రైతులకు సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణీ చేసినట్లు మంత్రి వెల్లడించారు. సొసైటీకి గానీ, రిటైల్ షాప్‌కు గానీ వచ్చే ప్రతి రైతుకూ యూరియా బస్తాలు అందుతున్నాయని చెప్పారు.

మండల అధికారులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, సహాయ సంచాలకులు అన్ని మండలాల్లో విస్తృతంగా పర్యటిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా యూరియా సరఫరా చేయాలని మంత్రి ఆదేశించారు. డీలర్ల వద్ద ఉన్న నిల్వల సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేయాలని, అందరూ ఒకే కేంద్రానికి వచ్చి ఇబ్బందులు పడకుండా మండలాల్లో ఉన్న అన్ని రిటైల్ కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉంచాలని సూచించారు. యాప్ అమలవుతున్న జిల్లాలలో యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తడం లేదని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 5 జిల్లాల్లో దాదాపు లక్ష మంది రైతులు యాప్ ద్వారా 3.19 లక్షల యూరియా బస్తాలు కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.

## పురాతన వస్తువుల విభజన కోసం కొత్త కమిటీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య పురాతన వస్తువుల విభజన కోసం కొత్త కమిటీ ఏర్పాటు అయింది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర మ్యూజియంలో ఉంచిన పురాతన వస్తువుల విభజన కోసం ఈ కమిటీ ఏర్పాటు చేయబడింది. ఏపీ పునర్ వ్యవస్థీకరణ చట్టం -2014 నిబంధనల ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య వస్తువుల పంపకం జరగనుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 8 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీ ఛైర్ పర్సన్‌గా రాష్ట్ర సృజనాత్మక, సాంస్కృతిక కమిషన్ ఛైర్ పర్సన్ తేజస్వీ పొడపాటి నియామకం జరిగింది.కన్వీనర్‌గా పురావస్తు, మ్యూజియం శాఖ కమిషనర్‌ను ప్రభుత్వం నియమించింది. కమిటీలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చరిత్ర విభాగ విశ్రాంత హెచ్ వోడీ ప్రొఫెసర్ వకులా భరణం రామకృష్ణతో పాటు పురావస్తు శాఖ, మ్యూజియంలో ఉన్నత హోదాల్లో పనిచేసి పదవీ విరమణ చేసిన పలువురు అధికారులు ఉన్నారు. పురాతన వస్తువుల విభజన కోసం తెలంగాణ రాష్ట్ర కమిటీలతో కొత్తగా ఏర్పాటైన కమిటీ సమావేశం కానుంది. రాష్ట్రానికి చెందిన పురాతన వస్తువులను గుర్తించి, ఎంపిక, పర్యవేక్షణ, పంపిణీకి ఈ కమిటీ చర్యలు తీసుకోనుంది.పురాతన వస్తువులను రాష్ట్రానికి బదిలీ చేయడం సహా మ్యూజియంలో భద్ర పరిచే చర్యలు తీసుకోనుంది. ఇందుకు సంబంధించి తదుపరి చర్యలు తీసుకోవాలని పురావస్తు , మ్యూజియంల కమిషనర్‌కు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ఉత్తర్వులు జారీ చేశారు.




# జిహెచ్ఎంసి డివిజన్ల డీలిమిటేషన్ మార్చండి

- జిహెచ్ఎంసి అధికారులను కోరిన బిజెపి
- జిహెచ్ఎంసి కమిషనర్‌తో సమావేశమైన బిజెపి నేతలు
- డివిజన్లు మార్చకపోతే పోరాటం చేస్తామని హెచ్చరిక
- సాధారణ పౌరులకు న్యాయం చేసే ప్రక్రియ ఇది కాదు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జిహెచ్ఎంసీ పరిధిని విస్తరిస్తూ, శివారు మున్సిపాలిటీలను విలీనం చేసి, ప్రస్తుతం ఉన్న 150 డివిజన్లను 300 డివిజన్లకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన డీలిమిటేషన్ డ్రాఫ్ట్‌పై భారతీయ జనతా పార్టీ తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేసింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసీ)లో జరుగుతున్న డీలిమిటేషన్ ప్రక్రియను వ్యతిరేకిస్తూ భాగంగా, బీజేపీ డీలిమిటేషన్ వ్యతిరేక కమిటీ సభ్యులు జిహెచ్ఎంసీ కమిషనర్‌ను కలిసి ఈ ప్రక్రియపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో బిజెపి మాజీ ఎమ్మెల్యే డా.ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ గారు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. గౌతం రావు గారు, మాజీ మేయర్ బండా కార్తీక రెడ్డి గారు, బీజేపీ నాయకులు శ్రీకాంత్, భానుప్రకాష్ గారు, మహేందర్ గారు దీపక్ రెడ్డి తో కూడిన బీజేపీ ప్రతినిధి బృందం పాల్గొని, డీలిమిటేషన్‌లో ఉన్న లోపాలు, అభ్యంతరాలపై కమిషనర్ దృష్టికి తీసుకెళ్లింది. అనంతరం జిహెచ్ఎంసీ కమిషనర్‌ను కలిసిన అనంతరం బిజెపి మాజీ ఎమ్మెల్యే డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ గారు మీడియాతో మాట్లాడుతూ మా చర్చల సందర్భంగా జిహెచ్ఎంసీ అధికారులు విడుదల చేసిన 300 డివిజన్ల తుది జాబితా అనేక తప్పుటడుగులతో నిండి ఉందని మేము స్పష్టంగా ప్రశ్నించాం. ఒక్కొక్క అంశంపై నిలదీసి సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేసినప్పటికీ, జిహెచ్ఎంసీ అధికారుల నుంచి ఒక్క స్పష్టమైన సమాధానం కూడా రాలేదన్నారు. ఒక్క డివిజన్ రెండు శాసనసభ నియోజకవర్గాల్లో ఉండటం, ఒక్క డివిజన్ రెండు రెవెన్యూ జిల్లాల్లో విస్తరించి ఉండటం, జనాభా ప్రామాణికమా? విస్తీర్ణం ప్రామాణికమా? ఓటర్ల సంఖ్య ప్రామాణికమా అని అన్నారు. ఇలాంటి మౌలిక అంశాల్లో ఏ ప్రామాణికాన్ని తీసుకొని జిహెచ్ఎంసీలో డివిజన్ల సంఖ్యను 150 నుంచి 300కు పెంచారో చెప్పాలని ప్రశ్నించగా, దానికి కూడా అధికారులు సరైన సమాధానం ఇవ్వలేకపోయారు. ఇది జిహెచ్ఎంసీ స్వయంగా రూపొందించిన 300 డివిజన్ల మ్యాప్‌లా కనిపించడం లేదని, గాంధీభవన్, దారుస్సలాంలో కూర్చొని ఒక ప్రైవేట్ సెక్షన్ ఏజెన్సీ రూపొందించిన ప్రతిపాదనలా ఉందని మేము కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాం. దీనిపై జిహెచ్ఎంసీ అధికారులు కూడా తప్పించుకు గురైన పరిస్థితి కనిపించింది. డీలిమిటేషన్‌పై ప్రజల నుంచి దాదాపు 10 వేల అభ్యంతరాలు, సూచనలు వచ్చినప్పటికీ, వాటికి సమాధానం చెప్పే తీరిక కూడా జిహెచ్ఎంసీకి లేదని స్పష్టమవుతోంది. అక్కడక్కడ కేవలం పేర్లు మాత్రమే మార్చారు తప్ప, సహజ భౌగోళిక స్వరూపం, జనాభా సమతుల్యత, ఓటర్ల ప్రామాణికం వంటి కీలక అంశాల్లో ఎక్కడా దిద్దుబాటు జరగలేదు. జిహెచ్ఎంసీ ప్రజలను అద్దుపెట్టుకుని, విస్తీర్ణాన్ని కారణంగా చూపుతూ వేల కోట్ల రూపాయల విదేశీ రుణాలు తెచ్చుకోవాలనే లక్ష్యంతోనే ఈ పరిధి విస్తరణ జరిగిందని భారతీయ జనతా పార్టీ ఆరోపిస్తోంది. ఇది సాధారణ, సామాన్య పౌరులకు మెరుగైన పరిపాలన అందించేందుకు కాదు; కేవలం దారుస్సలాం–గాంధీభవన్ చేతుల్లో జిహెచ్ఎంసీని అప్పగించేందుకు రూపొందించిన ప్రక్రియలా కనిపిస్తోంది తప్ప, ప్రజాప్రయోజనాల కోసం తీసుకున్న నిర్ణయంగా కనిపించడం లేదు. ఇది సామాన్య పౌరులకు మెరుగైన పాలన అందించాలనే ఉద్దేశంతో తీసుకున్న నిర్ణయం కాదని స్పష్టంగా కనిపిస్తోంది. కేవలం గాంధీభవన్, దారుస్సలాం చేతుల్లో జిహెచ్ఎంసీని అప్పగించేందుకే రూపొందించిన ప్రణాళికలా ఈ డీలిమిటేషన్ ప్రక్రియ ఉందని భారతీయ జనతా పార్టీ అభిప్రాయపడుతోంది. నగరంలో కుక్క కాటుతో ఒక పసిపాపం తీవ్రంగా గాయపడిన ఘటన చోటుచేసుకున్నప్పటికీ, కోర్టులు మొట్టికాయలు వేస్తున్నా కూడా ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించకపోవడం జిహెచ్ఎంసీలో కనీస పరిపాలన అందించలేని పరిస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న ప్రభుత్వం, అధికారులు 300 డివిజన్లలో ప్రజలకు ఎలా సమర్థవంతమైన పాలన అందిస్తారు? అనే తీవ్రమైన సందేహం ప్రజల్లో ఉత్పన్నమవుతోందన్నారు. జిహెచ్ఎంసీ విస్తరణ పేరిట జరుగుతున్న అక్రమాలు, ప్రజావ్యతిరేక నిర్ణయాలపై పోరాటం చేస్తాం అని హెచ్చరించారు.



# మందు బాబులకు హెచ్చరిక

- మద్యం తాగి పట్టుబడితే భారీ జరిమానా వాహనాల జప్తు
- ఫ్లైఓవర్ల మూసివేత.. భారీ వాహనాలపై నిషేధం
- సీపీ సజ్జనార్ వార్నింగ్



తెలంగాణ బ్యూరో,ప్రతినిధి: న్యూ ఇయర్ వేడుకల నేపథ్యంలో మందుబాబులకు హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరికలు జారీ చేశారు. నూతన సంవత్సరం బందోబస్తు ఏర్పాట్లపై సీపీ సజ్జనార్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భద్రతా ఏర్పాట్లపై కీలక ఆదేశాలను జారీ చేశారు. మద్యం తాగి వాహనాలతో రోడ్ల పైకి వస్తే ఉపేక్షించేది లేదన్నారు. నగరంలోని 120 ప్రాంతాల్లో ఇవాళ రాత్రి ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడతామని చెప్పారు. మద్యం తాగి పట్టుబడితే భారీ జరిమానాతో పాటు వాహనాలను జప్తు చేస్తామన్నారు. జైలు శిక్ష, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు తదితర చర్యలు తప్పవని హెచ్చరించారు. ర్యాష్ డ్రైవింగ్, బహిరంగ ప్రదేశాల్లో న్యూసెన్స్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు. "రాత్రి 7 గంటల నుంచే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ఉంటాయి. అర్ధరాత్రి ఒంటిగంట వరకే ఈవెంట్లకు అనుమతి ఇస్తాం. సమయం దాటి వేడుకలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. నిబంధనలకు విరుద్ధంగా సౌండ్ సిస్టమ్స్ వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవు. బ్లాక్‌లో టికెట్లు, మద్యం విక్రయించడం పూర్తిగా నిషేధం. క్యాబ్‌లు, ఆటో డ్రైవర్లు రైడ్ నిరాకరిస్తే ఉపేక్షించేది లేదు. పోలీసులు అనాథాశ్రమాల్లో, వృద్ధాశ్రమాలు, ఆసుపత్రుల్లో నూతన సంవత్సర వేడుకలు చేసుకోవాలి" అని సజ్జనార్ వెల్లడించారు. న్యూఇయర్ వేడుకల నేపథ్యంలో నగరంలో పోలీసులు ఆంక్షలు విధించారు. ఫ్లైఓవర్లు మూసివేయనున్నారు. భారీ వాహనాల ప్రవేశంపై రాత్రి నుంచి నిషేధం అమలు చేయనున్నారు. ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్‌లో వాహనాలకు అనుమతి లేదని పోలీసులు తెలిపారు. ఈవెంట్స్ జరిగే ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ ఆంక్షలు అమలు కానున్నాయి. ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలని పోలీసులు సూచించారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలో అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు చేపట్టనున్నారు. మహిళల భద్రతకు షీటీమ్స్ విధుల్లో ఉండనున్నాయి.

## ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ నిధులు విడుదల

తెలంగాణ బ్యూరో,ప్రతినిధి: ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల కోసం 713 కోట్ల రూపాయలు విడుదల చేసింది. డిసెంబర్ మాసానికి సంబంధించిన బిల్లుల విడుదలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆర్థిక శాఖ ద్వారా బుధవారం 713 కోట్ల రూపాయల బిల్లులు విడుదల అయ్యాయి. ఉద్యోగ సంఘాలకు ప్రతినెల 700 కోట్ల రూపాయలు విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.జూన్ నెలాఖరులో183 కోట్ల రూపాయలు విడుదల చేసింది. ఆగస్టు నుంచి ప్రతినెల కనీసం 700 కోట్ల రూపాయల చొప్పున విడుదల చేస్తోంది. విడుదలైన బిల్లుల్లో గ్రాట్యుటీ, జీపీఎఫ్, సరెండర్ లీవ్, అడ్వాన్స్‌లు ఉన్నాయి.

# ఐ బొమ్మ రవి కస్టడీ రిపోర్ట్

## పలు కీలక అంశాలు వెలుగులోకి

తెలంగాణ బ్యూరో,ప్రతినిధి: ఐబొమ్మ రవి కస్టడీ రిపోర్టును పోలీసులు బుధవారం కోర్టుకు సమర్పించారు. అందులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. రెండు రకాలుగా సినిమా ప్రింట్‌లను రవి కొనుగోలు చేశారు. నార్మల్ ప్రింట్‌కు 100 డాలర్లు, హెచ్‌డీ ప్రింట్‌కు 200 డాలర్లు చెల్లించారు. అతడికి సంబంధించిన ఏడు ఖాతాలను పోలీసులు గుర్తించారు. వాటిలో రూ.13.40 కోట్ల నగదు ఉన్నట్లు పోలీసులు కనుగొన్నారు. బెట్టింగ్ యాప్‌ల ద్వారా రూ.1.78 కోట్లు కూడబెట్టినట్లు గుర్తించారు. ఇక ఐబొమ్మ రవి సోదరి చంద్రికకు రూ. 90 లక్షల నగదు పంపినట్లు పోలీసులు అతడి ద్వారా తెలుసుకున్నారు. అయితే ఈ నగదు లావాదేవీలన్నీ ఐబొమ్మ రవి డాలర్ల రూపంలోనే చేసినట్లు గుర్తించారు. ఇక రవికే అనే వ్యక్తి ద్వారా ట్రైడ్ మార్క్ లైసెన్స్, బెట్టింగ్, పైరసీ ద్వారా వచ్చిన నగదుతో రవి జల్సాలు చేసినట్లు పోలీసులు కనుగొన్నారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలోని రవి ఆఫీస్ నడిపినట్లు కస్టడీ రిపోర్టులో పోలీసులు స్పష్టం చేశారు. దాదాపు 12 రోజుల కస్టడీ అనంతరం మంగళవారం అతడిని జైలుకు పోలీసులు తరలించారు. ఈ కస్టడీలో ఐ బొమ్మ రవి కీలక అంశాలు వెల్లడించారు. వాటిని తమ కస్టడీ రిపోర్ట్‌లో పొందుపరిచిన అంశాలను కోర్టుకు పోలీసులు అందజేశారు. ఈ మొత్తంలో దాదాపు రూ. 10 కోట్లు విలాసవంతంగా గడపడానికి ఖర్చు చేశాడు. హైఫై పబ్‌లు, ఫైవ్ స్టార్ హోటళ్లలోనే బస చేయడం ద్వారా లగ్జరీ లైఫ్ ఎంజాయ్ చేసినట్లు పోలీసులు విచారణలో వెల్లడించారు. ప్రస్తుతం రవి అకౌంట్‌లో రూ. 3 కోట్ల నగదును పోలీసులు ఫ్రీజ్ చేసిన సంగతి తెలిసిందే.

## యూట్యూబర్ అన్వేష్‌పై కేసు నమోదు

తెలంగాణ బ్యూరో,ప్రతినిధి: యూట్యూబర్ అన్వేష్‌పై కేసు నమోదు అయ్యింది. దేవీ దేవతలను దూషించారంటూ అన్వేష్‌పై సినీనటి, బీజేపీ నాయకురాలు కరాటే కళ్యాణి పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కళ్యాణి ఫిర్యాదు మేరకు అన్వేష్‌పై బీఎన్ఎస్ సెక్షన్ 352,79,299, ఐటీ చట్టంలోని 67 సెక్షన్ కింద పోలీసులు కేసు నమోదు చేశారు. త్వరలో అన్వేష్‌కు పంజాగుట్ట పోలీసులు నోటీసులు జారీ చేయనున్నారు. అన్వేష్ వివాదాస్పద కామెంట్స్‌పై తెలంగాణలో వరుస ఫిర్యాదులు చేస్తున్నారు. మరోవైపు అన్వేష్‌ను దేశ ద్రోహిగా ప్రకటించాలని, అతడిని భారత్‌కు రప్పించాలని హిందూ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇటీవల హిందూ దేవతలపై యూట్యూబర్ అన్వేష్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. హీరోయిన్ల వస్త్రధారణపై నటుడు శివాజీ చేసిన కామెంట్స్‌ను తప్పుబడుతూ అన్వేష్ ఓ వీడియో చేశాడు. అయితే ఆ వీడియోలో హిందూ దేవతలను కించపరిచే విధంగా మాట్లాడటం సంచలనంగా మారింది.

హిందువుల దేవతగా కొలిచే సీతమ్మ వారిపై, అలాగే ద్రౌపది దేవి గురించి అన్వేష్ అసభ్యకరమైన రీతిలో మాట్లాడారు. దీంతో దేశవ్యాప్తంగా అన్వేష్ తీరుపై హిందూ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. యూట్యూబర్ కామెంట్స్‌కు నిరసనగా తెలుగు రాష్ట్రాల్లో అన్వేష్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

## బెంగాల్ తరువాత తెలంగాణే టార్గెట్..



హైదరాబాద్ : బెంగాల్, తమిళనాడు ఎన్నికల తరువాత బీజేపీ జాతీయ నాయకత్వం తెలంగాణపైనే దృష్టి సారించబోతుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. ఈసారి తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీ గెలుపుతో "కాంగ్రెస్ ముక్త్ భారత్" లక్ష్యాన్ని సంపూర్ణం చేస్తామన్నారు. ఈరోజు కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో బీజేపీ నాయకులను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడారు. బీజేపీ కార్యకర్తల త్యాగాలు, పోరాటాలతో కమ్యూనిస్టు కంచుకోట కేరళ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ విజయ ఢంకా మోగించిందని గుర్తు చేశారు. బెంగాల్‌లో బీజేపీ కార్యకర్తల ఇళ్లను ధ్వంసం చేస్తున్నా, మహిళా మోర్చా కార్యకర్తలపై అత్యాచారం చేసినా వెనకడుగు వేయకుండా అక్కడి ప్రభుత్వంపై బీజేపీ పోరాటం చేస్తోందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు బెంగాల్ ప్రభుత్వ మెడలు వంచుకు పుట్టిస్తున్నారని చెప్పారు. హైకమాండ్ దృష్టి అంతా తెలంగాణపైనే ఉందని. త్వరలో కేంద్రీకృతం చేయబోతుందని స్పష్టం చేశారు. బీజేపీ అధికారంలోకి రావడాన్ని ఎవరూ ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ ఘోర వైఫల్యం

- బీసీలకు 42% రిజర్వేషన్ల అమలులో మోసం
- ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం పెట్టాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్ డిమాండ్



తెలంగాణ బ్యూరో,ప్రతినిధి: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని బహిరంగ సభల్లో, మేనిఫెస్టోలో ఘనంగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా మాట తప్పిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గవ్వల భరత్ కుమార్ ధ్వజమెత్తారు. ఇది పరిపాలనా వైఫల్యం కాదు బీసీలపై కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన బహిరంగ మోసం అని తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీ వర్గాలకు న్యాయమైన వాటా కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందని, కావాలనే నిర్ణయాలను ఆలస్యం చేస్తూ బీసీల హక్కులను కాలరాస్తోందని మండిపడ్డారు. ఎన్నికలు వస్తే బీసీల ఓట్లు కావాలి అధికారంలోకి రాగానే బీసీల హక్కులు మరిచిపోవడం కాంగ్రెస్‌కు అలవాటైన రాజకీయ సంస్కృతిగా మారిందని విమర్శించారు. రాజ్యాంగ విరుద్ధంగా ప్రభుత్వ వ్యవహారం 42 శాతం రిజర్వేషన్లపై స్పష్టమైన నిర్ణయం తీసుకోకుండా, స్థానిక సంస్థల ఎన్నికలను ముందుకు నడిపించే ప్రయత్నం చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి, సామాజిక న్యాయానికి పూర్తిగా విరుద్ధమని గవ్వల భరత్ కుమార్ పేర్కొన్నారు. బీసీలకు చట్టబద్ధమైన హక్కులను నిరాకరిస్తూ, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలించే అర్హత లేదని బీసీ నేతలు స్పష్టం చేశారు. అవిశ్వాస తీర్మానం తప్పనిసరి ఎన్నికల హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు తక్షణమే అసెంబ్లీలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని గవ్వల భరత్ కుమార్ డిమాండ్ చేశారు. బీసీ వ్యతిరేక వైఖరితో కొనసాగుతున్న ఈ ప్రభుత్వం నైతికంగా అధికారం కోల్పోయిందని, ఇక ప్రజల తీర్పును ఎదుర్కోవాల్సిందేనని హెచ్చరించారు. బీసీల పోరాటం ఆగదు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే వరకు బీసీల పోరాటం ఆగదని గవ్వల భరత్ కుమార్ స్పష్టం చేశారు. సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు, రోడ్లెక్కే పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. బీసీలను ఓటుబ్యాంక్‌గా భావించే ప్రభుత్వాలకు తగిన రాజకీయ పాఠం చెప్పే రోజు దగ్గరలోనే ఉందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మేల్కొని బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే, రానున్న ఎన్నికల్లో బీసీల ఆగ్రహాన్ని తప్పించుకోలేదని గవ్వల భరత్ కుమార్ హెచ్చరించారు.

## కీలక మైలురాయిని చేరిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ



తెలంగాణ బ్యూరో,ప్రతినిధి: యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ కీలక మైలురాయిని చేరింది. స్కిల్స్ యూనివర్సిటీలో శిక్షణ పొందిన విద్యార్థుల సంఖ్య వెయ్యికి చేరింది. ఇంటర్, డిగ్రీ విద్యార్హతలకు ఉద్యోగాలకు సరిపోయే నైపుణ్యం అందించే లక్ష్యంతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి గతేడాది ఆగస్టు 1న శంకుస్థాపన జరిగింది. పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో యూనివర్సిటీ నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఛాన్సలర్‌గా, విశ్రాంత ఐఏఎస్ అధికారి సుబ్బారావు వీసీగా ఉన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్తలతో కూడిన బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ యూనివర్సిటీని పర్యవేక్షిస్తోంది. బోర్డుకు పారిశ్రామిక దిగ్గజం ఆనంద్ మహీంద్రా ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీలో నిర్వహిస్తున్న తాత్కాలిక క్యాంపస్‌లో లాజిస్టిక్స్, హెల్త్‌కేర్, లైఫ్ సైన్సెస్, ఫార్మా, బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ వంటి రంగాల్లో స్వల్పకాలిక, సర్టిఫికేషన్ కోర్సుల ద్వారా శిక్షణ ఇస్తున్నారు. మైక్రోసాఫ్ట్, రెడ్డీస్ ల్యాబ్స్, ఎజిఐ, అపోలో ఆసుపత్రులు, జీవీకే కార్గో వంటి ప్రముఖ సంస్థలు యూనివర్సిటీతో భాగస్వామ్యమయ్యాయి.


**తెలంగాణ ప్రభుత్వం**
సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆర్‌అండ్‌బి), హెచ్ఆర్‌డిసి సర్కిల్, ఖైరతాబాద్, హైదరాబాద్-500004

**టెండర్ ప్రకటన**

నిట్ నెం. 12/T1/DEE/SEHQC/MCRHRD/Painting/2025-26, తేది: 29-12-2025
1. పనియొక్క పేరు మరియు సుమారు అంచనా కాంట్రాక్టు విలువ వివరాలు: MCR HRD ఇన్‌స్టిట్యూట్ ప్రాంగణంలోని భవనాలకు బాహ్య మరియు అంతర్గత పెయింటింగ్ పనులు. అంచనా విలువ: రూ. 83,97,616/- (సుమారు) 2. బిడ్డింగ్ డాక్యుమెంట్ సేల్ తేదీ మరియు సమయం: 31.12.2025 నుంచి 3.00 గంటలకు. 3. బిడ్డర్ల సందేహాల నివృత్తి సమావేశం తేదీ: 16.01.2026 సా 3.30 గంటలకు. 4. బిడ్ల సమర్పణ చివరి తేదీ: 16.01.2026 సా 4.00 గంటలకు, ప్రీ బిడ్: 19.01.2026 సా 1.00 గంటకు. 5. పర్యవేక్షక ఇంజనీర్ (ఆర్‌అండ్‌బి) పేరు మరియు చిరునామా: శ్రీ ఎ రేణుక రాణి, ఎం.ఇ., పర్యవేక్షక ఇంజనీర్ (ఆర్‌అండ్‌బి), ప్రధాన కార్యాలయం హెచ్ఆర్‌డిసి సర్కిల్, హైదరాబాద్. ఫోన్: 040-23232762, ఇమెయిల్: serb_hqr@yahoo.co.in మరిన్ని వివరాలను 01.01.2026న తేదీన మధ్యాహ్నం 3.00 గంటల నుండి https://tender.telangana.gov.in/ వద్ద గల 'ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్' లో చూడవచ్చు.
DIPR.RO.No.12846-PP/CL/Advt/1/2025-26 , Dt: 31-12-2025
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆర్‌అండ్‌బి), హెచ్ఆర్‌డిసి సర్కిల్, హైదరాబాద్


# హిందువుల హత్యలు ఆపాలి

- హింసను ప్రోత్సహిస్తున్న ఆ దేశ ప్రధాని మహమ్మద్ యూనస్
- శాంతి నోబెల్ బహుమతిని వెనక్కి తీసుకోవాలి
- రాష్ట్ర విశ్వహిందూ పరిషత్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బంగ్లాదేశ్ లో హిందువుల ఊచకోతను కొనసాగిస్తోందని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అక్కడి మైనార్టీలు, ముఖ్యంగా హిందువులు నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మానవ సమాజం తలదించుకునేలా దీపు చంద్రదాస్ అనే యువకుడిని చిత్రహింసలు పెట్టి, హత్య చేసి, చెట్టుకు వేలాడదీసి పెట్రోల్ పోసి తగలబెట్టిన ఘటన మరవక ముందే మరో హిందూ యువకుడు అమృత్ మండల్ అనే వ్యక్తిని అత్యంత కిరాతకంగా హత్య చేయడం తీవ్ర భయాందోళన కలిగిస్తోందన్నారు. అంతటితో ఆగకుండా భజేంద్ర బిశ్వాస్ అనే మరో యువకుడిని కాల్చి చంపడం హేయమైన చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. గడచిన రెండు వారాలలోనే ముగ్గురు హిందువులు చంపబడ్డారని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. రెండు వారాలలోనే ముగ్గురు హిందూ యువకులు హత్యకు గురైతే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో ప్రతి ఒక్కరు ఆలోచించాలన్నారు. ఈ మేరకు బుధవారం బాలస్వామి ఓ ప్రకటన విడుదల చేశారు. బంగ్లా దేశంలో జరుగుతున్న హింసకు హిందువులు ఘోరంగా బలైపోతున్నారని, క్రూరం ఒక యుగంలా కాలం గడుపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అక్కడి దేవాలయాలను ధ్వంసం చేయడం, హిందూ స్త్రీలు, యువతులపై అఘాయిత్యాలకు పాల్పడటం.. ఇళ్లలోకి చొరబడి లూటీలు చేయడం, నివాస ప్రాంతాలను తగలబెట్టడం, లెక్కకు మించిన ఘోరాలకు పాల్పడుతున్నారని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## ఉద్యోగులకు.. పెండింగ్ బిల్లులు రూ.713 కోట్లు విడుదల

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలతో అమలు
- ప్రతినెల రూ.700 కోట్ల విడుదల హామీ కొనసాగింపు
- గ్రాట్యూటీ, జిపిఎఫ్ , సరెండర్ లీవ్ బిల్లులకు క్లియరెన్స్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు ఆర్థికంగా ఊరటనిస్తూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లుల్లో భాగంగా డిసెంబర్ మాసానికి సంబంధించి రూ. 713 కోట్లను విడుదల చేస్తూ ఆయన బుధవారం ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారులు తక్షణమే



నిధులను మంజూరు చేశారు. గతంలో ఉద్యోగ సంఘాలకు ఇచ్చిన హామీ ప్రకారం, ప్రతినెల రూ. 700 కోట్ల చొప్పున పెండింగ్ బిల్లులు క్లియర్ చేస్తామని ప్రభుత్వం ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. ఆ మాటకు కట్టుబడి, జూన్ నెలాఖరులో రూ. 183 కోట్లను విడుదల చేసిన ప్రభుత్వం, ఆపై ఆగస్టు మాసం నుంచి ప్రతి నెల క్రమం తప్పకుండా కనీసం రూ. 700 కోట్లకు తగ్గకుండా నిధులను మంజూరు చేస్తూ వస్తోంది. తాజాగా విడుదల చేసిన ఈ రూ. 713 కోట్ల నిధులతో ఉద్యోగుల గ్రాట్యూటీ, జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (జిపిఎఫ్ ), సరెండర్ లీవ్లు మరియు వివిధ రకాల అడ్వాన్స్‌లకు సంబంధించిన పెండింగ్ క్లెయిమ్‌లు పరిష్కారం కానున్నాయి. క్షేత్రస్థాయిలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఈ 'ప్రజా ప్రభుత్వం' అత్యంత ప్రాధాన్యత తో ఈ నిధులను కేటాయిస్తోంది. వరుసగా నిధులు విడుదలవుతుండటంతో ఉద్యోగ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూనే, ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని ఈ నిర్ణయం ద్వారా ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది.

ఉద్యోగుల సాధారణ

# బదిలీలు చేపట్టాలి

## స్పెషల్ చీఫ్ సెక్రటరీని కలిసిన విద్యుత్ ఉద్యోగుల జేఏసీ నేతలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : టిజిపి ఇ జె ఎ సి నేతలు సాయిబాబు, శ్రీధర్, బీసీ రెడ్డి మరియు సదానందం సోమవారం స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎనర్జీ నవీన్ మిట్టల్ ని కలిసి ఎస్‌పిడిసిఎల్ ఎన్‌పిడిసిఎల్ లో బదిలీలు జనవరి లో చేయవలసిన ఆవశ్యకతను తెలిపారు. 29 డిసెంబర్ నాడు జరిగిన తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ మీటింగ్‌లో అన్ని యూనియన్లు మరియు అసోసియేషన్లు పాల్గొని విద్యా సంవత్సరం మధ్యలో బదిలీలు చేయవద్దని ప్రభుత్వానికి మరియు యాజమాన్యాలను కలిసి వినతి పత్రం ఇవ్వాలని నిర్ణయించారు. విద్యుత్ సంస్థలలో ఉద్యోగుల సాధారణ బదిలీల మే, జూన్ నెలలో చేపట్టాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎనర్జీ నవీన్ మిటల్ ని, ఎస్‌పిడిసిఎల్ సిఎండి ముషారఫ్ ని, మరియు ఎన్‌పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.


**తెలంగాణ ప్రభుత్వం**
నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ
పర్యవేక్షక ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్, గద్వాల్ - 509 125

**టెండర్ ప్రకటన**

టెండర్ నెం. 28/TS/EE/R&B/KGM/2025-26, తేది: 23-12-2025
పని పేరు: ... (remaining tender details printed in fine print)
DIPR.RO.No.12869-PP/CL/Advt/1/2025-26 , Dt: 31-12-2025
సం- పర్యవేక్షక ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్, గద్వాల్ - 509 125



**AU SMALL FINANCE BANK LIMITED** (A Scheduled Commercial Bank)
సమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001 (CIN:L36911RJ1996PLC011381)
అనుబంధం IV (నియమం 8(1)) స్వాధీనతా ప్రకటన చూడండి

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ మరియు వ్యయం | | స్వాధీనం చేసుకున్న తేదీ |
|---|---|---|---|
| (Loan A/C No.) 23630000050084, | 6-Aug-25 | Rs. 10,24,646/- 05-ఆగస్టు-25 నాటికి పది లక్షల ఇరవై నాలుగు వేల ఆరు వందల నలభై ఆరు రూపాయలు మాత్రమే | 26-Dec-25 |
| (Loan A/C No.) 22660001144062, | 26-Aug-24 | Rs. 10,09,504/-19-ఆగస్టు-24 నాటికి పది లక్షల తొమ్మిది వేల ఐదు వందల నాలుగు రూపాయలు మాత్రమే | 26-Dec-25 |

తేది : 31/12/2025 స్థలం : తెలంగాణ అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్




# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## పాతికేళ్ళ ప్రపంచ గమనం

ఇరవై ఒకటో శతాబ్దం ఆరంభం నుండి నేటి వరకు ప్రపంచం అనేక విప్లవాత్మక మార్పులకు, ఊహించని సంక్షోభాలకు వేదికైంది. 2000వ సంవత్సరంలో కొత్త సహస్రాబ్దిలోకి అడుగు పెట్టిన మానవాళికి, 2001లో జరిగిన అమెరికా జంట భవనాలపై ఉగ్రదాడి ఒక పెను షాక్‌గా తగిలింది. ఈ సంఘటన ప్రపంచవ్యాప్తంగా భద్రతా సమీకరణాలను పూర్తిగా మార్చేసింది. ఆ తర్వాత 2004లో వచ్చిన సునామీ ప్రకృతి బీభత్సాన్ని పరిచయం చేయగా, 2007లో స్మార్ట్‌ఫోన్ల రాకతో కమ్యూనికేషన్ రంగంలో సరికొత్త విప్లవం మొదలైంది. అయితే 2008లో సంభవించిన ప్రపంచ ఆర్థిక మాంద్యం దేశాల ఆర్థిక పునాదులను కదిలించింది. రాజకీయంగా చూస్తే, 2009లో బరాక్ ఒబామా అమెరికా తొలి నల్లజాతీయుడైన అధ్యక్షుడిగా ఎన్నికవ్వడం ఒక చారిత్రాత్మక ఘట్టం. ఇక 2014లో భారతదేశంలో నరేంద్ర మోదీ అధికారంలోకి రావడం, అదే సమయంలో రష్యా క్రిమియాను స్వాధీనం చేసుకోవడం వంటివి అంతర్జాతీయ సంబంధాల్లో మార్పులకు నాంది పలికాయి. 2016లో డొనాల్డ్ ట్రంప్ విజయం మరియు బ్రిటన్ యూరోపియన్ యూనియన్ నుండి విడిపోవడం (బ్రెక్సిట్) వంటి పరిణామాలు ప్రపంచ రాజకీయాల్లో జాతీయవాద ధోరణులను పెంచాయి.

2019 నుండి ప్రపంచం మరో కఠినమైన దశలోకి ప్రవేశించింది. చైనాలో పుట్టిన కరోనా మహమ్మారి 2020లో ప్రపంచాన్ని స్తంభింపజేసి, కొన్ని కోట్ల మంది ప్రాణాలను బలిగొనడమే కాకుండా మానవ జీవనశైలిని శాశ్వతంగా మార్చేసింది. కోవిడ్ సృష్టించిన ఆర్థిక గాయాల నుండి ప్రపంచం కోలుకుంటున్న తరుణంలోనే, 2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలై అంతర్జాతీయ ఇంధన మరియు ఆహార సరఫరా వ్యవస్థలను దెబ్బతీసింది. సాంకేతికంగా 2023వ సంవత్సరం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు అంతరిక్ష పరిశోధనలకు స్వర్ణయుగంగా నిలిచింది, ముఖ్యంగా భారత్ చేపట్టిన చంద్రయాన్-3 విజయం దేశ కీర్తిని దశదిశలా చాటింది. 2024లో ప్రపంచవ్యాప్తంగా జరిగిన ఎన్నికలు, ముఖ్యంగా భారతదేశంలో ఎన్డీయే కూటమి మూడోసారి విజయం సాధించడం మరియు పారిస్ ఒలింపిక్స్ క్రీడారంగంలో సరికొత్త రికార్డులు నెలకొల్పడం వంటివి ప్రధాన వార్తలుగా నిలిచాయి.

ప్రస్తుత 2025వ సంవత్సరం అత్యంత కీలకమైన రాజకీయ మరియు దౌత్యపరమైన పరిణామాలకు సాక్షిగా నిలుస్తోంది. జనవరిలో అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి బాధ్యతలు చేపట్టడం ద్వారా అమెరికా ఫస్ట్ విధానాన్ని మరింత బలంగా అమలు చేస్తున్నారు, ఇది అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాలపై ప్రభావం చూపుతోంది. భారత ఉపఖండంలో చూస్తే, మే నెలలో పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్ర శిబిరాలపై భారత్ నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ దౌత్యపరమైన ఉద్రిక్తతలను పెంచింది. అక్టోబర్ నెలలో ఇజ్రాయెల్ మరియు హమాస్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం మధ్య ప్రాచ్యంలో శాంతి ఆశలను చిగురింపజేసింది. జర్మనీలో నాయకత్వ మార్పు మరియు కాథలిక్ చర్చికి కొత్త పోప్ ఎన్నికవ్వడం వంటివి యూరప్ రాజకీయాల్లో మరియు మతపరమైన రంగాల్లో మార్పులను సూచిస్తున్నాయి. వాతావరణ మార్పుల కారణంగా ఏర్పడుతున్న విపరీతమైన ఎండలు మరియు ప్రకృతి వైపరీత్యాలు పర్యావరణ పరిరక్షణపై ప్రపంచ దేశాల తక్షణ నిర్ణయాల అవసరాన్ని మరోసారి గుర్తు చేస్తున్నాయి. ఈ పాతికేళ్ల ప్రయాణం మానవాళికి అటు అపారమైన సాంకేతిక ప్రగతిని, ఇటు క్లిష్టమైన భౌగోళిక రాజకీయ సవాళ్లను మిగిల్చింది.

2025వ సంవత్సరం ముగింపు దశకు చేరుకుంటున్న వేళ, ఈ ఏడాది చోటుచేసుకున్న మరికొన్ని పరిణామాలు ప్రపంచ భవిష్యత్తును నిర్ణయించేవిగా మారాయి. అమెరికాలో ట్రంప్ ప్రభుత్వం విదేశీ వలసదారులపై కఠిన నిబంధనలు అమలు చేయడం వల్ల అంతర్జాతీయ ంగా నిపుణుల వలసలు మరియు ఉద్యోగ విపణిలో పెను మార్పులు సంభవించాయి. దీనికి ప్రతిస్పందనగా అనేక దేశాలు తమ స్వయంశక్తిని నమ్ముకునే దిశగా అడుగులు వేశాయి. ముఖ్యంగా రక్షణ మరియు ఇంధన రంగాలలో భారత్ వంటి దేశాలు ఆత్మనిర్భరతను సాధించడంపై మరింత దృష్టి సారించాయి. ఇదే సమయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో నియంత్రణలు తీసుకురావడానికి ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఒక చారిత్రాత్మక ఒప్పందం కుదిరింది, ఇది సాంకేతికత దుర్వినియోగం కాకుండా అడ్డుకోవడానికి ఒక పునాదిగా నిలిచింది.

ఆర్థికంగా చూస్తే, డిజిటల్ కరెన్సీల వాడకం ఈ ఏడాది రికార్డు స్థాయికి చేరుకుంది. అనేక దేశాల కేంద్ర బ్యాంకులు తమ సొంత డిజిటల్ ద్రవ్యాన్ని చలామణిలోకి తీసుకురావడంతో సంప్రదాయ బ్యాంకింగ్ వ్యవస్థలో పెను మార్పులు చోటుచేసుకున్నాయి. పర్యావరణ రంగంలో 2025 ఒక హెచ్చరికగా మిగిలిపోయింది; అసాధారణమైన సముద్ర మట్టాల పెరుగుదల మరియు తీర ప్రాంత నగరాల్లో వరదలు ప్రపంచ దేశాలను గ్రీన్ ఎనర్జీ వైపు వేగంగా మళ్లేలా చేశాయి. ఇంధన వనరుల కోసం శిలాజ ఇంధనాలపై ఆధారపడటం తగ్గించి, హైడ్రోజన్ మరియు సౌర శక్తి వినియోగాన్ని పెంచడానికి అంతర్జాతీయ సోలార్ అలయన్స్ కొత్త ప్రణాళికలను ప్రకటించింది.

మరోవైపు అంతరిక్ష పరిశోధనల్లో 2025 ఒక మైలురాయిగా నిలిచింది. ప్రైవేట్ అంతరిక్ష సంస్థల భాగస్వామ్యంతో చంద్రునిపై శాశ్వత స్థావరాల ఏర్పాటుకు సంబంధించిన పనులు వేగవంతం అయ్యాయి. ఇది కేవలం పరిశోధనలకే పరిమితం కాకుండా, భవిష్యత్తులో అంతరిక్ష పర్యాటకానికి ద్వారాలు తెరిచింది. సామాజికంగా చూస్తే, ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా మానసిక ఆరోగ్యం మరియు పని-జీవన సమతుల్యత పై పెద్ద ఎత్తున చర్చలు జరిగాయి, దీనివల్ల అనేక కార్పొరేట్ సంస్థలు తమ పని విధానాలను కార్మికులకు అనుకూలంగా మార్చుకున్నాయి. మొత్తంగా 2025వ సంవత్సరం పాత పద్ధతులను వదిలి, కొత్త సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రపంచాన్ని సిద్ధం చేసిన సంవత్సరంగా చరిత్రలో నిలిచిపోతుంది.

2025వ సంవత్సరం ద్వితీయార్థంలో ప్రపంచం మరిన్ని సంచలనాత్మక మార్పులకు లోనైంది. ముఖ్యంగా అంతర్జాతీయ వాణిజ్య రంగంలో డాలర్ ఆధిపత్యంపై చర్చలు తీవ్రతరం కావడంతో, అనేక దేశాలు తమ స్వదేశీ కరెన్సీల ద్వారా లావాదేవీలు జరపడానికి మొగ్గు చూపాయి. ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఒక కొత్త ధృవీకరణకు దారితీసింది. ఇదే సమయంలో కృత్రిమ మేధస్సు వినియోగంపై అంతర్జాతీయ నియంత్రణ మండలి ఏర్పడటం వల్ల, సాంకేతికత దుర్వినియోగం కాకుండా ఉండేలా కఠినమైన నిబంధనలు అమలులోకి వచ్చాయి. సైబర్ భద్రత అనేది ప్రతి దేశానికి ప్రాధాన్యత అంశంగా మారింది, ఎందుకంటే సమాచార యుద్ధాలు భౌతిక యుద్ధాల కంటే ప్రమాదకరంగా పరిణమించాయి.

పర్యావరణ పరిరక్షణ దిశగా 2025లో జరిగిన ప్రపంచ సదస్సులో ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకోబడింది. సముద్ర మట్టాల పెరుగుదల వల్ల ముప్పు ఎదుర్కొంటున్న చిన్న ద్వీప దేశాలను రక్షించడానికి సంపన్న దేశాలు భారీ నిధులను ప్రకటించాయి. గ్రీన్ హైడ్రోజన్ మరియు సౌర శక్తి ఉత్పత్తిలో భారత్ వంటి దేశాలు ప్రపంచానికి మార్గదర్శకులుగా నిలిచాయి. ప్లాస్టిక్ రహిత ప్రపంచం వైపు అడుగులు వేస్తూ, అనేక అంతర్జాతీయ సంస్థలు తమ ఉత్పత్తి విధానాలను పూర్తిగా పునర్నిర్మించుకున్నాయి. ఇది పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో ఒక కీలక అడుగుగా విశ్లేషకులు భావిస్తున్నారు.

సామాజిక మరియు ఆరోగ్య రంగాల్లో కూడా 2025 విప్లవాత్మక మార్పులను చూసింది. జన్యు చికిత్స ద్వారా ప్రాణాంతక వ్యాధులను నయం చేసే కొత్త వైద్య పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి, ఇది సగటు మానవుని జీవిత కాలాన్ని పెంచే దిశగా ఆశలు కల్పించింది. అంతరిక్షంలో మనుషులు నివసించేందుకు అవసరమైన ప్రయోగాత్మక నిర్మాణాలు పూర్తి కావడంతో, మానవాళి ఇతర గ్రహాల వైపు పయనించే కల నిజమయ్యే సమయం దగ్గరపడింది. ముగింపుగా చెప్పాలంటే, 2000 నుండి 2025 వరకు సాగిన ఈ పాతికేళ్ల ప్రయాణం ప్రపంచాన్ని ఒక సంక్లిష్టమైన కానీ అత్యంత ఆధునికమైన దిశగా నడిపించింది. భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి సాంకేతికత మరియు మానవీయ విలువలు రెండూ సమానంగా అవసరమని ఈ కాలం నిరూపించింది.

మొత్తం మీద చెప్పాలంటే,2000 నుండి 2025 వరకు సాగిన ఈ పాతికేళ్ల ప్రస్థానం మానవ చరిత్రలో ఒక అసాధారణ అధ్యాయం. ఉగ్రవాద సవాళ్లు, ఆర్థిక ఒడిదుడుకులు, మహమ్మారి సృష్టించిన విలయం వంటి గండాలను దాటుకుంటూనే, ప్రపంచం సాంకేతికతలో మునుపెన్నడూ లేని శిఖరాలను అధిరోహించింది. కృత్రిమ మేధస్సు నుండి అంతరిక్ష ప్రయాణాల వరకు అసాధ్యమనుకున్నవి సుసాధ్యమయ్యాయి. అయితే, పెరుగుతున్న భూతాపం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు నేటికీ ప్రపంచ శాంతికి సవాలుగా నిలుస్తున్నాయి. 2025 నాటికి మనం సాధించిన ఈ పురోగతి, కేవలం యంత్రాల మీద మాత్రమే కాకుండా, దేశాల మధ్య పరస్పర సహకారం మరియు మానవీయ విలువలపైనే ప్రపంచ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని స్పష్టం చేస్తోంది. రాబోయే దశాబ్దాల్లో శాంతియుతమైన సుస్థిరమైన వేదికగా ప్రపంచాన్ని నిర్మించడమే లక్ష్యంగా దేశాలన్ని ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



## నవ ప్రభాతక్రాంతిలో నవ్యాంధ్ర

- వయస్సుతో సంబంధం లేకుండా కాలంతో పరుగులు
- 2025 ఏడాది ఏపీకి ఓ నవోదయం అని చెప్పాలి
- చంద్రబాబు పాలనలో సంక్షేమం - అభివృద్ధి జోడెగుర్రాల్లా పరుగులు
- రాజధాని అమరావతి పనులు చివరాంకానికి చేరుకునేలా చర్యలు
- పోలవ రంలో ఇక నీటి పరుగులే తరువాయన్నతలా పనుల వేగం



వాసంశెట్టి సుభాష్
కార్మికశాఖమంత్రి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఒక పవిత్ర కార్యాన్ని నెరవేర్చేందుకు జన్మించిన కాలతీత వ్యక్తులు, కారణ జన్ములు ఎక్కడో కోటి కొక్కరు ఉంటారు. అలాంటి కారణజన్ములకు వయస్సుతో సంబంధం లేదు. కాలంతో అసలు సంబంధం ఉండదు. ఆ కోవకు చెందిన వారే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు. ఆయన కారణ జన్ముడే కాదు కాలాన్ని జయించిన కాలాతీతుడు. 47 డిగ్రీల మండు టెండలో అయినా గజ గజ లాడించే తుఫాను గాలుల్లో అయినా ప్రజా బలంతో పనిచేసే ఏకైక నాయకుడు ఆయనే. రోజుకి 20 గంటలు చొప్పున 365 రోజులు పనిచేసే శ్రామికుడు అనడానికి 2025 సంవత్సరంలో నవోదయం అనే నావ నవ్యాంధ్ర ప్రదేశ్ వైపు పరుగులు పెట్టిందనడానికి చక్కటి నిదర్శనం గా చెప్పవచ్చు.

చెదిరిన స్వప్నం తిరిగి 2025 లోనే సాకారమైంది. ఆంధ్రప్రదేశ్ ప్రజల కలల రాజధాని తిరిగి పురుడు పోసుకున్నది ఈఏడాదే.. ఏదీ నీ రాజధాని అనే వెక్కిరింపులకు, హేళనలకు సమాధానం చెప్పింది గత సంవత్సరమే. గత కొన్నేళ్లుగా నిశ్శబ్ధం, నిరాశతో నిండిన ఆ ప్రాంతం.. 2025 చివరి నాటికి నవ్యాంధ్ర ప్రగతి రథానికి సారథిగా నిలిచింది. రాజధాని కలలు భగ్నమై, రైతుల త్యాగం వృథాగా మారిన ఆ రోజులు., ఇప్పుడు గతం తాలుకూ గురుతులు గా మాత్రమే మిగిలాయి.. చంద్రబాబు నాయుడు కలల అమరా వతి మళ్లీ జీవం పోసుకుని ఒక నవోదయం వైపు పరుగులు పెట్టి ఆంధ్రుల చిరకాల కోరిక రాజధాని అమరావతే అన్న దానికి గట్టి పునాదులు పడిన 2025 చరిత్రలో గుర్తుండిపోయే ఏడాదనే చెప్పాలి

అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా చూడాలనే వారి కల, ఇప్పుడు సాకా రం అయింది. నిరాశ నుంచి నవోదయం వైపు అమరావతి అడుగులు వేస్తున్నది. ప్రపంచ స్థాయి సౌకర్యాలతో, ఆధునిక సాంకేతికతతో, పర్యావరణ సమతుల్యతతో నిర్మితం కావాలని కలలు కన్న అమరావతి, ఇప్పుడు ఆ కలను సాకారం చేసుకునే దిశగా పయనిస్తోంది. గతంలో ప్రారంభమైన ఐకానిక్ భవనాలు, సెక్రటేరియట్, హైకోర్ట్, లెజిస్లేచర్ భవనాలు మళ్లీ జీవంపోసుకున్నాయి. రాజధానిఅమరావతి పనులను గాడిలో పెట్టడంలో చంద్రబాబుకృతకృత్యులయ్యారు. గత వైసీపీ విధ్వంసక పాలన నుంచి వికసిత ఆంధ్రప్రదేశ్ వైపు అడుగులు పడిన 2025 సంవత్సరం చరిత్రలో నిలిచిపోతుంది. అమరావతి రాజధాని పనులతో పాటు ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా కంపెనీలను అమరావతి తీసుకురావడంలో కూటమి ప్రభుత్వం సఫలీకృతమైంది.

2025లో నవ్యాంధ్రప్రదేశ్, చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధితో పాటు, సంక్షేమం దిశగా ముందుకు సాగింది, ముఖ్యంగా ఐటీ రంగం వృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, 2047 నాటికి ఆర్థిక వ్యవస్థను 2.44 ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికపై దృష్టి సారించింది. రాష్ట్రం పారదర్శక పాలన, చారిత్రక వృద్ధిని సాధిస్తూ కొత్త శకంలోకి అడుగుపెడుతోంది. నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నారా చంద్రబాబు నాయు డుకు 2025 సంవత్సరం రాజకీయంగా, పరిపాలన పరంగా అత్యంత కీలకంగా మారినప్పటికీ తనకున్న అపార అనుభవంతో నవ్యాంధ్ర వైపు అడుగులు వేయించారనే చెప్పాలి. గత ఏడాది జూన్‌లో అధికారంలోకి వచ్చినప్పటికీ, అప్పటికే రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలు, పరిపాలనా అవ్య వస్థ, అధికారుల బదిలీలు వంటి అంశాలు ఆయన ముందు పెద్ద సవాళ్లుగా నిలిచినప్పటికీ ఆయన ఎక్కడ వెనుకడుగు వేయలేదు. వాస్తవంగా ఆ దశలో ప్రభుత్వం పూర్తిగా గాడిలో పడేందుకు కొంత సమయం పట్టినప్పటికీ, ఈ ఏడాది మాత్రం చంద్రబాబు పూర్తిగా పరిస్థితిని తన నియంత్రణలోకి తీసుకున్ని ప్రపంచ పటంలో ఆంధ్రప్రదేశ్ ను నిలిపే దిశగా అడుగులు వేయించ గలిగారు. ముఖ్యంగా అమరావతి రాజధాని విషయంలో కీలక నిర్ణయాలు తీసు కునే దిశగా అడుగులు వేయడం ఆయన పరిపాలనా స్పష్టతకు నిదర్శనం గా భావిస్తున్నారు. రాజధాని పునర్నిర్మాణంపై స్పష్టమైన దిశను ఇవ్వాలన్న ప్రయత్నం ఆయన నుంచి కనిపించిందన్న అభిప్రాయం ఉంది. అందుకే అమరావతిలో శరవేగంతో పనులు జరిగిపోతున్నాయి. ఈ ఏడాది పెట్టుబడుల ఆకర్షణకు చంద్రబాబు అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. జనవరి నుంచి గతనెల వరకు స్విట్జర్లాండ్ సింగపూర్, బ్రిటన్ దుబాయ్ వం టి దేశాల్లో పర్యటించి అంతర్జాతీయ పెట్టుబడిదారులతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అనుకూల వాతావరణం ఉందని వివరిం చడంతో పాటు, ప్రభుత్వ విధానాలను వివరించారు. ఈ ప్రయత్నాలకు విశాఖపట్నంలో నిర్వహించిన సీఐఐ సదస్సు మరింత బలం చేకూర్చింది. ఆ సదస్సు తర్వాత పెట్టుబడులపై సానుకూల స్పందన రావడం గమనార్హం. ఈ సదస్సులో రూ 13 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఎంవోయూలు కుదుర్చు కోవడం కూడ ఒక చరిత్ర. అంతేకాదు వీటి ద్వారా 15 లక్షల ఉద్యోగాల కల్పనకు అవకాశం లభించడమంటే సామాన్యమైన విషయం కాదు. చంద్రబాబు ముందు చూపు యువ మంత్రి నారాలోకేష్ ల ఆలోచనల వల్లే ఇది సాధ్యమవుతుందనడంలో సందేహం లేదు. ఐటీ రంగాన్ని అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలు కూడా చర్చకు వచ్చాయి. ముఖ్యంగా గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు మార్గం సుగమం కావడం ఆయన రాజకీయ చాతుర్యానికి ఉదాహరణగా చెప్పవచ్చు. దీని ద్వారా రాష్ట్రానికి ఐటీ రంగంలో కొత్త గుర్తింపు లభిస్తుందన్న ఆశలకు మరింత బలాన్ని చేకూర్చాయి. ఉపాధి, ఉద్యోగాల కల్పన అంశంలో కూడా చంద్రబాబు ఇమేజ్ ప్రపంచ వ్యాప్తంగా పెరిగింది. ఇదే సమయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, వాటి అమలుపై స్పష్టత ఇవ్వడం ద్వారా ప్రభుత్వంపై పాజిటివ్ భావన పెంచే ప్రయత్నం కూడా చంద్రబాబు చేశారు. అంతర్జాతీయంగా కూడా ఆయనకు గుర్తింపు లభించడం గమనార్హం. అనేక సంస్థలు ఆయన నాయకత్వాన్ని ప్రశంసిస్తూ పెట్టుబడులకు ముందుకు వస్తున్నామని ప్రకటించాయి. ఇటీవల ఎకనామిక్ టైమ్స్ ఆయనకు “బిజినెస్ రిఫార్మర్ 2025” అవార్డును ప్రకటించడం ఈ గుర్తింపుకు మరో ఉదాహరణగా నిలిచింది. మొత్తం మీద 2025లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా తన రాజకీయ గ్రాఫ్‌ను స్పష్టంగా పెంచుకున్నారని చెప్పొచ్చు.

**సంక్షేమంలోను సూపర్ హిట్ : :** ఒకవైపు అభివృద్ధి మరో వైపు సంక్షేమంలోను కూటమి ప్రభుత్వం ఏనాడు వెనుకడుగు వేయలేదు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ కావడమనేది రాజకీయ అపర చాణక్యుడు చంద్రబాబు వల్లే సాధ్యమైంది. తల్లికి వందనం,మెగా డీఎస్సీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ, వంటి కార్యక్రమాలను ఒకే ఏడాదిలో విజయవంతంగా పూర్తి చేయడం అషామాషి కాదు. విపక్షం ఎన్ని అడ్డంకులు సృష్టించిగ్లోబెల్ ప్రచారాలు చేసినప్పటికీ వాటిన్నంటినికి సంక్షేమ పథకాల అమలుతో సమాధానం చెప్పిన పరిపాలన దక్షుడు చంద్రబాబు నాయుడు. ఒకే సంవత్సరంలో మెగా డీఎస్సీ నిర్వహించి 15,941 టీచర్ పోస్టులు భర్తీ చేయడంతో పాటు 6200కాని స్టేబుల్ పోస్టుల నియామక ప్రక్రియను పూర్తి చేయడమనేది చంద్రబాబుకు ఉన్న పాలనా అనుభవం వల్లే సాధ్యమైంది.

అందుకే 2025 సంవ త్సరం తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుంది. 2026నూతన సంవత్సరంలో కూడా చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వ పాలనలో నవ్యాంధ్ర మరిన్ని ఫలితాలు సాధించి ప్రపంచానికే ఆదర్శ రాష్ట్రంగా నిలవాలని ఆశిద్దాం.....!!

## రూపాయి క్షీణత - చారిత్రక కారణాలు

- నానాటికీ దిగజారుతున్న మన రూపాయి పరిస్థితి
- 1960లో 5 రూపాయలున్న డాలర్ నేడు 65 రూ.ల పైమాటే
- ఐఎమ్ఎఫ్ సభ్యత్వమున్న దేశాలకే తగిన ప్రాధాన్యం
- సంస్కరణలతో దేశ ఆర్థిక రంగాన్ని గాడీలో పెట్టిన మన పివీ
- వాటి ఫలితంతోనే నేడు భారతావని ఆర్థిక ప్రగతికి చిహ్నం





సి.రామచంద్రయ్య
శాసనమండలి సభ్యులు
ఆంధ్రప్రదేశ్ శాసనమండలి

భారత కరెన్సీ క్షీణించడానికి కొన్ని చారిత్రక కారణాలున్నాయి. అంతర్జాతీయ ద్రవ్య సంస్థ (ఐఎమ్ఎఫ్) లో సభ్యత్వం కలిగిన దేశాలు తమ కరెన్సీకి బంగారం లేదా అమెరికన్ డాలర్తో తగిన విలువను కొనసాగించడానికి ఒప్పుకొన్నాయి. 1947లో దేశానికి స్వాతంత్ర్యం లభించాక భారత్ ఐఎమ్ఎఫ్ సభ్యత్వం పొందింది. అప్పుడు అమెరికన్ డాలర్ మారకపు విలువ ఒక రూపాయి మాత్రమే. అంటే.. డాలర్, రూపాయి విలువలు సమానంగా ఉండేవి. అప్పటికి భారత్కు ఎటువంటి విదేశీ రుణాలు లేవు. అయితే, భారత్ తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ రూపొందించిన పంచవర్ష ప్రణాళికల అమలునకు, ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటునకు పెద్దఎత్తున విదేశీ రుణాలు స్వీకరించడం మొదలైంది. దాంతో, 1960 నాటికి అమెరికన్ డాలర్ విలువ 5 రూపాయలకు చేరింది. తదనంతర పరిణామాలలో చైనా, పాకిస్తాన్లతో వచ్చిన యుద్ధాలు, కొన్ని ప్రాంతాలలో ఏర్పడిన తీవ్ర కరువులు మొదలైన కారణాలతో దేశ పారిశ్రామిక ప్రగతి కుంటుపడింది. ఆ సమయంలో.. అమెరికన్ డాలర్ విలువ 10 రూపాయలకు ఎగబాకింది. 70వ దశకం తొలినాళ్లల్లో చమురు ఉత్పత్తి దేశాలు చమురు ఉత్పత్తిని తగ్గించివేయడంతో భారత్ అధిక ధరలకు ఇతర దేశాల నుంచి చమురు కొనుగోలు చేసింది. 1991 నాటికి విదేశీ మారకద్రవ్యం నిలువలు అడుగంటిన దశలో ప్రధాని పి.వి. నరసింహారావు బంగారాన్ని తాకట్టు పెట్టారు. అప్పుడే ఆర్థిక రంగంలో సంస్కరణలు చేపట్టి అనతికాలంలోనే ఆర్థిక రంగాన్ని గాడిలో పెట్టారు. అయినప్పటికీ.. డాలర్ విలువ పైపోతుంటే, రూపాయి మాత్రం దిగజారుతూ వచ్చింది. దేశానికి స్వాతంత్ర్యం లభించిన ఈ 78 సంవత్సరాలలో రూపాయి విలువ డాలర్తో 90 రెట్లు దిగజారడం మన దేశ ఆర్థిక రంగ బలహీనతలకు అద్దం పడుతుంది.

దేశ తయారీరంగంలో ఉత్పత్తి అయ్యే వస్తువులకు అంతర్జాతీయ ప్రమాణాలు లేకపోవడం వల్ల దేశీయ వినియోగదారులు విదేశీ వస్తువులపట్ల మొగ్గుచూపుతున్నారు. ముఖ్యంగా.. దేశంలో బంగారు వస్తువులను వినియోగించేవారి సంఖ్య పెరగడంతో బంగారాన్ని, విలాస వస్తువుల్ని పెద్ద ఎత్తున దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. వీటికోసం విదేశీ మారకద్రవ్యాన్ని చెల్లించడం వల్ల కరెంట్ ఖాతాలోటు పూడ్చలేనివిధంగా తయారయింది. ఇంకోపక్క దేశ కార్పొరేట్ రంగ సంస్థలకు విదేశీ రుణాలు, ఈక్విటీలు పెంచుకోవడానికి అనుమతులు ఇవ్వడంతో తక్కువ వడ్డీరేట్లకు భారీగా విదేశీ రుణాలు పొందుతున్నారు. నల్లధనాన్ని సమర్థవంతంగా అరికట్టలేకపోవడం వల్ల దేశంలో చెలామణి కావాల్సిన నగదును స్విస్ బ్యాంకుల్లో అక్రమంగా దాచుకుంటున్నారు. ఇవన్నీ దేశ ఆర్థిక ప్రగతికి గొడ్డలిపెట్టుగా పరిణమించడమే కాకుండా రూపాయి క్షీణతకు కారణం అవుతున్నాయి.

అంతర్జాతీయ పరిణామాలను తక్షణం అదుపు చేయడం సాధ్యం కాకపోవచ్చు. కానీ, సహేతుకమైన విధాన నిర్ణయాలతో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం అసాధ్యమేమీకాదు. వైవిధ్యమైన రంగాలపై దృష్టిపెట్టి నాణ్యమైన ఉత్పత్తులను తయారుచేసి వాటిని ఎగుమతులు చేయాల్సిన అవసరం ఉంది. ఉదాహరణకు చైనాతో ఏర్పడిన వాణిజ్య వైరం కారణంగా అమెరికా.. పత్తిని దిగుమతి చేసుకోవడం నిలిపివేసి భారత్ నుంచి దిగుమతి చేసుకోవడానికి సిద్ధం అయింది. అయితే, భారతదేశంలో పత్తికి నాణ్యతా సమస్యలు ఎక్కువగా ఉండటం వల్ల ఎగుమతులు నిలిచిపోయాయి. నాణ్యమైన వస్తువులను ఉత్పత్తి చేయగలిగితే.. ఎగుమతులు పెరుగుతాయి. పారిశ్రామిక, వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యతను పెంచడం, ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడం తదితర చర్యల ద్వారా ఆర్థిక రంగాన్ని బలోపేతం చేయొచ్చు. విదేశీ ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను స్టాక్ మార్కెట్లో కాకుండా ఉత్పాదక రంగంలోకి అడుగుపెట్టేటట్లు కేంద్రం వారికి తగిన ప్రోత్సాహకాలు ఇవ్వాలి. స్థిరమైన పెట్టుబడులు మాత్రమే ఆర్థికరంగాన్ని బలోపేతం చేయగలవు. ఈ వాస్తవాన్ని విస్మరించి వ్యవస్థ మూలాలను దెబ్బతీసే పెట్టుబడులకు ఎర్రతివాచీ పరచడం మన ఆర్థిక వ్యవస్థ యొక్క సంస్థాగత బలహీనత. ఈ బలహీనతలను తొలగించుకోకుండా వ్యసనంగా మార్చుకున్నట్లయితే.. అది మరింత ప్రమాదకర పరిస్థితికి దారితీస్తుంది. ఉదాహరణకు పారిశ్రామిక రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఎక్కువగా ఆహ్వానించాలి. అలాకాకుండా స్టాక్ మార్కెట్లోకి ఎఫ్ఎఐలను ప్రోత్సహించడం వల్ల తాత్కాలిక లాభాలు ఉంటాయేతప్ప దీర్ఘకాలంలో ఉపయోగం ఉండదు. ప్రస్థుతం భారత స్టాక్ మార్కెట్ల నుండి రివర్స్ రూపంలో పెట్టుబడులు వెనక్కుపోవడమే ఇందుకు ఉదాహరణ. రూపాయి క్షీణించి డాలర్ విలువ పెరగడంతో సామాన్యుడు నుంచి అన్ని వర్గాలవారిపై ఆర్థిక భారం పెరిగింది. విదేశీ విద్యా రుణాలు, విదేశీ యాత్రలు మొదలుకొని చమురుతోసహా దిగుమతి అయ్యే అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగిపోతాయి. అయితే, కేంద్రం మాత్రం రూపాయి విలువ తగ్గితే ఎగుమతులు పెరిగి ద్రవ్యలోటు తగ్గుతుందనే ధీమాలో ఉన్నట్లు కనిపిస్తోంది. డాలర్లు కొని విదేశీ మారకద్రవ్య నిల్వలను తగ్గించుకోవడం పట్ల కేంద్రం సుముఖంగా లేదు. ఈ నేపథ్యంలో.. రూపాయి పతనానికి దోహదం చేస్తున్న అంశాలన్నింటిపై బహుముఖంగా పోరాడితేతప్ప క్షీణిస్తున్న రూపాయిని కాపాడుకోలేము. లేకుంటే.. రూపాయి మరింతగా విలవిలలాడటం తథ్యం.

## ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై యుద్ధ ప్రభావమెంత?

- ఆర్థికంగా ఎదిగిన దేశాలలోనూ పెరుగుతున్న యుద్ధ కాంక్ష
- దేశాల ఆర్థిక స్థితిని ప్రభావితం చేస్తున్న అనేక లోపాలు
- ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణానికి ఇంధన సంక్షోభం కారణం
- సుడాన్ తో సహ పలు దేశాలలో జరుగుతున్న అంతర్గత యుద్ధాలు
- యుద్ధ నీడలో నిస్సహాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న మరికొన్ని దేశాలు




తేజస్విని
హైదరాబాద్

2025వ సంవత్సరపు ప్రపంచ గమనాన్ని నిర్ణయించిన రెండు ప్రధాన శక్తులుగా ఆర్థిక వ్యవస్థ , యుద్ధం నిలిచాయి. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా, ఈ ఏడాది రణక్షేత్రంలోని తుపాకులు మరియు స్టాక్ మార్కెట్‌లోని అంకెలు ఒకదానికొకటి ప్రభావితం చేసుకున్నాయి. ఒక దేశం ఆర్థికంగా ఎంత ఎదిగినా, పొరుగున ఉండే యుద్ధ మేఘాలు ఆ ప్రగతిని తలకిందులు చేయగలవని ఈ ఏడాది నిరూపితమైంది. రష్యా-ఉక్రెయిన్ నుండి మధ్యప్రాచ్యం వరకు సాగుతున్న యుద్ధాలు కేవలం ప్రాణనష్టానికే పరిమితం కాకుండా, గ్లోబల్ సప్లై చైన్‌ను దెబ్బతీస్తూ ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణానికి మరియు ఇంధన సంక్షోభానికి కారణమయ్యాయి. అదే సమయంలో, అమెరికా వంటి అగ్రరాజ్యాలు అనుసరించిన రక్షణవాద ఆర్థిక విధానాలు మరియు భారీ సుంకాలు, దేశాల మధ్య సహకారాన్ని తగ్గించి ఆర్థిక యుద్ధం అనే కొత్త కోణాన్ని పరిచయం చేశాయి. వెరసి, 2025వ సంవత్సరంలో ప్రపంచ దేశాల మనుగడ అనేది యుద్ధ తంత్రాలను ఎదుర్కోవడం మరియు ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుకోవడం అనే రెండు క్లిష్టమైన అంశాల చుట్టూనే తిరిగింది. ఒకవైపు సాంకేతిక విప్లవం, మరోవైపు యుద్ధాల కారణంగా ఏర్పడిన సరఫరా లోపాలు దేశాల ఆర్థిక స్థితిని ప్రభావితం చేసాయి.

**ప్రపంచ ఆర్థిక వ్యవస్థ :**

**.ఆసియా ఖండం :** ఆసియా 2025లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు గుండెకాయలా మారింది. ఇక్కడ చోటుచేసుకున్న రాజకీయ,ఆర్థిక పరిణామాలు యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేశాయి.

**భారతదేశం:** భారత్ 8.2% వృద్ధి రేటుతో ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా నిలిచింది. డిజిటల్ మౌలిక సదుపాయాలు మరియు సెమీకండక్టర్ల తయారీలో భారత్ సాధించిన ప్రగతి అద్భుతం. రక్షణ రంగంలో ఆపరేషన్ సిందూర్ వంటి ధైర్యవంతమైన చర్యలతో భారత్ తన ప్రాంతీయ ఆధిపత్యాన్ని చాటుకుంది. స్టాక్ మార్కెట్లు స్వల్ప ఒడిదుడుకులకు లోనైనప్పటికీ, దేశీయ పెట్టుబడులు ఆర్థిక వ్యవస్థను నిలబెట్టాయి.

చైనా: చైనా ఆర్థిక గమనం కొంత మందగించింది. రియల్ ఎస్టేట్ రంగం కుప్పకూలడం మరియు జనాభా తగ్గడం పెద్ద సమస్యలుగా మారాయి. అయితే, ఎలక్ట్రిక్ వాహనాల ఎగుమతుల్లో చైనా ఇంకా అగ్రస్థానంలోనే ఉంది. అమెరికాతో వాణిజ్య యుద్ధం కారణంగా చైనా తన కరెన్సీ యువాన్ విలువను తగ్గించి మార్కెట్లో నిలబడటానికి ప్రయత్నించింది.

**జపాన్:** జపాన్ దశాబ్దాల తర్వాత తన వడ్డీ రేట్లను పెంచడం ప్రారంభించింది. దీనివల్ల జపాన్ స్టాక్ మార్కెట్ రికార్డు స్థాయి లాభాలను ఆర్జించింది. సాంకేతిక పరిజ్ఞానం మరియు రోబోటిక్స్ ఎగుమతుల ద్వారా జపాన్ తన ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుకుంటోంది.

**ముఖ్యమైన దేశాల కరెన్సీలు - 2025 పట్టిక**

| ఖండం | దేశం | కరెన్సీ పేరు | 2025 పనితీరు |
|---|---|---|---|
| ఆసియా | భారతదేశం | రూపాయి | స్థిరంగా అంతర్జాతీయ వాణిజ్యానికి సిద్ధం |
| ఉత్తర అమెరికా | అమెరికా | డాలర్ | అత్యంత బలంగా ఉంది |
| ఐరోపా | ఐరోపా సమాఖ్య | యూరో | యుద్ధం వల్ల ఒత్తిడి |
| ఆసియా | బ్రిటన్ | పౌండ్ | ఆర్థిక సంస్కరణలతో పుంజుకుంది |
| ఆసియా | కువైట్ | దినార్ | ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన కరెన్సీ |
| ఆసియా | చైనా | యువాన్ | ఎగుమతుల కోసం కావాలనే తగ్గించబడింది |

**ఉత్తర అమెరికా :** ఉత్తర అమెరికాలో ముఖ్యంగా అమెరికా అనుసరిస్తున్న కొత్త విధానాలు ప్రపంచ వాణిజ్య నియమాలను మార్చివేసాయి.

**అమెరికా :** డొనాల్డ్ ట్రంప్ నాయకత్వంలో అమెరికా ఫస్ట్ విధానం తీవ్రతరమైంది. దిగుమతులపై భారీ సుంకాలు విధించడం వల్ల అమెరికా డాలర్ విలువ పెరిగింది, కానీ దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా వస్తువుల ధరలు పెరిగాయి. కృత్రిమ మేధస్సు రంగంలో అమెరికా కంపెనీలు ట్రిలియన్ డాలర్ల మార్కెట్ విలువను సాధించి చరిత్ర సృష్టించాయి.

**కెనడా మరియు మెక్సికో:** అమెరికా సుంకాల ప్రభావం ఈ దేశాలపై తీవ్రంగా పడింది. మెక్సికో ఒకప్పుడు అమెరికాకు అతిపెద్ద సరఫరాదారుగా ఉన్నప్పటికీ, కొత్త వాణిజ్య ఒప్పందాల వల్ల సవాళ్లను ఎదుర్కొంటోంది. కెనడా తన సహజ వనరుల ఎగుమతుల ద్వారా ఆర్థిక వ్యవస్థను సమతుల్యం చేసుకుంటోంది.

ఐరోపా ఖండం : ఐరోపా ప్రస్తుతం ఆర్థిక మందగమనం మరియు యుద్ధ నీడలో కొట్టుమిట్టాడుతోంది.

**ఉక్రెయిన్ - రష్యా:** 2025లో కూడా రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఇదిఐరోపాలో ఇంధన ధరలు పెరగడానికి ప్రధాన కారణమైంది. రష్యా తన ఆర్థిక వ్యవస్థను యుద్ధ ప్రాతిపదికన మార్చుకుని ఆంక్షలను ఎదు ర్కొంటోంది. ఉక్రెయిన్ పశ్చిమ దేశాలసహాయంతో తనఉనికిని కాపాడు కుంటోంది.

**జర్మనీ మరియు ఫ్రాన్స్:** ఐరోపా ఆర్థిక ఇంజిన్ అయిన జర్మనీ పారిశ్రామికంగా కుదేలైంది. చౌకైన గ్యాస్ అందకపోవడం దీనికి ప్రధాన కారణం. ఫ్రాన్స్ రాజకీయ అస్థిరతతో సతమతమవుతోంది. అయినప్పటికీ, యూరోపియన్ యూనియన్ అంతరిక్ష మరియు గ్రీన్ ఎనర్జీ రంగాల్లో పెట్టుబడులను పెంచింది.

**బ్రిటన్ :** బ్రెగ్జిట్ తర్వాత బ్రిటన్ తన సొంత ఆర్థిక వ్యూహాలతో పుంజుకుంటోంది. 2025లో బ్రిటన్ స్టాక్ మార్కెట్ గతంలో ఎన్నడూ లేని విధంగా 30% వృద్ధిని సాధించి అందరినీ ఆశ్చర్యపరిచింది.

**ఆఫ్రికా మరియు మధ్య ప్రాచ్యం :** ఈ ప్రాంతం 2025లో అత్యధిక యుద్ధ ఉద్రిక్తతలను మరియు మానవీయ సంక్షోభాలను ఎదుర్కొంది.

**ఇజ్రాయెల్ - పాలస్తీనా (గాజా):** మధ్య ప్రాచ్యంలో యుద్ధం తీవ్రరూపం దాల్చింది. ఇజ్రాయెల్ తన సరిహద్దు భద్రత కోసం జరుపుతున్న దాడులు గాజా ప్రాంతాన్ని పూర్తిగా ధ్వంసం చేశాయి. అక్టోబర్ 2025లో తాత్కాలిక కాల్పుల విరమణ జరిగినప్పటికీ, శాశ్వత శాంతి ఇంకా కలగానే ఉంది.

సుడాన్: ఇక్కడ జరుగుతున్న అంతర్గత యుద్ధం 2025లో ప్రపంచంలోనే అతిపెద్ద శరణార్థుల సంక్షోభానికి దారితీసింది. ఆకలి మరియు హింస వల్ల లక్షలాది మంది ప్రజలు దేశం విడిచి వెళ్తున్నారు.

**సౌదీ అరేబియా మరియు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్:** ఈ దేశాలు చమురుపై ఆధారపడటం తగ్గించి, పర్యాటక మరియు టెక్నాలజీ రంగాల్లో పెట్టుబడులు పెంచుతున్నాయి. 2025లో దుబాయ్ మరియు రియాద్ నగరాలు ప్రపంచ ఆర్థిక కేంద్రాలుగా మరింత బలోపేతమయ్యాయి.

**ప్రపంచ స్టాక్ మార్కెట్:** 2025లో ప్రపంచ స్టాక్ మార్కెట్లు రోలర్ కోస్టర్ రైడ్‌ను తలపించాయి. ఒకవైపు అమెరికాలో డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం విధించిన కొత్త వాణిజ్య సుంకాలు ఇన్వెస్టర్లలో ఆందోళన కలిగించగా, మరోవైపు కృత్రిమ మేధస్సు మరియు సెమీకండక్టర్ రంగంలో వచ్చిన విప్లవం మార్కెట్లను సరికొత్త గరిష్టాలకు చేర్చాయి.

**అమెరికా మార్కెట్లు (ఎస్ అండ్ పి 500, నాస్ డాక్ , డౌ జోన్స్ )** అమెరికా స్టాక్ మార్కెట్లు 2025లో ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచాయి. ముఖ్యంగా టెక్నాలజీ ఆధారిత నాస్ డాక్ సూచీ అద్భుతమైన వృద్ధిని కనబరిచింది. కృత్రిమ మేధస్సు రంగంలో అగ్రగామిగా ఉన్న ఎన్విడియా మార్కెట్ విలువ 5 ట్రిలియన్ డాలర్లకు చేరుకోవడం ఈ ఏడాది హైలైట్. ఆపిల్, మైక్రోసాఫ్ట్ మరియు గూగుల్ వంటి సంస్థలు కూడా ఏఐ సేవలను వాణిజ్యీకరించడం ద్వారా ఇన్వెస్టర్లకు భారీ లాభాలను పంచిపెట్టాయి. ట్రంప్ ప్రభుత్వం కార్పొరేట్ పన్నులను తగ్గించడం మార్కెట్లకు సానుకూలంగా మారింది. అయితే, దిగుమతులపై సుంకాలు విధించడం వల్ల రిటైల్ మరియు మ్యాన్యుఫ్యాక్చరింగ్ రంగ షేర్లు కొంత ఒత్తిడికి లోనయ్యాయి. ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించడం ప్రారంభించడంతో, ఇన్వెస్టర్లు బాండ్ల నుండి స్టాక్ మార్కెట్ల వైపు మళ్లారు. ఇది ఎస్ అండ్ పీ 500 సూచీని ఏడాది ముగిసేసరికి సుమారు 17.4% లాభంతో నిలబెట్టింది. బ్యాంకింగ్ మరియు ఎనర్జీ రంగాలు కూడా అమెరికాలో బాగా రాణించాయి. శిలాజ ఇంధనాల ఉత్పత్తికి ప్రభుత్వం మద్దతు ఇవ్వడంతో చమురు కంపెనీల షేర్లు పుంజుకున్నాయి. మొత్తం మీద అమెరికా మార్కెట్లు ప్రపంచవ్యాప్తంగా వస్తున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలను తట్టుకుని పటిష్టమైన వృద్ధిని సాధించాయి.

**ఆసియా మార్కెట్లు (నిక్కీ , నిఫ్టీ , షాంగై )** 2025లో ఆసియా మార్కెట్లు ప్రపంచ ఇన్వెస్టర్లను విశేషంగా ఆకర్షించాయి. జపాన్ యొక్క నిక్కీ 225 సూచీ ఈ ఏడాది ప్రపంచంలోనే అత్యుత్తమ పనితీరు కనబరిచిన మార్కెట్‌గా నిలిచింది. సుమారు 27% వృద్ధిని సాధించి, జపాన్ దశాబ్దాల స్తబ్దత నుండి బయటపడినట్లు నిరూపించింది. **(మిగతా రేపటి సంచికలో)**

## లాభాలతో ముగిసిన 2025 చివరి లావాదేవీ దినం సెన్సెక్స్ నిఫ్టీ

దేశీయ షేర్ మార్కెట్లు 2025 చివరి లావాదేవీ దినాన్ని లాభాలతో ముగించాయి. నాలుగు రోజులుగా నష్టాల్లో కొనసాగిన సూచీలు చివరికి పెట్టుబడిదారులకు ఊరటనిచ్చాయి. విదేశీ పెట్టుబడిదారుల అమ్మకాలు కొనసాగుతున్నప్పటికీ దేశీయంగా కొనుగోళ్ల ఉత్సాహం స్పష్టంగా కనిపించింది. సాంకేతిక రంగం తప్ప మిగతా అన్ని రంగాల్లో షేర్లకు డిమాండ్ పెరిగింది.



ఒక్కరోజులోనే పెట్టుబడిదారుల సంపద భారీగా పెరిగింది. బీఎస్ఈలో నమోదైన కంపెనీల మొత్తం మార్కెట్ విలువ గణనీయంగా పెరిగి లక్షల కోట్ల రూపాయల స్థాయికి చేరింది. ఇది మార్కెట్‌లో నమ్మకం తిరిగి బలపడుతున్నదనడానికి సంకేతంగా విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా పెద్ద కంపెనీల షేర్లలో కొనుగోళ్లు ఎక్కువగా నమోదయ్యాయి.

సెన్సెక్స్ ఉదయం లాభాల్లో ప్రారంభమై రోజంతా అదే ధోరణిని కొనసాగించింది. మధ్యాహ్న సమయంలో మరింత బలపడుతూ గరిష్ఠ స్థాయిని తాకింది. చివరికి భారీ పాయింట్ల లాభంతో ముగిసింది. నిఫ్టీ కూడా ఇదే దారిలో కదలుతూ గణనీయమైన లాభంతో స్థిరపడింది. రూపాయి మారకం విలువ స్థిరంగానే కొనసాగింది.

సెన్సెక్స్‌లో టాటా స్టీల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, రిలయన్స్, యాక్సిస్ బ్యాంక్, టైటాన్ షేర్లు లాభపడగా కొన్ని పెద్ద కంపెనీల షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లలో ముడిచమురు ధరలు తక్కువ స్థాయిలో కొనసాగుతున్నాయి. బంగారం ధరలు మాత్రం ఎత్తైన స్థాయిలో స్థిరంగా ఉన్నాయి. మొత్తం మీద సంవత్సరం చివర మార్కెట్ సానుకూల సంకేతాలతో వీడ్కోలు చెప్పింది.

మార్కెట్‌లో కొనుగోళ్లకు ప్రధానంగా దేశీయ పెట్టుబడిదారుల మద్దతు కనిపించింది. దీర్ఘకాల పెట్టుబడులపై నమ్మకం పెరగడం, ఆర్థిక పరిస్థితులు క్రమంగా మెరుగుపడుతున్నాయన్న అంచనాలు ఇందుకు కారణంగా నిలిచాయి. ముఖ్యంగా లోహ, బ్యాంకింగ్, వినియోగ రంగాల్లో షేర్లకు మంచి స్పందన లభించింది. ఇది మార్కెట్ స్థిరత్వానికి తోడ్పడిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

విదేశీ మార్కెట్ల నుంచి పెద్దగా సానుకూల సంకేతాలు రాకపోయినా దేశీయ మార్కెట్ తన బలాన్ని చూపించింది. రూపాయి విలువ స్థిరంగా ఉండటం, ముడిచమురు ధరలు నియంత్రణలో ఉండటం పెట్టుబడిదారుల్లో ధైర్యాన్ని పెంచాయి. ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉంటుందన్న అంచనాలు కూడా మార్కెట్‌కు అనుకూలంగా పనిచేశాయి.

సంవత్సరం ముగింపులో వచ్చిన ఈ లాభాలు కొత్త సంవత్సరంపై ఆశలు పెంచుతున్నాయి. రాబోయే రోజుల్లో ఆర్థిక విధానాలు, వడ్డీ రేట్లపై నిర్ణయాలు మార్కెట్ దిశను ప్రభావితం చేయనున్నాయి. మొత్తంగా చూస్తే పెట్టుబడిదారులకు సానుకూల భావనను అందిస్తూ 2025 సంవత్సరం మార్కెట్‌కు మంచి ముగింపునిచ్చింది.

## యువ బాలికలకు క్రికెట్ ప్రేరణ క్షణాలు



భీమా సంస్థ మరియు జాతీయ క్రికెట్ మండలి కలిసి సామాజిక బాధ్యతలో భాగంగా ఐదు నిరుపేద బాలికలకు జీవితంలో మరచిపోలేని అనుభూతిని అందించాయి. కోల్‌కతాకు చెందిన స్వచ్ఛంద సంస్థ నుంచి వచ్చిన బాలికలు జాతీయ మహిళా క్రికెట్ క్రీడాకారిణులతో ప్రత్యక్షంగా కలుసుకుని, మైదానంలో సాధన చేయడం, సంభాషణలు జరపడం ద్వారా అపూర్వమైన ప్రేరణ పొందారు. ఈ కార్యక్రమం బాలికల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, పెద్ద కలలు కనడానికి ధైర్యాన్ని నూరిపోసింది. విద్య, సమగ్ర అభివృద్ధి మరియు ఆశయాలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ ప్రయత్నం నిలిచి, ప్రతి పిల్లవాడి కల సాధ్యమే అనే నమ్మకాన్ని బలపరిచింది.

## మీడియా వినోద విద్యకు శక్తివంత సలహా మండలి



ముంబయిలో విశ్లింగ్ వుడ్స్ ఇంటర్నేషనల్ మరియు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ముంబయి కలిసి ప్రారంభించనున్న మీడియా మరియు వినోద రంగ వ్యవస్థాపన విద్యా కార్యక్రమానికి గౌరవనీయమైన సలహా మండలిని ఏర్పాటు చేశాయి. సినిమా, క్రీడలు, టెలివిజన్, డిజిటల్ ప్రసారం, యానిమేషన్, గేమ్స్, సంగీతం, ఈవెంట్లు, మీడియా మరియు సమాచార రంగాలకు చెందిన ప్రముఖ నాయకులతో కూడిన ఈ మండలి పాఠ్యాంశాల రూపకల్పన, పరిశ్రమతో అనుసంధానం మరియు వ్యూహాత్మక దిశలో మార్గనిర్దేశం చేయనుంది. విద్యార్థులకు వాస్తవ పరిశ్రమ అనుభవం, మారుతున్న అవకాశాలపై అవగాహన మరియు ఉత్తమ విధానాలపై లోతైన జ్ఞానం అందించేలా ఈ కార్యక్రమాన్ని ప్రపంచ స్థాయిలో నిలబెట్టడమే ఈ సలహా మండలి ప్రధాన లక్ష్యంగా ఉంది.

## భారతలో హ్యుందాయ్ క్రెటా చరిత్రాత్మక విక్రయ మైలురాయి




భారత ఆటోమొబైల్ రంగంలో హ్యుందాయ్ క్రెటా మరో ఘనత సాధించింది. ఒకే క్యాలెండర్ సంవత్సరంలో రెండు లక్షలకు పైగా విక్రయాలతో తన చరిత్రలోనే అత్యధిక అమ్మకాలను నమోదు చేసి, రోజుకు సగటున ఐదువందల యాభై వాహనాల విక్రయాన్ని సాధించింది. గత పదేళ్లుగా మధ్యతరహా క్రీడా యుటిలిటీ వాహన విభాగంలో అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంటూ, వినియోగదారుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచింది. ఈ బ్రాండ్‌పై మొదటిసారి వాహనం కొనుగోలు చేసే వినియోగదారుల సంఖ్య గణనీయంగా పెరగడం, సన్‌రూఫ్ ఉన్న మోడళ్లకు అధిక ఆదరణ లభించడం, డీజిల్ వాహనాల బలమైన వాటా వంటి అంశాలు క్రెటా విజయానికి నిదర్శనం. విభిన్న ఇంధన, ట్రాన్స్‌మిషన్ ఎంపికలు మరియు విద్యుత్ రూపాంతరంతో క్రెటా భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రతి ప్రయాణానికి నమ్మకమైన సహచరంగా కొనసాగుతోంది.

## భారత్ ఫోర్జ్ రక్షణ రంగ చారిత్రక ఒప్పందం




భారత రక్షణ మంత్రిత్వ శాఖ భారత ఫోర్జ్ సంస్థకు భారత సైన్యం కోసం రెండు లక్షల యాభై ఐదు వేలకుపైగా సన్నిహిత యుద్ధ కార్బైన్ల సరఫరాకు భారీ ఒప్పందాన్ని మంజూరు చేసింది. సుమారు వెయ్యి ఆరు వందల అరవై ఒక కోట్లు రూపాయల విలువైన ఈ ఒప్పందం ఐదేళ్లలో అమలు కానుంది. స్వదేశీ రూపకల్పన, అభివృద్ధి మరియు తయారీతో రూపొందిన ఈ ఆయుధం దేశీయ సాంకేతిక సామర్థ్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. స్వావలంబన భారత లక్ష్యానికి అనుగుణంగా భారత సైన్యానికి ఆధునిక రక్షణ పరికరాలను దేశంలోనే తయారు చేసి అందించాలనే సంకల్పాన్ని ఈ ఒప్పందం మరింత బలపరుస్తోంది.

## మహీంద్రా సస్టెన్ సౌర విద్యుత్ మైలురాయి



మహీంద్రా సస్టెన్ సంస్థ రెండు వేల ఇరవై ఐదు సంవత్సరంలో గుజరాత్ మరియు రాజస్థాన్ రాష్ట్రాలలో భారీ స్థాయి సౌర విద్యుత్ ప్రాజెక్టులను విజయవంతంగా ప్రారంభించి ఐదు వందల అరవై మెగావాట్ల సామర్థ్యాన్ని సాధించింది. ఈ ప్రాజెక్టులు రాష్ట్ర విద్యుత్ గ్రిడ్లకు దీర్ఘకాలిక ఒప్పందాల ద్వారా స్వచ్ఛమైన విద్యుత్‌ను అందిస్తూ దేశపు పునరుత్పాదక శక్తి లక్ష్యాలకు బలమైన మద్దతుగా నిలుస్తున్నాయి. ఆధునిక సాంకేతికత, భద్రత, నాణ్యత ప్రమాణాలతో అమలైన ఈ ప్రాజెక్టులు ప్రతి సంవత్సరం భారీ పరిమాణంలో హరిత విద్యుత్ ఉత్పత్తి చేసి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతున్నాయి. స్థానిక ఉపాధి, సామాజిక అభివృద్ధి కార్యక్రమాల ద్వారా సమాజానికి మేలు చేకూర్చుతూ స్థిరమైన వృద్ధి దిశగా మహీంద్రా సస్టెన్ తన నాయకత్వాన్ని మరింత బలపరుస్తోంది.

# జోరు మీదున్న భారత ఆర్థిక వ్యవస్థ

### ఇంకా బలమైన వృద్ధిని కొనసాగించే అవకాశం-ఆర్‌బీఐ ఆర్థిక స్థిరత్వ నివేదిక



అంతర్జాతీయంగా నెలకొన్న అస్థిర, ప్రతికూల పరిస్థితులను తట్టుకుని, బలమైన దేశీయ వినియోగం, పెట్టుబడుల ఆధారంగా భారత ఆర్థిక వ్యవస్థ అత్యధిక వృద్ధిని నమోదు చేస్తుందని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పష్టం చేశారు. బుధవారం విడుదలైన ఆర్‌బీఐ ఆర్థిక స్థిరత్వ నివేదిక (ఎఫ్ఎస్ఆర్) తాజా సంచికకు రాసిన ముందుమాటలో మల్హోత్రా ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

**ఆర్థిక స్థిరత్వమే ప్రధాన లక్ష్యం**

ఆర్థిక స్థిరత్వాన్ని కొనసాగించడం, ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం చేయడమే మా ప్రధాన లక్ష్యం. అయితే ఆర్థిక స్థిరత్వం మాత్రమే మా అంతిమ లక్ష్యం కాదు. ఆవిష్కరణలను, వృద్ధిని ప్రోత్సహించడం, నియంత్రణ, పర్యవేక్షణలో ఆచరణాత్మక విధానాలను అవలంభించడం ద్వారా ఆర్థిక వ్యవస్థ సామర్థ్యాన్ని మెరుగుపరచడం కూడా చాలా ముఖ్యం అని ఆర్‌బీఐ గవర్నర్ పేర్కొన్నారు.

ఆర్థిక వ్యవస్థను షాక్‌లకు తట్టుకునేలా చేయాలి. ఆర్థిక సేవలను సమర్థవంతంగా అందించాలి. బాధ్యతాయుతమైన ఆవిష్కరణలను ప్రోత్సహించేలా చేయాలి. ఇవన్నీ విధాన నిర్ణేతలుగా మేము చేయాల్సిన అత్యంత ముఖ్యమైన పనులు అని మల్హోత్రా అన్నారు. ప్రస్తుతం దేశం ఆర్థిక వృద్ధి పటిష్టంగా ఉంది. ద్రవ్యోల్బణం కూడా నియంత్రణలో ఉంది. ఆర్థిక, ఆర్థికేతర సంస్థలు హెల్దీ బ్యాలెన్స్ షీట్లను మెయింటైన్ చేస్తున్నాయి. వివేకవంతమైన విధాన సంస్కరణలతో భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉంది అని ఆయన పునరుద్ఘాటించారు. ఏది ఏమైనప్పటికీ బాహ్య ప్రభావాల వల్ల స్వల్పకాలిక సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. కానీ వాటిని తట్టుకుని దేశ ఆర్థిక వ్యవస్థను రక్షించడానికి బలమైన రక్షణ కవచాలను నిర్మించడం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

**ఆర్‌బీఐ నివేదికలో ఏముంది?**

ప్రపంచవ్యాప్తంగా అనేక రాజకీయ అనిశ్చితులు, సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ, భారత ఆర్థిక వ్యవస్థ తన పటిష్టమైన వృద్ధిని కొనసాగించే అవకాశం ఉందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తెలిపింది. బలమైన దేశీయ డిమాండ్‌కు తోడు, ద్రవ్యోల్బణం అదుపులో ఉండడం, సమర్థవంతమైన స్థూల ఆర్థిక విధానాలే ఇందుకు కారణమని పేర్కొంది.

ప్రస్తుతం దేశంలోని షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు అత్యంత పటిష్టంగా ఉన్నాయని ఆర్‌బీఐ తన నివేదికలో పేర్కొంది. మెరుగైన ఆస్తుల నాణ్యత, తగినంత మూలధన నిల్వలు, లాభదాయకతతో బ్యాంకుల ఆర్థిక స్థితులు ఆశాజనంగా ఉన్నాయని తెలిపింది. బలమైన బ్యాలెన్స్ షీట్లు, సరళమైన ఆర్థిక పరిస్థితులకు తోడు, మార్కెట్‌లో అస్థిరత తక్కువగా ఉండడం వల్ల దేశీయ ఆర్థిక వ్యవస్థ సవాళ్లను తట్టుకొని నిలబడగలుగుతోందని స్పష్టం చేసింది.

**మ్యాక్రో స్ట్రెస్ టెస్ట్‌లో పాస్**

తీవ్రమైన ప్రతికూల పరిస్థితుల్లోనూ బ్యాంకులు నష్టాలను తట్టుకుని, నిర్దేశిత కనీస మూలధనాన్ని కొనసాగించగలవని, మ్యాక్రో స్ట్రెస్ టెస్ట్‌లో తేలిందని ఆర్‌బీఐ రిపోర్ట్ తేల్చి చెప్పింది. మ్యూచువల్ ఫండ్స్, క్లియరింగ్ కార్పొరేషన్‌లు కూడా పటిష్టంగా ఉన్నాయని నివేదిక స్పష్టం చేసింది. ఇక నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు () మెరుగైన లాభదాయకతతో బలంగా ఉన్నాయని వెల్లడించింది. బీమారంగం కూడా అవసరమైన సాల్వెన్సీ రేషియో కలిగి, స్థిరంగా ఉన్నాయంది. అయితే ప్రపంచవ్యాప్తంగా ఉన్న రాజకీయ ఉద్రిక్తతులు, అంతర్జాతీయ వాణిజ్యపరమైన అనిశ్చితుల వల్ల స్వల్పకాలిక ముప్పులు పొంచి ఉన్నాయని ఆర్‌బీఐ హెచ్చరించింది.

కీలక వడ్డీ రేట్లు తగ్గింపు : ఆర్‌బీఐ డిసెంబర్ 5వ తేదీన కీలక వడ్డీ రేట్లను తగ్గిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. దేశీయ ఆర్థిక వ్యవస్థకు ఉద్దీపననిచ్చేందుకు రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు () తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. రికార్డు స్థాయి కనిష్ఠ ద్రవ్యోల్బణం, రూపాయి క్షీణత నేపథ్యంలో రిజర్వ్ కీలక నిర్ణయం తీసుకుంది. తగ్గించిన రెపోరేటు తక్షణమే అమలులోకి వచ్చింది. తాజా తగ్గింపుతో రెపో రేటు 5.25 శాతానికి చేరింది.

# ఆకారాలు వేరైనా అన్ని నాణేలు చెల్లుతాయ్

### ఆర్బీఐ పేరుతో సైబర్ నేరగాళ్ల వల-లఘు చిత్రాన్ని విడుదల చేసిన రిజర్వు బ్యాంక్ -సైబర్ నేరగాళ్లతో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక- ఎవరికీ ఏవిధమైన ఓటీపీ, పాస్‌వర్డ్ వంటివి చెప్పవద్దని ఆర్‌బీఐ సూచన




ప్రజల్లో పలు నాణేలు చెల్లవన్న అపోహ బలంగా ప్రబలింది. ఈ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు ఆర్‌బీఐ గత కొన్ని సంవత్సరాలుగా విశ్వప్రయత్నాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో పలు నాణేల వినియోగంపై బ్యాంకర్లు, రిటెయిలర్లతో ఆర్‌బీఐ పలు సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే.ప్రస్తుతం మార్కెట్‌లో పలు రకాల డిజైన్లలో రూ.5, రూ.10, రూ.20 ఇలా అనేక నాణేలు చెలామణీలో ఉన్నాయి. అయితే కొందరు వ్యాపారులకు సరైన అవగాహన లేక కొనుగోలుదారుల నుంచి కొన్నింటిని తీసుకోకుండా తిరస్కరిస్తున్నారు. దీనిపై పూర్తిగా అవగాహన కలిగించడానికి నేరుగా రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) రంగంలోకి దిగింది.

**లఘుచిత్రాల ప్రసారం ద్వారా ప్రచారం :** రూ.1, రూ.2, రూ.5, రూ.10, రూ.20 ఇలా ఆయా నాణేలన్నీ చెల్లుబాటు అవుతాయని చెబుతూ ఓ లఘు చిత్రాన్ని విడుదల చేసింది. దీనిలో పలువురు ఆయా వస్తువులు కొనుగోలు చేసి వ్యాపారికి నాణేలు ఇస్తే అవి చెల్లవని అంటారు. ఇలాంటి పుకార్లు నమ్మవద్దని కార్టూన్ల ద్వారా చెబుతూ లఘుచిత్రాన్ని ముగించారు. దీనిని ఆయా బ్యాంకు ఖాతాదారుల వాట్సాప్‌కు ఆర్‌బీఐ పేరుతో సందేశాలు పంపుతున్నారు.

ఇవీ ఆర్‌బీఐ సూచనలు : సైబర్ నేరగాళ్లతో జాగ్రత్తగా ఉండాలని, ఎవరికీ ఏవిధమైన ఓటీపీ, పాస్‌వర్డ్ వంటివి చెప్పవద్దని ఆర్‌బీఐ సూచిస్తోంది. జనవరి 3వ తేదీ నుంచి చెక్కులు క్లియరెన్స్ మరింత వేగవంతం చేసి కొన్ని గంటల్లోనే ఖాతాలో జమచేసే సౌకర్యం అందుబాటులోకి తెస్తున్నారు. చెక్ బౌన్స్ నివారించడానికి ఖాతాలో తగినంత బ్యాలెన్స్ ఉంచాలని చెబుతున్నారు. పదేళ్లకు పైబడి బ్యాంకు ఖాతా వినియోగించకుండా వదిలేసినా, అందులోని సొమ్ము పొందడానికి కూడా వెసులుబాటు కల్పించారు. పాత ఖాతా ఉన్న సదరు బ్యాంకుకు ఖాతాదారుడే వెళ్లి కేవైసీ ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలి. ఖాతాదారుడు మృతి చెంది వారి కుటుంబ సభ్యులు పొందొచ్చు.

**మూడు సంవత్సరాలు జైలు శిక్ష :** ప్రభుత్వం ఆమోదించిన నాణేలను తిరస్కరించడం నేరం అవుతుందని స్పష్టం చేసింది. తిరస్కరించడమే గాకుండా అవి చెల్లవంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేసినా శిక్ష ఖాయమని చెప్తోంది. 10, 20 రూపాయల నాణేలు చెలామణీలో ఉన్నాయని వాటిని తిరస్కరిస్తే ఫిర్యాదు చేయాలని సూచిస్తోంది. ఎవరైనా నిరాకరిస్తే ఐపీసీ సెక్షన్ 124 ప్రకారం ఫిర్యాదు చేయాలని, విచారణలో ఆ విషయం రుజువైతే మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష ఉంటుందని ఆర్‌బీఐ స్పష్టం చేసింది.సాధారణంగా రిజర్వ్ బ్యాంక్ జారీచేసే డబ్బులకు మార్కెట్‌లో ఎలాంటి అడ్డంకులు ఉండవు. కానీ నాణేల విషయంలో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. కొన్న నాణేలు చెల్లవనే అపోహ ప్రజల్లో చాలా బలంగా ఏర్పడుతుంది. వాస్తవానికి ఇది ఎలా మొదలైందో తెలియదుగానీ, కొన్ని నాణేలు చెల్లవనే వాదన జనాల్లో బలంగా నాటుకుపోయింది. ఈ క్రమంలో కొందరు వ్యాపారవేత్తలు సహా కొందరు క్రయ విక్రయాల్లో నాణేలను తీసుకోకుండా ఈ వదంతులకు మరింత బలం చేకూర్చుతున్నారు.పది రూపాయల కాయిన్‌పై ఉన్న వదంతులను తిప్పికొట్టేందుకు భారతీయ రిజర్వ్ బ్యాంకు కొన్నేళ్లుగా ఎన్నో ప్రయత్నాలు చేస్తుంది. ఎలాంటి ఆకృతిలో ఉన్నప్పటికీ అధికారిక నాణేలు చెల్లుతాయని గతంలోనే ఆర్‌బీఐ స్పష్టం చేసిన విషయం విదితమే. అందువల్ల పది రూపాయల కాయిన్‌ను నిరాకరించవద్దని స్పష్టమైన ఆదేశాలు సైతం జారీ చేసింది. ఈ కాయిన్‌లను నిరాకరిస్తే చట్టప్రకారం, శిక్షార్హులని కూడా ఇప్పటికే పలుమార్లు హెచ్చరించిన విషయం తెలిసిందే.

## ప్రపంచ ఆర్థిక శక్తిగా భారత్.. జపాన్‌ను అధిగమించి 4వ స్థానం కైవసం

భారత ఆర్థిక వ్యవస్థ అద్భుతమైన పురోగతిని సాధిస్తూ.. వేగంగా ముందుకు దూసుకుపోతుంది. ఈ క్రమంలో 4.18 ట్రిలియన్ డాలర్ల జీడీపీ తో జపాన్‌ను అధిగమించి ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. దశాబ్దం క్రితం పదో స్థానంలో ఉన్న భారత్, నేడు ప్రపంచ వేదికపై అగ్రరాజ్యాలైన అమెరికా, చైనా, జర్మనీల తర్వాతి స్థానంలో నిలిచింది. బలమైన దేశీయ డిమాండ్, స్థిరమైన ఆర్థిక సంస్కరణల వల్ల ఇది సాధ్యమైందని ప్రభుత్వ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో భారత్ 8.2 శాతం వృద్ధి రేటును నమోదు చేసి, ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది.

## ఏజీఆర్ బకాయిలపై వొడాఫోన్ ఐడియాకు కేంద్ర ప్రభుత్వ ఊరట




అప్పుల భారంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వొడాఫోన్ ఐడియా సంస్థకు కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. సర్దుబాటు చేసిన స్థూల ఆదాయాలకు సంబంధించిన భారీ బకాయిలను తాత్కాలికంగా నిలిపివేయడానికి ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో సంస్థపై తక్షణ ఆర్థిక ఒత్తిడి తగ్గనుంది. ఎన్నేళ్లుగా ప్రభుత్వ సహాయాన్ని ఆశిస్తున్న సంస్థకు ఇది పెద్ద ఊరటగా మారింది. నిలిపివేసిన బకాయిలను దీర్ఘకాలంలో చెల్లించే వెసులుబాటు కల్పించారు. ఈ మొత్తంపై మారటోరియం కాలానికి వడ్డీ కూడా చెల్లించాల్సిన అవసరం లేకుండా నిర్ణయం తీసుకున్నారు. అంతేకాకుండా నిలుపుదల చేసిన బకాయిలను పునఃమదింపు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు ప్రత్యేక కమిటీ తుది నిర్ణయం తీసుకోనుంది.

అయితే కొన్ని ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన బకాయిలను మాత్రం యథాతథంగా నిర్ణీత కాలంలో చెల్లించాల్సి ఉంటుంది. వొడాఫోన్ ఐడియాలో ప్రభుత్వానికి పెద్ద వాటా ఉండటంతో పాటు కోట్లాది వినియోగదారులు ఈ సేవలను ఉపయోగిస్తున్నారు. టెలికాం రంగంలో పోటీ కొనసాగాలన్న ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

ఈ నిర్ణయంపై మదుపర్ల అంచనాలు భిన్నంగా ఉండటంతో షేర్ మార్కెట్‌లో ప్రభావం కనిపించింది. ముందుగా షేర్లు పెరిగినప్పటికీ నిర్ణయం వెలువడిన వెంటనే అమ్మకాల ఒత్తిడి పెరిగింది. ప్రభుత్వం మరింత రాయితీ ఇస్తుందని భావించిన మార్కెట్ వర్గాలు నిరాశకు గురయ్యాయి. దీంతో షేర్ ధరలు గణనీయంగా పడిపోయాయి.

## కంపెనీల వార్షిక రిటర్నుల దాఖలు గడువు పెంపు నిర్ణయం




గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కంపెనీల వార్షిక రిటర్నులు, ఆర్థిక నివేదికల సమర్పణ గడువును కేంద్ర ప్రభుత్వం పొడిగించింది. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో కంపెనీలకు అదనపు సమయం లభించింది. ఈ నిర్ణయం వ్యాపార వర్గాలకు ఊరటనిచ్చింది.

కొత్త ఉత్తర్వుల ప్రకారం కంపెనీలు తమ ఫైలింగ్ ప్రక్రియను నిర్దేశిత కొత్త తేదీ లోగా పూర్తి చేయాల్సి ఉంటుంది. వాస్తవానికి ఈ గడువు ప్రస్తుత నెల చివరితో ముగియాల్సి ఉండగా ఇప్పుడు పొడిగించారు. గడువు పెంపుతో చిన్న మరియు మధ్య తరహా సంస్థలకు మరింత ప్రయోజనం కలగనుంది.

ఫైలింగ్ వ్యవస్థలో కొనసాగుతున్న సాంకేతిక సమస్యలు ఈ నిర్ణయానికి ప్రధాన కారణంగా పేర్కొన్నారు. ఆన్లైన్ వ్యవస్థలో లోపాల వల్ల అనేక కంపెనీలు రిటర్నులు సమర్పించడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. ఈ సమస్యలను ప్రభుత్వం గమనించి స్పందించింది.

అలాగే వివిధ వాణిజ్య సంఘాలు, కార్పొరేట్ వర్గాల నుంచి వచ్చిన విజ్ఞప్తులను కూడా పరిగణనలోకి తీసుకున్నారు. అన్ని సంస్థలు సకాలంలో నిబంధనలను పాటించేందుకు అవకాశం కల్పించాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. మొత్తంగా ఈ గడువు పెంపు కంపెనీలకు అనుకూలంగా మారింది.

## పాన్ ఆధార్ లింక్ గడువును మరోసారి పొడిగిస్తారా..?

### పాన్-ఆధార్ లింక్ లేదంటే ట్రబుల్స్ తప్పవు..-గడువు ముగుస్తే.. వెయ్యి రూపాయలు అదనపు ఫైన్..-ఆర్థిక పరమైన లావాదేవీలపై ఎఫెక్ట్..



కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ప్రకారం ప్రతి ఒక్కరూ ఆధార్, పాన్ కార్డులను లింక్ చేయాలి. ఈ లింకింగ్ ప్రాసెస్ ఉచితంగా చేసుకోవడానికి ఇవాళే ఆఖరురోజు. ఈ గడువు దాటితే పాన్ కార్డ్, ఆధార్ కార్డు లింక్ చేయకుంటే ఇబ్బందులు తప్పవు. నిర్ణీత గడువులోగా లింక్ చేయకపోతే పాన్ కార్డ్ సేవల్లో అంతరాయం ఏర్పడటం గానీ, ఆర్థిక లావాదేవీల నిలుపుదల, ఇతర సమస్యలు ఎదురయ్యే ఛాన్స్ వుంది. అక్టోబర్ 1, 2024న లేదా ఆ తరువాత పాన్ కార్డులు పొందిన వారు డిసెంబర్ 31, 2025 లోపు తమ పాన్ కార్డును ఆధార్ కార్డుతో లింక్ చేసుకోవాలి. నిర్ణీత తేదీ కంటే ముందుగా పాన్ కార్డ్ తీసుకున్న వారికి లింక్ కోసం గడువును మే 31, 2024 వరకు మాత్రమే ఇచ్చింది ఆదాయపు పన్ను శాఖ. ఒకవేళ నిర్ణీత గడువులోగా ఆధార్-పాన్ కార్డు లింక్ చేయకపోవడం ఆర్థిక పరమైన లావాదేవీలు నిలిపివేయడం, ప్రభుత్వ పథకాలకు సంబంధించి యాక్సెస్ ఉండదు. అలాగే గడువు ముగిసిన తరువాత పాన్-ఆధార్ లింక్ చేయడానికి రూ. 1000 ఛార్జీ చేస్తారు. గడువులోగా లింక్ చేసుకోవడానికయితే ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు.నిర్ణీత గడువులోగా పాన్ కార్డ్-ఆధార్ కార్డు లింక్ చేయకపోతే.. ఆర్థిక లావాదేవీలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించి సమస్యలు ఎదుర్కనే అవకాశం ఉంది. ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేయడం కష్టమవుతుంది. రిఫండ్‌లు నిలిచిపోయే అవకాశం ఉంది. పన్ను చెల్లింపులకు సంబంధించి సమస్యలు ఉత్పన్నమవుతాయి. టీడీఎస్, టీసీఎస్ రేట్లు ఎక్కువగా పడే అవకాశం ఉంటుంది. అలాగే, పన్ను చెల్లింపుదారులు ఫామ్ 26ఏఎస్ కు యాక్సెస్‌ను కోల్పోయే అవకాశం ఉంది. టీడీఎస్, టీసీఎస్ సర్టిఫికెట్ పొందడంలో కష్టం.. బ్యాంకింగ్ పనులు, ఆర్థిక లావాదేవీలు కూడా ప్రభావితమవుతాయి.. అయితే, గతంలో పలు మార్లు.. పాన్ ఆధార్ లింక్ గడువునూ పొడిగిస్తూ వచ్చింది ప్రభుత్వం.. గతంలో వెయ్యి రూపాయల ఫైన్‌ను ప్రకటించినా.. ఆ తర్వాత దానిని కూడా వాయిదా వేసింది.. అయితే, గడువు ఇవాల్టితో ముగియనుండడంతో.. మరోసారి.. పాన్ ఆధార్ లింక్ గడువు పొడిగిస్తారా? అని ఇప్పటికీ ఈ ప్రాసెస్ చేయనివారు ఎదురుచూస్తూనే ఉన్నారు.. మరి, దీనిపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి..

## రూ.6 లక్షలకే 7-సీటర్ కారు!



ఇండియా ఆటోమొబైల్ మార్కెట్లో మధ్యతరగతి కుటుంబాల నాడిని పట్టుకోవడంలో మారుతి సుజుకి ఎర్టిగా ఇప్పటివరకు అగ్రస్థానంలో ఉంది. అయితే అదే ధరకు రెట్టింపు ఫీచర్లతో అంతకంటే తక్కువ ధరకే 7 మంది ప్రయాణించే వెసులుబాటు కల్పిస్తూ జపాన్ దిగ్గజం నిస్సాన్ సరికొత్త విప్లవానికి తెరలేపింది. అదే నిస్సాన్ గ్రావైట్ కేవలం రూ.5.75 లక్షల నుంచి రూ.6 లక్షల ప్రారంభ ధరతో వస్తున్న ఈ కారు గురించి పూర్తి వివరాలు తెలుసుకుందాం. ధరలో భారీ తేడా.. ఎర్టిగాకు గట్టి పోటీ ప్రస్తుతం మార్కెట్లో ఉన్న మారుతి ఎర్టిగా బేస్ వేరియంట్ ధర సుమారు రూ.8.80 లక్షల(ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది. కానీ నిస్సాన్ గ్రావైట్ దాదాపు రూ.3 లక్షల తక్కువ ధరకే లభించనుంది. ఇంత తక్కువ ధరలో 7-సీటర్ రావడం అనేది సామాన్య కుటుంబాలకు ఓ గొప్ప వరమనే చెప్పాలి. నెక్ట్స్ లెవెల్ ఫీచర్స్: జనవరిలో రాబోయే అదిరిపోయే కార్లు ఇవే! ఇంజన్, పనితీరు నిస్సాన్ గ్రావైట్ కారును రెనో ట్రైబర్ నిర్మించిన సిఎంఎఫ్ ఏ ప్లస్ ప్లాట్‌ఫారమ్‌పైనే తయారు చేశారు. ఇది కాంపాక్ట్ 7-సీటర్ అయినప్పటికీ.. లోపల స్థల విషయంలో ఎక్కడా తగ్గదు. ఇది 2026 జనవరిలో అధికారికంగా విడుదలై, మార్చి నాటికి కస్టమర్ల చేతికి వచ్చే అవకాశం ఉంది. ఈ కారులో 1.0 లీటర్, 3-సిలిండర్ పెట్రోల్ ఇంజన్‌ను అమర్చారు. ఇది 76 హెచ్‌పి శక్తిని, 95 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది.




# 2026లోనైనా మంచి పాలన అందించండి

● 2025లో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను గుర్తు చేసుకోండి ● ఎంఎన్ఆర్ఈజీఏ, ఎన్నికల రోల్స్ ప్రత్యేక సవరణలు కేవలం ఉదాహరణలే ● కోట్లాది పేదల జీవనాధారానికి దెబ్బతీసే అధికారం మీకెక్కడిది ● 60:40 నిధుల భాగస్వామ్యం పెట్టడం రాష్ట్రాలపై భారం ● కేంద్రంపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విమర్శనాస్త్రాలు



బెంగళూరు : కొత్త ఏడాది సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. 2025లో బీజేపీ పాలనలో దేశం అనేక సమస్యలను ఎదుర్కొందని ఆరోపించారు. నూతన సంవత్సరంలోనైనా ప్రజలకు మంచి పాలన అందించాలని కేంద్రానికి సూచించారు. బుధవారం బెంగళూరులో మీడియాతో మాట్లాడిన ఖర్గే, 2026లో అందరికీ మంచిగా ఉండాలి. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నాను. వచ్చే ఏడాదిలో ప్రభుత్వాలు నిజమైన మంచి పాలన అందించాలి అని అన్నారు. అయితే అదే సమయంలో 2025లో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను గుర్తు చేస్తూ బీజేపీపై విరుచుకుపడ్డారు.

నూతన సంవత్సర వేడుకల ముందు రోజు ఎక్స్ వేదికగా ఖర్గే సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. అందులో ఉపాధి హామీ, ఆర్థిక పరిస్థితి, నిరుద్యోగం, ఎన్నికల ప్రక్రియ, అంతర్జాతీయ వ్యవహారాలు సహా మొత్తం 14 అంశాలను ప్రస్తావిస్తూ కేంద్రాన్ని విమర్శించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ 2025లో ఉద్యమించిన రెండు ప్రధాన అంశాలు- ఎంఎన్ఆర్ఈజీఏ , ఎన్నికల రోల్స్ ప్రత్యేక సవరణ విషయాలను గుర్తు చేశారు. దేశంలో పేదల పని చేసే హక్కును, ప్రజల ఓటు హక్కును బీజేపీ ప్రభుత్వం లాక్కుంటోందని ఖర్గే ఆరోపించారు. ఎంఎన్ఆర్ఈజీఏను రద్దు చేసి కొత్త చట్టం తీసుకురావడం ద్వారా కోట్లాది పేదల జీవనాధారాన్ని దెబ్బతీశారని అన్నారు. అలాగే సరైన సన్నాహాలు లేకుండా, బూత్ లెవల్ అధికారులకు శిక్షణ ఇవ్వకుండా చేపట్టిన ఎలక్టోరల్ రోల్స్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ వల్ల లక్షలాది మందికి ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని విమర్శించారు.

రాష్ట్రాలపై భారం

ఇటీవల పార్లమెంట్‌లో ఆమోదం పొందిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ) చట్టం, 2025పై కూడా ఖర్గే అభ్యంతరం తెలిపారు. ఈ చట్టం ద్వారా ఉపాధి హామీ రోజులు 100 నుంచి 125కి పెంచినప్పటికీ, మహాత్మా గాంధీ పేరు తొలగించడం, కేంద్ర- రాష్ట్రాల మధ్య 60:40 నిధుల భాగస్వామ్యం పెట్టడం రాష్ట్రాలపై భారం పెంచుతుందని కాంగ్రెస్ వాదిస్తోంది.

1 శాతం ప్రజల వద్ద దేశ సంపదలో 40 శాతం

ఆర్థిక అంశాలపై కూడా ఖర్గే తీవ్రంగా స్పందించారు. రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే చరిత్రలో తొలిసారిగా 91 మార్కును తాకిందని గుర్తు చేశారు. రూపాయిని నిలబెట్టేందుకు ఆర్బీఐ 32 బిలియన్ డాలర్లు విక్రయించినా ప్రయోజనం లేకపోయిందని అన్నారు. దేశంలో ఆర్థిక అసమానతలు మరింత పెరిగాయని, టాప్ 1 శాతం ప్రజల వద్ద దేశ సంపదలో 40 శాతం కేంద్రీకృతమైందని పేర్కొన్నారు. యువ నిరుద్యోగం గరిష్ఠ స్థాయికి చేరిందని, పేపర్ లీక్ మాఫియా ఇంకా కొనసాగుతూనే ఉందని విమర్శించారు.

ప్రధాని మోదీ మౌనమెందుకు?

అంతర్జాతీయ అంశాలపై కూడా ప్రధాని మోదీపై ఖర్గే పరోక్షంగా వ్యంగ్యాస్త్రాలు వేశారు. భారత్- పాకిస్థాన్ ఉద్రిక్తతల సమయంలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వం చేశానని పలుమార్లు చెప్పారని, తాజాగా చైనా కూడా అలాంటి ప్రకటనలు చేస్తోందని గుర్తు చేశారు. ఈ విషయాలపై ప్రధాని మోదీ మౌనం పాటిస్తున్నారని విమర్శించారు.

మణిపూర్ పరిస్థితి, ద్రవ్యోల్బణం, జీఎస్టీ, దళితులు, గిరిజనులు, మైనారిటీలపై జరుగుతున్న దాడులు, ఢిల్లీతో పాటు ఉత్తర భారతంలో వాయు కాలుష్యం, పర్యావరణ నాశనం వంటి అంశాలను కూడా ఖర్గే తన ఎక్స్ పోస్టులో ప్రస్తావించారు. 2025లో కూడా బీజేపీ దోపిడీ, అవినీతి, చెడు పాలన దేశ ప్రజలపై భారంగా నిలిచాయిఅని వ్యాఖ్యానించారు.

స్పష్టమైన సంస్కరణల ఫలితం: బీజేపీ

అయితే ఖర్గే వ్యాఖ్యలకు బీజేపీ స్పందించింది. భారతీయ జనత పార్టీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి మాట్లాడుతూ, భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది.

ఇది నినాదాలతో కాదు, మోదీ ప్రభుత్వం చేపట్టిన స్పష్టమైన సంస్కరణల ఫలితం. కాంగ్రెస్ పాలనలో విధాన స్థబ్దత ఉంటే, మోదీ ప్రభుత్వం విధాన అమలుతో ఫలితాలు చూపింది అని ఖర్గే ఆరోపణలను తిప్పికొట్టారు.

## "భారత్ మా ఉగ్రస్థావరాలను నాశనం చేసింది"

### సిందూర్ దాడులను ఒప్పుకున్న లష్కరే తోయిబా..



న్యూఢిల్లీ : పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత, భారత్ "ఆపరేషన్ సిందూర్" పేరుతో పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులు, పాక్ సైన్యంపై విరుచుకుపడింది. పీఓకే, పాకిస్తాన్‌లోని ఇతర భాగాల్లోని లష్కరే తోయిబా, జైషే మహ్మద్ ఉగ్రవాద స్థావరాలు, వాటి ప్రధాన కార్యాలయాలపై వైమానిక దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో వందలాది మంది ఉగ్రవాదులు హతమయ్యారు. అయితే, భారత్ తమ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను నాశనం చేసిందని లష్కరేతోయిబా(ఎల్ఇటి) అగ్ర నాయకుడు అంగీకరించాడు. అయినప్పటికీ, భారత్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని బెదిరింపులకు పాల్పడ్డాడు.

లష్కరే చీఫ్ హాఫీజ్ సయీద్ సహాయకుడు, ఆ సంస్థ డిప్యూటీ చీఫ్, పహల్గామ్ దాడి సూత్రధారి అయిన సైఫుల్లా కసూరి భారత దాడులను ఒప్పుకున్నారు. పాక్‌లో జరిగిన ఒక బహిరంగ కార్యక్రమంలో కసూరీ ఈ వ్యాఖ్యలు చేశాడు. విద్వేషపూరిత ప్రసంగంలో.. "మేము మా కాశ్మీర్ మిషన్ నుంచి ఎప్పటికీ వెనక్కి తగ్గము" అంటూ వ్యాఖ్యలు చేశారు. కాశ్మీర్, అమృత్సర్, హోషియార్‌పూర్, గురుదాస్‌పూర్, జునాగఢ్, మునావదర్‌లోని కొన్ని ప్రాంతాలు, హైదరాబాద్ దక్కన్, బెంగాల్ వంటి పాకిస్తాన్ ప్రాంతాలను తీసుకున్నారని అన్నాడు.

# సొరంగంలో రెండు లోకో రైళ్లు ఢీ

● 88 మంది కార్మికులకు గాయాలు ● సొరంగంలో ఢీకొన్న కార్మికులను తీసుకెళ్తున్న రెండు లోకో రైళ్లు



న్యూఢిల్లీ : కార్మికులను తీసుకెళ్తున్న రెండు లోకో రైళ్లు సొరంగం లోపల ఢీకొన్న ఘటన ఉత్తరాఖండ్లోని చమోలీ జిల్లాలో జరిగింది. నిర్మాణంలో ఉన్న విష్ణుగఢ్- పిపాల్‌కోటి జలవిద్యుత్ ప్రాజెక్టు లోపల జరిగిన ఆ ప్రమాదంలో 88 మంది కార్మికులు గాయపడ్డారు. దీంతో సమాచారం అందుకున్న అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. స్థానిక ఆస్పత్రులకు తరలించి చికిత్స ఇప్పించారు.

అధికారులు సమచారం ప్రకారం, జిల్లాలోని పిపాల్‌కోటిలో విష్ణుగఢ్- పిపాల్‌కోటి జలవిద్యుత్ ప్రాజెక్టు జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోంది. అందులో టన్నెల్ బోరింగ్ మెషిన్ సైట్‌లో మంగళవారం రాత్రి షిఫ్ట్ మార్పు సమయంలో అనుకోని ఘటన జరిగింది. కార్మికులను తీసుకెళ్తున్న రెండు లోకో రైళ్లు సొరంగం లోపల ఢీకొనడంతో పెద్ద సంఖ్యలో కార్మికులు గాయపడ్డారు. ప్రమాదం జరిగినప్పుడు సొరంగంలో 109 మంది కార్మికులు ఉన్నారు. గాయపడిన కార్మికులు గోపేశ్వర్, పిపాల్‌కోటిలోని జిల్లా ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు.

ప్రమాదం తర్వాత ఘటనా స్థలంలో గందరగోళం నెలకొంది. ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, స్థానిక పరిపాలన సహాయంతో, గాయపడిన కార్మికులను అంబులెన్స్ ద్వారా గోపేశ్వర్‌లోని జిల్లా ఆసుపత్రికి తీసుకువచ్చారు, అక్కడ వారు చికిత్స పొందుతున్నారు. సమాచారం అందిన వెంటనే సహాయ, రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సొరంగం లోపల చిక్కుకున్న కార్మికులను రక్షించడానికి రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి.

మంచి చికిత్స అందించాలని వైద్యులకు ఆదేశంత

ఆ తర్వాత జిల్లా మేజిస్ట్రేట్ గౌరవ్ కుమార్, పోలీసు సూపరింటెండెంట్ సుర్జీత్ సింగ్ పన్వర్ గోపేశ్వర్ జిల్లా ఆసుపత్రికి చేరుకున్నారు. వారు గాయపడిన వారి పరిస్థితి గురించి ఆరా తీసి, సాధ్యమైనంత ఉత్తమమైన చికిత్స అందించాలని వైద్యులను ఆదేశించారు.

అందుకున్న సమాచారం ప్రకారం సుమారు 100 మందిలో 88 మంది గాయపడ్డారు. వీరిలో 70 మంది గాయపడిన కార్మికులు గోపేశ్వర్ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందారు. 66 మంది చికిత్స తర్వాత డిశ్చార్జ్ అయ్యారు. ఎముకలు విరిగిన నలుగురు కార్మికులు జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పిపాల్కోటిలోని వివేకానంద ఆసుపత్రిలో 18 మంది గాయపడ్డారు. చికిత్స తర్వాత వారు కూడా డిశ్చార్జ్ అయ్యారు. గాయపడిన వారి పరిస్థితి బాగానే ఉంది. 21 మంది పూర్తిగా సురక్షితంగా ఉన్నారు

-గౌరవ్ కుమార్, జిల్లా మేజిస్ట్రేట్, చమోలీ

షిఫ్ట్ మార్పు సమయంలో ప్రమాదం: చమోలీ ఎస్పీ

షిఫ్ట్ మార్పు సమయంలో రెండు లోకో రైళ్ల మధ్య ఢీకొనడం జరిగింది. మేం భద్రతా అధిపతి విశ్వనాథ్‌తో మాట్లాడాం. ఒక రైలు సొరంగం నుంచి 5 కిలోమీటర్లు బయటకు వచ్చిందని ఆయన మాకు తెలియజేశారు. బయటి నుంచి వస్తున్న రైలు దాదాపు 2.5 కిలోమీటర్లకు చేరుకుంది. అక్కడ ఢీకొన్నాయి. లోపలి నుంచి వస్తున్న రైలు ఖాళీగా ఉంది. ఆ రైలు బ్రేక్ సిస్టమ్‌లో పనిచేయకపోవడం వల్ల ఢీకొట్టింది. గాయపడిన కార్మికుల్లో ఎక్కువ మంది బిహార్, ఝార్ఖండ్, ఒడిశాకు చెందినవారు. పూర్తి వివరాలను అధికారుల నుంచి పొందుతున్నాం అని చమోలీ ఎస్పీ సుర్జీత్ సింగ్ పన్వర్ తెలిపారు.

ఉత్తరాఖండ్‌లోని చమోలి జిల్లాలోని అలకనంద నదిపై 444 మెగావాట్ల జలవిద్యుత్ ప్రాజెక్టు జరుగుతున్నట్లు సమాచారం. ఎప్పటిలాగే, మంగళవారం ప్రాజెక్ట్ సొరంగం లోపల పనులు జరుగుతున్నాయి. సొరంగం తవ్వడానికి బోరింగ్ యంత్రాలను ఉపయోగిస్తున్నారు. రాత్రి 9 గంటలకు, షిఫ్ట్ మార్పు సమయంలో, లోపలి నుంచి వస్తున్న ఖాళీ రైలు బయటి నుంచి కార్మికులను తీసుకెళ్తున్న లోకో రైలును ఢీకొట్టింది.

## జెలెన్‌స్కీని చంపేస్తాం : రష్యా వార్నింగ్!



ప్రపంచమంతా 2026 కొత్త సంవత్సరం వేడుకలకు సిద్ధమవుతుంటే.. రష్యా, ఉక్రెయిన్ సరిహద్దుల్లో మాత్రం మంటలు రేగుతున్నాయి. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ డ్రోన్లతో దాడికి ప్రయత్నించిందనే ఆరోపణల నేపథ్యంలో రష్యా మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత భద్రతా మండలి డిప్యూటీ ఛైర్మన్ దిమిత్రి మెద్వెదేవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోడిమిర్ జెలెన్స్కీని అంతం చేస్తామని ఆయన బహిరంగంగా హెచ్చరించారు. పుతిన్ నివాసంపై దాడి ప్రయత్నం? నోవ్‌గోరోడ్ ప్రాంతంలోని పుతిన్ అధికారిక నివాసంపై ఉక్రెయిన్ ఏకంగా 91 డ్రోన్లతో దాడికి తెగబడింది. రష్యా గగనతల రక్షణ వ్యవస్థ వాటన్నింటినీ కూల్చివేసినట్లు మాస్కో ప్రకటించింది. అయితే ఉక్రెయిన్ ఈ ఆరోపణలను పూర్తిగా ఖండించింది. ఇవి రష్యా సృష్టించిన అబద్ధాలు అని, చర్చలను అడ్డుకోవడానికే ఇలాంటి ప్రచారాలు చేస్తోందని జెలెన్స్కీ ప్రభుత్వం స్పష్టం చేసింది.

దిమిత్రి మెద్వెదేవ్ వార్నింగ్ ఈ ఘటనపై దిమిత్రి మెద్వెదేవ్ తీవ్రంగా స్పందించారు. ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా కలకలం రేపుతున్నాయి: జెలెన్స్కీకి మరణం దగ్గర పడిందని, ఆయనను ప్రాణాలతో విడిచిపెట్టబోమని మెద్వెదేవ్ హెచ్చరించారు. జెలెన్స్కీ తన జీవితాంతం ఒక ఎలుకలా దాక్కుని బతకాల్సి ఉంటుందని, శాంతి చర్చలను ఆయన అడ్డుకుంటున్నారని ఆరోపించారు. జెలెన్స్కీ అంతం తర్వాత ఆయనను సెయింట్ పీటర్స్‌బర్గ్ నగరంలో ఒక ప్రదర్శన వస్తువులా ఉంచుతామంటూ తీవ్ర పదజాలంతో దూషించారు. ట్రంప్ మధ్యవర్తిత్వంపై ప్రభావం? అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ యుద్ధాన్ని ఆపడానికి తీవ్రంగా కృషి చేస్తున్న తరుణంలో ఈ పరిణామాలు చోటుచేసుకోవడం గమనార్హం. డిసెంబర్ 28న జెలెన్స్కీ, ట్రంప్‌తో భేటీ అయిన కొద్ది రోజుల్లోనే ఈ డ్రోన్ దాడి ఆరోపణలు రావడం చర్చలను నీరుగార్చే అవకాశం ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్ కూడా ఈ ఘటన నేపథ్యంలో తమ చర్చల వైఖరిని పునఃసమీక్షిస్తామని హెచ్చరించారు.

2025 సంవత్సరం యుద్ధం ముగుస్తుందనే ఆశలతో ప్రారంభమైనప్పటికీ, చివరకు రక్తం మరిగే హెచ్చరికలతో ముగిసింది. 2026లో యుద్ధం మరింత తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉందని, ముఖ్యంగా రష్యా ప్రతీకార దాడులకు దిగితే అది మూడో ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందేమోనని ప్రపంచ దేశాలు ఆందోళన చెందుతున్నాయి. శాంతి చర్చలు ఓ వైపు.. చంపేస్తామనే హెచ్చరికలు మరోవైపు ఉండటంతో ఉక్రెయిన్ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది.

# పుతిన్ నివాసంపై దాడికి ఉక్రెయిన్ యత్నం

### గగనతలంలోనే పేల్చేసిన రష్యా



మాస్కో : రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్కు చెందిన వాల్దాయ్లోని నివాసంపై, ఉక్రెయిన్ దాదాపు 91 డ్రోన్లతో దాడి చేయడానికి ప్రయత్నించిందని ఆ దేశ రక్షణ మంత్రిత్వ శాఖ అధికారికంగా ప్రకటించింది. అంతేకాదు దీనికి సంబంధించిన ఓ వీడియోను బుధవారం రష్యా విడుదల చేసింది. అందులో రష్యా కూల్చేసిన ఉక్రెయిన్ డ్రోన్ దృశ్యాలు ఉన్నాయి. ఈ పరిణామం 2026లో ప్రారంభం కావాల్సిన శాంతి చర్చలపై నీలినీడలు కమ్ముకునేలా చేసింది. మరోవైపు ఉక్రెయిన్ దాడితో రష్యా తన అణ్వాయుధ సామర్థ్యం కలిగిన ఒరేష్నిక్ క్షిపణులను ఇప్పటికే బెలారస్లో మోహరించింది. దీనితో రష్యా, ఉక్రెయిన్ల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగే ప్రమాదం కనిపిస్తోంది.

ఖండించిన ఉక్రెయిన్

అయితే ఇంతకు ముందు, రష్యా ఆరోపణలను ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ఖండించారు. శాంతి చర్చలను దెబ్బతీయడానికే రష్యా ఇలాంటి కల్పిత కథలను సృష్టిస్తోందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జోక్యం చేసుకున్నారు. దాడి ప్రయత్నం గురించి పుతిన్తో స్వయంగా మాట్లాడారు. ఇది అత్యంత సున్నితమైన సమయం అని వ్యాఖ్యానించారు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, గత ఆదివారం రాత్రి ఫ్లోరిడా వేదికగా ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భేటీ అయ్యారు. రష్యా - ఉక్రెయిన్ 20 పాయింట్ల శాంతి ఒప్పందంపై వారు చర్చించారు. ఆ తర్వాత కొద్దిగంటల్లోనే (ఆదివారం అర్ధరాత్రి - సోమవారం తెల్లవారుజామున) రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు చెందిన ఓ నివాసంపై ఉక్రెయిన్ డ్రోన్ల దాడి జరిగింది.

ఉక్రెయిన్ను వదిలేదు లేదు- రష్యా డెడ్లీ వార్నింగ్

ఏదమైనా ఒకవేళ నిజంగానే పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ డ్రోన్లతో దాడి చేసి ఉంటే, రష్యా - ఉక్రెయిన్ యుద్ధం రాబోయే రోజుల్లో తీవ్రరూపు దాల్చే అవకాశాలు ఉంటాయి. దీనివల్ల రష్యా - ఉక్రెయిన్ శాంతి ఒప్పందానికి అమెరికా చేస్తున్న కసరత్తుకు భంగం కలుగుతుంది. డ్రోన్ల దాడి జరగడానికి కొన్ని గంటల ముందే పుతిన్ కీలక ప్రకటన చేశారు. ఉక్రెయిన్‌లో తాము ఆక్రమించుకున్న భూభాగాలను వదిలేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఉక్రెయిన్‌లోని జపోరిజియా ప్రాంతంపై పూర్తి పట్టును సాధించాలని రష్యా సాయుధ బలగాలను పుతిన్ ఆదేశించారు. తమ భూభాగాలను రష్యా వదిలితేనే, శాంతి ఒప్పందంపై చర్చిస్తామని ఉక్రెయిన్ వాదిస్తోంది. ఈనేపథ్యంలో తదుపరిగా ఏం జరుగుతుంది అనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

ఖండించిన యూఏఈ

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ దాడికి యత్నించడాన్ని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ఖండించింది. దీనివల్ల ప్రపంచ భద్రత, సుస్థిరతకు విఘాతం కలుగుతుందని తెలిపింది. ఈ విషయంలో రష్యా దేశం, రష్యా ప్రజలకు యూఏఈ విదేశాంగ శాఖ సంఘీభావాన్ని ప్రకటించింది. ప్రపంచ భద్రత, సుస్థిరతకు భంగం కలిగించేలా ఉండే ఏ హింసాత్మక చర్యనైనా తమ దేశం వ్యతిరేకించి తీరుతుందని తేల్చి చెప్పింది.

మోదీ ఆందోళన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ దళాలు డ్రోన్ దాడి చేశాయన్న వార్తలపై ప్రధాని నరేంద్రమోదీ తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు. శాంతి ప్రయత్నాలను దెబ్బతీసే ఇలాంటి చర్యలను నివారించాలని అన్ని పక్షాలకు ప్రధాని ఎక్స్ వేదికగా విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం జరుగుతున్న దౌత్య ప్రయత్నాలు శత్రుత్వాలను అంతం చేయడానికి, శాంతిని సాధించడానికి అత్యంత ఆచరణీయ మార్గాన్ని అందిస్తున్నాయని మోదీ గుర్తుచేశారు. ఈ శాంతి ప్రయత్నాలపైనే దృష్టి పెట్టాలని సంబంధిత వర్గాలకు మోదీ హితవు పలికారు. పుతిన్ నివాసంపై దాడిని ఖండిస్తున్నట్లు పాకిస్థాన్ ప్రకటించింది. ముఖ్యంగా శాంతి ప్రయత్నాలు జరుగుతున్న సమయంలో జరిగిన ఈ దాడి శాంతి, భద్రతలకు తీవ్ర బెదిరింపులు అని పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్ అన్నారు. రష్యా ప్రభుత్వం, ప్రజలకు సంఘీభావం తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

## ఖలీదా జియా అంత్యక్రియలు

### ఢాకా వెళ్లి సంతాపం తెలిపిన జైశంకర్

న్యూఢిల్లీ : బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ అధినేత్రి ఖలీదా జియా అంత్యక్రియలకు భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ హాజరయ్యారు. ఖలీదా జియా మృతిపట్ల భారతదేశ ప్రజలు, కేంద్ర ప్రభుత్వం తరపున సంతాపాన్ని తెలిపారు. విషయాన్ని భారతదేశంలోని బంగ్లాదేశ్ హై కమిషనర్ రియాజ్ హమీదుల్లా బుధవారం ఎక్స్ ద్వారా వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రత్యేకంగా పంపిన సంతాప సందేశాన్ని ఖలీదా జియా కుమారుడు రెహమాన్కు జైశంకర్ అందజేశారు. ఇరుదేశాల సంబంధాల బలోపేతానికి జియా విలువలు, సూచనలు మార్గనిర్దేశం చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈమేరకు ఎక్స్లో జైశంకర్ పోస్ట్ చేశారు. ఉదయం ప్రత్యేక విమానంలో బంగ్లాకు చేరిన జైశంకర్కు, అక్కడి భారత హై కమిషనర్ స్వాగతం పలికారు.

జియాకు తుది వీడ్కోలు పలికేందుకు భారీగా వచ్చిన అభిమానులు

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని ఖలీదా జియా అంత్యక్రియలు ఢాకాలోని జతియా సంసద్ భవన్లోని సౌత్ ప్లాజాలో జరిగాయి. బైతుల్ ముఖరం నేషన్ మసీదుకు చెందిన మత పెద్దలు చివరి సారిగా నమాజ్ ఇ జనజా నిర్వహించిన అనంతరం పూర్తిచేశారు. అంతకుముందు ఫిరోజాలోని ఆమె నివాసానికి జియా భౌతికకాయం చేరుకోగా, బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రధాని మహ్మద్ యూనస్ వచ్చి శ్రద్ధాంజలి ఘటించారు. జియాకు తుది వీడ్కోలు పలికేందుకు అభిమానలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఢాకాతో పాటు పెనీ, బ్రహ్మంబరియా, మైమెన్సింగ్, కుమిల్లా, గాజిపుర్, మున్షిగంజ్, నారాయణ్గంజ్ జిల్లాల నుంచి బీఎన్పీ కార్యకర్తల సహా అభిమానులు హాజరయ్యారు.

జియా మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర విచారం

అంతకుముందు బంగ్లాదేశ్ మాజీ ప్రధాని ఖలీదా జియా మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆమె కుటుంబానికి, బంగ్లాదేశ్ ప్రజలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# రైలు ప్రయాణికులకు బంపర్ ఆఫర్

● అన్‌రిజర్వుడు టికెట్లపై 3% డిస్కౌంట్! ● డిజిటల్ పేమెంట్ ద్వారా టికెట్లు బుకింగ్‌పై 3 శాతం డిస్కౌంట్



న్యూఢిల్లీ : రైల్‌వన్ యాప్ ద్వారా టికెట్లు కొనుగోలు చేస్తున్న వారికి రైల్వేశాఖ బంపర్ ఆఫర్ ప్రకటించింది. డిజిటల్ పేమెంట్ మోడల్‌లో రైల్‌వన్ యాప్ ద్వారా అన్‌రిజర్వుడు టికెట్లను కొనుగోలు చేస్తే 3శాతం డిస్కౌంట్ అందించనున్నట్లు తెలిపింది. ఈ ఆఫర్ 2026 జనవరి 14 నుంచి జులై 14 వరకు అందుబాటులో ఉంటుందని పేర్కొంది.

అయితే ఈ ఆఫర్‌కు అనుగుణంగా సాఫ్ట్‌వేర్ వ్యవస్థలో మార్పులు చేయాలని సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్-కు రైల్వే శాఖ సూచించింది. ఈ నిర్ణయంపై మే నెలలో ప్రయాణికుల నుంచి అభిప్రాయాలు సేకరించనున్నట్లు తెలిపింది. ప్రస్తుతం రైల్‌వన్ యాప్‌లో ఆర్-వాలెట్ ద్వారా టికెట్ కొనుగోళ్లపై వస్తున్న క్యాష్‌బ్యాక్ యథాతథంగా కొనసాగుతుందని స్పష్టం చేసింది. ఇతర వేదికలపై కొనుగోలు చేసే అన్‌రిజర్వుడు టికెట్‌లకు ఈ ఆఫర్ వర్తించదని వెల్లడించింది. డిజిటల్ టికెట్ల కొనుగోళ్లను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు రైల్వే శాఖ తెలిపింది. రైలు టికెట్, ప్లాట్‌ఫామ్ టికెట్, ట్రైన్‌లైవ్ ట్రాకింగ్, జర్నీలో ఫుడ్ బుకింగ్ ఇవన్నీ ఒక్క చోట అందించే ఉద్దేశంతో భారతీయ రైల్వే రైల్‌వన్ యాప్‌ను తీసుకొచ్చింది.

డిస్కౌంట్: రైల్‌వన్ యాప్ ద్వారా అన్‌రిజర్వుడ్ టికెట్లు, ప్లాట్‌ఫామ్ టిక్కెట్లను ఏ డిజిటల్ పేమెంట్ విధానం (యూపీఐ, డెబిట్/క్రెడిట్ కార్డులు, నెట్ బ్యాంకింగ్) ద్వారా కొనుగోలు చేసినా ఈ 3 శాతం డిస్కౌంట్ లభిస్తుంది.

ఆఫర్ గడువు: ఈ స్పెషల్ ఆఫర్ 2026 జనవరి 14 నుండి జూలై 14 వరకు (ఆరు నెలలు) మాత్రమే అందుబాటులో ఉంటుంది.

ఆర్-వాలెట్: ప్రస్తుతం ఆర్-వాలెట్ ద్వారా చెల్లింపులు చేసేవారికి లభిస్తున్న 3 శాతం క్యాష్‌బ్యాక్ యథాతథంగా కొనసాగుతుంది. కొత్తగా ఇతర డిజిటల్ పేమెంట్లకు కూడా ఈ డిస్కౌంట్ వర్తించేలా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేయాలని సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ను రైల్వే శాఖ ఆదేశించింది.

రైల్‌వన్ యాప్ స్పెషాలిటీ!

భారతీయ రైల్వే ప్రయాణికుల కోసం ఒకే వేదికపై అన్ని సేవలను అందించే ఉద్దేశంతో ఈ సూపర్ యాప్‌ను రూపొందించింది. ఇది వరకు రిజర్వేషన్ కోసం ఐఆర్‌టిసి జనరల్ టిక్కెట్ల కోసం యుటిఎస్ , రైలు సమాచారం కోసం ఎన్‌టిఈఎస్ ఇలా రకరకాల యాప్‌లు వాడాల్సి వచ్చేది. ఇప్పుడు వాటన్నింటినీ కలిపి రైల్‌వన్ పేరుతో అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ యాప్ ద్వారా టిక్కెట్లు బుక్ చేయడంతో పాటు లైవ్ ట్రైన్ స్టేటస్, ప్లాట్‌ఫామ్ వివరాలు, ఆహార ఆర్డర్లు కూడా చేసుకోవచ్చు. రైల్వే స్టేషన్లలో రద్దీని తగ్గించడానికి, సామాన్యులను డిజిటల్ బాట పట్టించడానికి ఈ నిర్ణయం దోహదపడుతుంది. ప్రయాణికులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తక్కువ ధరతో సులభంగా తమ ప్రయాణాన్ని సాగించవచ్చు.

పండగకు ఊరెళ్లాలా? గ్రూప్ బుకింగ్ చేసుకోండిలా!

కుటుంబ సభ్యులతో కలిసి బృందంగా వెళ్లే వారి కోసం గ్రూప్ బుకింగ్ సౌకర్యం అందుబాటులో ఉంది. ముఖ్యంగా సంక్రాంతి లాంటి పండుగలకు ఊరు వెళ్తుంటాం. శుభకార్యాలు, ఆఫీస్ ట్రిప్పులు, విహార యాత్రలు, పుణ్య క్షేత్రాల సందర్శనలు చేస్తుంటాం. ఇలాంటి వాటికి గ్రూప్ బుకింగ్ ఎంతో సౌలభ్యంగా ఉంటుంది.

బుకింగ్ ప్రక్రియ: అయితే ఈ సౌకర్యం ఉన్నట్లు ఇప్పటికి చాలా మందికి తెలియదు. రైల్వే గ్రూప్ బుకింగ్‌లను ఐఆర్‌సీటీసీ ఆన్‌లైన్ లేదా రైల్వే స్టేషన్లలోని రైల్వే రిజర్వేషన్ బుకింగ్ కౌంటర్ల ద్వారా చేసుకోవచ్చు. ఎక్కువ మంది వెళ్లే ప్రయాణికులు ఒకేసారి గ్రూప్ టిక్కెట్లను బుక్ చేసుకునే సదుపాయం ఉంటుంది. ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్‌కు వెళ్లి లాగిన్ అవ్వాలి. ఒక్కో ఫారంలో దాదాపు 6 మంది ప్రయాణికులు వరుస క్రమంలో బుకింగ్ చేసుకోవచ్చు.

ఇందుకోసం ముందుగా వెబ్‌సైట్‌లో లాగిన్ అయి యూజర్ నేమ్, పాస్ వర్డ్ నమోదు చేయాలి. అనంతరం ప్రయాణించాల్సిన రైలు, తేదీ, కోచ్ వివరాలు వంటి అవసరమైన సమాచారాన్ని నమోదు చేయాలి. అన్ని వివరాలను సరి చూసుకున్న తర్వాతే టికెట్లను బుక్ చేసుకోవచ్చు. అన్ని రైల్వే స్టేషన్లలోని రైల్వే రిజర్వేషన్ బుకింగ్ కౌంటర్ల వద్ద సైతం ఈ సేవలు అందుబాటులో ఉంటాయి. దీనికితోడు రైల్వే రిజర్వేషన్ కౌంటర్ ద్వారా చేసుకోవాలంటే ముందుగా రిజర్వేషన్ సూపర్ వైజర్‌ను కలిసి ప్రత్యేక ఫార్మెట్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉంది.

అందుకుగాను ప్రయాణికుడి ఆధార్ కార్డును జత చేయాలి. కౌంటర్ల ద్వారా 100 మంది వరకు స్లీపర్ తరగతిలో, ఏసీలో అయితే 30 మంది వరకూ బుక్ చేసుకోవచ్చు. అంత కన్నా ఎక్కువ మంది ప్రయాణికులు ఉంటే డివిజనల్ కమర్షియల్ మేనేజర్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అన్ని రైళ్లల్లో టికెట్ల లభ్యతను బట్టి గ్రూప్ టికెట్ బుకింగ్ను చేస్తారు.

# సరిగ్గా ఆరేళ్ల క్రితం కోవిడ్-19 ఎంట్రీ..

● చైనా వూహాన్ నగరంలో మొదటగా కేసులు.. ● 2020 మార్చి నాటికి ప్రపంచంలో చాలా దేశాల్లో లాక్‌డౌన్..

న్యూఢిల్లీ: ఆరేళ్ల క్రితం ఇదే రోజు అంటే, డిసెంబర్ 31, 2019 ప్రపంచమంతా "న్యూ ఇయర్" వేడుకలకు సిద్ధమవుతోంది. ప్రజలంతా కొత్త ఏడాదిని స్వాగతించేందుకు ఎదురుచూస్తున్నారు. కానీ అదే సమయంలో ఒక మహమ్మారి పురుడుపోసుకుంది. అదే "కోవిడ్-19". మానవ చరిత్రలో ఆధునిక కాలంలో మనిషి ఎప్పుడూ చూడని ప్రళయాన్ని సృష్టించింది. ప్రజలందర్ని కేవలం ఇళ్లకే పరిమితం చేసింది. "లాక్‌డౌన్"తో జనజీవితం అస్తవ్యస్తమైంది. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది కరోనా మహమ్మారికి బలయ్యారు.

కరోనాకు కేంద్రంగా వూహాన్: ఈ మొత్తం కరోనాకు చైనాలోని వూహాన్ నగరం కేంద్రంగా మారింది. చైనాలోని ఆరోగ్య నిపుణులు కొత్తగా నమోదైన కేసును మొదటగా "న్యూమోనియా"గా భావించారు. కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతుండటం, లక్షణాల తీవ్రంగా ఉండటంతో అత్యవసర హెచ్చరిక జారీ చేశారు. ఇది నెమ్మదిగా చైనా నుంచి ప్రపంచంలోని మిగతా దేశాలకు వ్యాప్తించింది. పలు దేశాల ఆర్థిక వ్యవస్థల్ని, ఆరోగ్య వ్యవస్థల్ని చిన్నాభిన్నం చేసింది. వూహాన్‌లోని ఫిష్ మార్కెట్‌లో మొదటగా ఈ కోవిడ్-19 కేసుల్ని గుర్తించారు. ఇది మహాసముద్రాలు దాటి యూరప్, అమెరికా, ఆఫ్రికా, ఆసియాలోని ఇతర దేశాలకు చేరింది. 21వ శతాబ్దపు అత్యంత వినాశకరమైన మహమ్మారిగా మారింది. మార్చి 2020 నాటికి, వేగంగా వ్యాప్తి చెందుతున్న వైరస్‌ను అరికట్టడానికి దేశాలు తమ సరిహద్దుల్ని మూసేశాయి. నగరాలను స్మశానాలను తలపించేలా "లాక్‌డౌన్" పరిస్థితిలోకి వెళ్లాయి. అధికారికంగా కోవిడ్-19 వల్ల ప్రపంచ వ్యాప్తంగా 7 మిలియన్ల మంది ప్రాణాలు వదిలారు. మహా మాంద్యంత తర్వాత ఎప్పుడూ చూడని విధంగా పలు దేశాలు ఆర్థిక వ్యవస్థలు కుచించుకుపోయాయి.

భారత్‌లో లాక్‌డౌన్:

కోవిడ్-19ను అరికట్టడానికి భారత్ మార్చి 2020లో దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ విధించింది.

ముందుగానే వినాశనాన్ని గుర్తించిన కేంద్రం..

ఆస్పత్రులు, పరీక్షలు, ఆక్సిజన్ సరఫరా సప్లై చైన్‌ను బలోపేతం చేయడానికి సమయాన్ని సంపాదించుకుంది. కానీ, కోవిడ్-19 డెల్టా వేరియంట్ వారాల్లోనే లక్షలాది మందిని చంపింది. అయినప్పటికీ, భారత్ ఒక ఏడాది లోపే వ్యాక్సిన్‌ను తయారు చేసుకోగలిగింది.

భారత్ బయోటెక్ కోవాక్సిన్, సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా కోవిషీల్డ్‌ను భారీగా ఉత్పత్తి చేసింది. లక్షలాది మంది మరణాలను అడ్డుకునేందుకు సహాయపడ్డాయి. భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద టీకా కార్యక్రమాన్ని నిర్వహించింది.




ఆరేళ్ల క్రితం వూహాన్ నుంచి వచ్చిన ఈ కరోనా వైరస్, ప్రపంచ దేశాలకు ఆరోగ్య అత్యవసర స్థితికి ఎలా సన్నద్ధమవ్వాలో నేర్పించింది.




# తిరుమలలో వైభవంగా చక్రస్నాన మహోత్సవం

● మార్మోగిన గోవింద నామస్మరణ ● మూలవిరాట్టుకు ప్రాతఃకాల కైంకర్యాల తర్వాత సుదర్శన చక్రస్నానం ● సుదర్శన చక్రానికి సుగంధపరిమళ ద్రవ్యాలతో అభిషేకం



తిరుమల : తిరుమలలో వైకుంఠ ద్వాదశి పర్వదినాని పురస్కరించుకొని చక్రస్నాన మహోత్సవాన్ని టీటీడీ శాస్త్రోక్తంగా నిర్వహించింది. తెల్లవారుజామున శ్రీవారి మూలవిరాట్టుకు ప్రాతఃకాల కైంకర్యాలు ముగిసిన అనంతరం గర్భాలయం నుంచి శ్రీవారి సుదర్శన చక్రాన్ని అర్చకులు ఆలయం వెలుపలకు తీసుకొచ్చారు. పల్లకిలో మాడవీధిలో ఊరేగింపుగా పుష్కరిణికి తీసుకెళ్లారు. వరాహస్వామి ఆలయ ప్రాంగణంలో సుదర్శన చక్రానికి సుగంధపరిమళ ద్రవ్యాలతో అభిషేకాన్ని నిర్వహించారు. అనంతరం వేదమంత్రోచ్ఛరణల మధ్య శుభముహూర్తంలో పుష్కరిణిలో చక్రాన్ని మూడుసార్లు ముంచడంతో ద్వాదశి చక్రస్నాన ఉత్సవం ముగిసింది. ఈ కార్యక్రమంలో వందలాది భక్తులు, టీటీడీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**తిరుమలలో వైభవంగా చక్రస్నాన మహోత్సవం – మార్మోగిన గోవింద నామస్మరణ**
తిరుమాడ వీధుల్లో స్వర్ణ రథోత్సవం : మరోవైపు ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని భక్తులు వైకుంఠ ద్వారం ద్వారా దర్శించుకున్నారు. పది రోజుల పాటు కొనసాగే ఈ దర్శన భాగ్యం మంగళవారం గోవిందనామ స్మరణల మధ్య ప్రారంభమైంది. సోమవారం అర్ధరాత్రి దాటాక 12.05 గంటలకు టీటీడీ అధికారులు, అర్చకులు శ్రీవారి ఆలయం తెరచి, మూలమూర్తికి ధనుర్మాస కైంకర్యాలు పూర్తిచేశారు. అనంతరం వీవీఐపీలు, వీఐపీలకు వైకుంఠ ద్వారం మీదుగా దర్శనాలు ప్రారంభించారు. ఉదయం 7.20 గంటలకు ఈ–డిప్‌లో టోకెన్లు పొందిన భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు. ఈ పర్వదినం సందర్భంగా తిరుమాడ వీధుల్లో స్వర్ణ రథోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామివార్లకు రథరంగ డోలోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో మహిళలు, భక్తులు రథాన్ని లాగారు.

**మంత్రముగ్ధులౌతున్న భక్తులు :** శ్రీవారి ఆలయంతో పాటు తిరుమల వ్యాప్తంగా ప్రత్యేక అలంకరణలు భక్తులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. ఆలయ మహద్వారం నుంచి ధ్వజస్తంభం వరకు, వైకుంఠ ద్వారంలో సంప్రదాయం ఉట్టిపడేలా పలురకాల పండ్లు, సువాసనలు వెదజల్లే రంగురంగుల పుష్పాలు, పత్రాలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. వైకుంఠ ప్రదక్షిణ చేసే భక్తులు దివ్యానుభూతికి లోనవుతున్నారు. తూర్పు మాడవీధిలో శ్రీరంగనాథస్వామి ఆలయ నమూనా అలంకరణ విశేషంగా ఆకట్టుకుంటోంది. టీటీడీ ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు పర్యవేక్షణలో దాత సహకారంతో దీన్ని ముస్తాబు చేశారు.

**భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు :** ప్రధాన ఆలయం, బయట క్యూలైన్లలో పరిస్థితిని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్యచౌదరి నిరంతరం పరిశీలించారు. మీడియాతో బీఆర్ నాయుడు మాట్లాడుతూ 'గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి భక్తులకు ఏ ఇబ్బందులూ తలెత్తకుండా అద్భుత ఏర్పాట్లు చేశాం. కట్టుదిట్టమైన పర్యవేక్షణ నడుమ భక్తకోటి స్వామివారి సేవలో తరిస్తున్నారు. ఏర్పాట్లపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు' అని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు ఈసారి వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్య భక్తులకు ప్రాధాన్యమిచ్చామని ఈవో సింఘాల్ తెలిపారు. వీఐపీలకు దాదాపు 4,750 టికెట్లు జారీ చేశామని చెప్పారు. కొత్తగా ప్రవేశపెట్టిన ఈ–డిప్ విధానం విజయవంతమైందని హర్షం ప్రకటించారు.

**స్వామిని దర్శించుకున్న ప్రముఖులు :** వైకుంఠ ఏకాదశి సందర్భంగా పలువురు ప్రముఖులు మంగళవారం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. తెల్లవారుజామున వీఐపీ బ్రేక్ సమయంలో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎంపీలు కలిశెట్టి అప్పలనాయుడు, వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి శ్రీవారిని దర్శించుకున్నారు. ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, సత్యకుమార్ యాదవ్, నిమ్మల రామానాయుడు, సవితలు పాల్గొన్నారు. అలాగే తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, సినీనటులు రాజేంద్రప్రసాద్, నారా రోహిత్, శ్రీలీల, సినీ నిర్మాత బండ్ల గణేష్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు, తెలంగాణ నేతలు స్వామిని దర్శించుకున్నవారిలో ఉన్నారు. అదేవిధంగా భారత క్రికెటర్లు తిలక్‌వర్మ, సూర్యకుమార్ యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి స్వామిని దర్శించుకున్నారు. వ్యాపారవేత్త చాముండేశ్వరనాథ్ తదితరులు ఉన్నారు.

# పింఛన్ల పంపిణీలో దేశంలోనే ఏపీ నెంబర్ 1

● సమాజంలో అంతరాలు తగ్గించేందుకే పీ4 ● కూటమి ప్రభుత్వంలో గ్రామ స్థాయిలో అభివృద్ధి ● 20 లక్షల ఉద్యోగాల కల్పనలో ముందంజ ● దాతల సహాయంతో 6 వేలకు పైగా సైకిళ్ల పంపిణీ ● ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అద్దంకి – ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం సమాజంలో అంతరాలు తగ్గించేందుకే పీ4 కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గం, జే.పంగులూరు మండలం నూజెల్లపల్లిలో బుధవారం నాడు మంత్రి గొట్టిపాటి సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన ఆయన, వారి కష్ట సుఖాలు అడిగి తెలుసు కున్నారు. పేదల పెన్షన్ ను వెయ్యి పెంచడానికి వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల సమయం తీసుకుంటే సీఎం చంద్రబాబు అధికారంలోకి రాగానే ఒక్క సంతకంతో పెన్షన్ ను ఒకేసారి వెయ్యి రూపాయిలు పెంచారని తెలిపారు. పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి అత్యధికంగా నెలకు రూ.15,000 అందిస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా సుమారు 65 లక్షల మందికి సామాజిక పెన్షన్లు ఇస్తున్న ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని స్పష్టం చేశారు. డిఎస్సీ ద్వారా 16,300 టీచర్ పోస్టులతో పాటు, 6 వేల పోలీస్ ఉద్యోగాలను కూటమి ప్రభుత్వం భర్తీ చేసి 20 లక్షల ఉద్యోగాల కల్పనలోనూ రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసిందని గుర్తు చేశారు. గడిచిన సంవత్సరంన్నర కాలంగా రాష్ట్రంలో గ్రామ స్థాయిలో ఎంతో అభివృద్ధి జరుగుతున్నా., కూటమి ఏం చేసిందని జగన్మోహన్ రెడ్డి సిగ్గు లేకుండా ప్రశ్నిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నూజెల్లపల్లిలో పింఛన్ల పంపిణీ అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. ముందుగా రూ.20 లక్షలతో గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లను ప్రజలకు అంకితం చేశారు. రూ.5 లక్షల సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన బస్ షెల్టర్ ను మంత్రి ప్రారంభించారు. అనంతరం దాతలు ఇచ్చిన 46 సెంట్లను ఎస్సీ కాలనీ స్మశాన వాటికకు అందజేశారు. అదే విధంగా దాతల సహాయంతో రూ.9 లక్షలతో నిర్మించిన ఆడిటోరియాన్ని మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. కొత్తగా నిర్మించిన నూజెల్లపల్లి తెలుగు దేశం పార్టీ కార్యాలయాన్ని మంత్రి గొట్టిపాటి., పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు అంకితం చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ., గతంలో కులమతాల మధ్య అసమానతలు ఉండేవని, వాటిని పోగొట్టడానికి డా.బీఆర్ అంబేడ్కర్ ఏ విధంగా కృషి చేశారో... పీ4 కార్యక్రమం ద్వారా సీఎం చంద్రబాబు అదే విధంగా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. అన్నీ ప్రభుత్వం మీద ఆధారపడకుండా.. ఆర్థికంగా బలంగా ఉన్న వారు ఆసరా ఇచ్చి సేవ చేస్తే... రాష్ట్రంలో గ్రామాలన్నీ బాగుపడి అభివృద్ధి చెందుతాయని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. అద్దంకి పరిధిలో ఇప్పటికి 20కిపైగా కమ్యూనిటీ హాళు సీఎస్ఆర్ నిధులతో నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. పీ4 కార్యక్రమంలో అవకాశం ఉన్న మరింత మంది భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. విద్యార్థులకు ఉచితంగా 6 వేల సైకిళ్ల పంపిణీ... కూటమి ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గం జే.పంగులూరు మండలంలోని నూజెల్లపల్లిలో ఎంపీపీ పాఠశాల, అలవలపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ లోని 130 మంది విద్యార్థినీ, విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి బుధవారం ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అద్దంకి పరిధిలో ఇప్పటికే సుమారు 6 వేల మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను అందించినట్లు వెల్లడించారు. అవకాశాలను వినియోగించుకుని పోటీగా చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయన విద్యార్థులను దీవించారు. గత వైసీపీ ప్రభుత్వానికి భిన్నంగా కూటమిలో ప్రభుత్వ విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు మంచి పుస్తకాలు, బ్యాగు, అందించామన్నారు. అదే విధంగా పాఠశాలల్లోనూ విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అద్దంకి రెవిన్యూ డివిజన్ ప్రారంభం... అద్దంకి ప్రజల చిరకాల వాంఛ అద్దంకికి ప్రత్యేక రెవిన్యూ డివిజన్ కేటాయించడంపై 15 సంవత్సరాల కల సాకారమైందని మంత్రి గొట్టిపాటి హర్షం వ్యక్తం చేశారు. అద్దంకిని ప్రకాశం జిల్లాలో కలపడం వల్ల ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. దీనికి సహకరించిన సీఎం చంద్రబాబుతో పాటు పాదయాత్ర హామీని నెరవేర్చిన మంత్రి లోకేష్ కు, మంత్రి వర్గ ఉప సంఘం సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. బుధవారం అద్దంకి ఆర్డీఓ కార్యాలయం ప్రారంభం సందర్భంగా పలువురు అధికారులు మంత్రి గొట్టిపాటిని మర్యాదపూర్వకంగా కలిసారు. అద్దంకి రెవిన్యూ డివిజన్ ఏర్పాటు, అద్దంకి నియోజకవర్గాన్ని ప్రకాశంలో కలపడం పట్ల ప్రజలు సంబరాలు చేసుకున్నారు. అద్దంకి మండలంలోని మణికేశ్వరంలో సీఎం చంద్రబాబు, మంత్రి గొట్టిపాటి చిత్ర పటాలకు అభిమానులు, టీడీపీ కార్యకర్తలు పాలాభిషేకం చేశారు.





# 18నెలల్లో పోలవరం ప్రాజెక్టు పనులు 13 శాతం పూర్తి

● నిర్వాసితులకు ఏడాదిలోనే 1894 కోట్లు విడుదల ● జనవరి మొదటి వారంలో వెలిగొండ పనులను పరిశీలించనున్న సిఎం ● జలవనరుల శాఖపై మంత్రి నిమ్మల సమీక్ష



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పోలవరం పనుల పురోగతిని కళ్ళుండి చూడలేని కబోదిలా వైఎస్ఆర్సిపి పార్టీ తయారైందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దుయ్యబట్టారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వైయస్సార్సీపి కరపత్రిక సాక్షిలో పోలవరం పనుల పురోగతిపై విమర్శలు చేయడం దొంగే దొంగ దొంగ అని అరిచినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. ఐదేళ్ళు అధికారం ఇస్తే 2 శాతం పనులు మాత్రమే చేయగలిగారని, అలాంటప్పుడు, ఆపార్టీ పోలవరం పనుల గురించి మాట్లాడటం, విమర్శలు చేయడం విడ్డూరం కాకపోతే మరి ఏమిటన్నారు. 2014 –19 హాయంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పోలవరం పనులు72 శాతం పూర్తయిన విషయాన్ని మంత్రి రామానాయుడు ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే 13 శాతం పూర్తి చేయగలిగా మన్నారు. మొత్తంగా చూస్తే పోలవరం ప్రాజెక్టు పనులు 87 శాతం పూర్తి అయినట్లు మంత్రి వివరించారు. పోలవరం పనులు పరుగులు పెడుతున్న విషయాన్ని ఆయన వివరించారు. 2027 సంవత్సరం చివరికి ఈ ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యక్ష పర్యవేక్షణ, శ్రద్ధాసక్తులతో ఈ ప్రాజెక్టు నిర్దేశిత గడువు కంటే ముందుగా, అంటే 2027 గోదావరి పుష్కరాలు నాటికి పూర్తిచేయాలని ఆయన సూచించినట్లు చెప్పారు. వాస్తవాలు ఇలా ఉండగా, పోలవరం ప్రాజెక్టు ఎప్పటికీ పూర్తవుతుందో, అసలు పూర్తవుతుందో లేదో చెప్పలేమని అసెంబ్లీ సాక్షిగా చేతులెత్తేసిన వైయస్సార్సీపి ప్రభుత్వం హయాంలోని ఇరిగేషన్ మంత్రులు, సాక్షాత్తు నాటి ముఖ్యమంత్రి జగన్ ఈరోజు మాట్లాడటానికి అనర్హులన్నారు. నాడు కేంద్రం రియంబర్స్ చేసిన 3,000 కోట్ల నిధులను మళ్లించేసి, పోలవరాన్ని ముంచేసిన ఘనుడు జగన్ అని హేళన చేశారు. జగన్ విధ్వంసం చేసిన డయాఫ్రమ్ వాల్ స్థానే నిర్మిస్తున్న కొత్త డయాఫ్రం వాల్ 1032 మీటర్లు, అంటే 83% నేటికీ పూర్తి చేయగలిగామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక సంవత్సరంలోనే నిర్వాసితులకు ఏడాదిలోనే 1894 కోట్లు విడుదల చేసిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తి చేసి 2026 లో అనకాపల్లి వరకు నీరు ఇవ్వబోతున్నట్లు నిమ్మల చెప్పారు. అలాగే రాష్ట్రంలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి పనుల పురోగతిని ఆయన వివరించారు. 2026 సీజన్ మొదలయ్యే నాటికి వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేసే లక్ష్యంతో తమ శాఖ పనిచేస్తుందన్నారు. జనవరి మొదటి వారంలో సిఎం చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టును సందర్శిస్తారని ఆయన చెప్పారు. రూ456 కోట్లతో వెలిగొండ ఫీడర్ కెనాల్ పనులు చంద్రబాబు ప్రారంభిస్తారన్నారు. అలాగే రాయలసీమలోని హంద్రీనీవా, ఉత్తరాంధ్రలోని అన్ని నీటిపారుదల ప్రాజెక్ట్ లు నిర్ణీత కాల అవధిని నిర్ణయించుకుని పూర్తి చేయడానికి కూటమి ప్రభుత్వం కృత నిశ్చయం తో ఉందని జల వనరుల శాఖ మంత్రి రామానాయుడు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహామూర్తి పాల్గొన్నారు.

# ప్రతి ఇంట్లో గ్యాస్ కనెక్షన్

● రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది
● సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



కొండేపిః . బుధవారం సాయంత్రం కొండపి నియోజకవర్గంలోనీ మర్రిపూడి మండల తహసీల్దార్ కార్యాలయంలో ప్రాంగణంలో ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ యోజన 3.0 పథకం కింద మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లను మ్యారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య గారితో కలిసి లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాలలో కట్టెలపొయ్యి వాడటం ద్వారా ఊపిరితిత్తుల సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుందని భావించి ప్రతి ఒక్కరి ఇళ్లల్లో గ్యాస్ కనెక్షన్లు ఉండేలా ఉజ్వల గ్యాస్ యోజన 3.0 పథకం క్రింద మహిళలకి ఉచిత గ్యాస్ కనెక్షన్లను అందిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు 555 మందికి ఈ ఉచిత గ్యాస్ కనెక్షన్లను ఇచ్చినట్లు ఆయన తెలిపారు.ఈరోజు అర్హులైన 44 మంది లబ్ధిదారులకు సిలిండర్,గ్యాస్ పొయ్యి, సురక్ష ట్యూబ్ ,రెగ్యులేటర్, పాస్ పుస్తకం మంత్రి స్వామి అందించారు.మన దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు కట్టెల పొయ్యి వాడి అనారోగ్య సమస్యలు బారిన పడకుండా ఉండాలని మంచి ఉద్దేశంతో 2016 లో ఉజ్వల పథకం ద్వార ఉచిత గ్యాస్ కనెక్షన్లను ఇస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.మన మర్రిపూడి మండలంలో నివేదిత గ్యాస్ ఏజెన్సీ వారు 300 మంది నమోదు చేసుకుంటే 250 మందికి ఈ పథకం కింద గ్యాస్ కనెక్షన్లను ఇవ్వటం జరిగిందని చెప్పారు.గతంలో చంద్రబాబు నాయుడు గారు కూడా జన్మభూమి పథకం లో బాగంగా దీపం –1 కింద గ్యాస్ కనెక్షన్లు ఇవ్వటం జరిగింది.ఎన్నికల హామీలో బాగంగా కూటమి ప్రభుత్వం మూడు గ్యాస్ సిలిండర్లు ప్రజలకి ఉచితంగా ఇస్తామని చెప్పి, మాట తప్పకుండా ప్రజలకి దీపం పథకం కింద అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా మన నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేస్తున్నామని చెప్పారు.పొదిలి నుండి కూచిపూడి వరకు రోడ్డుకు నిధులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. మధ్యలో నిలిచిన అంగన్వాడీ కేంద్రాలు, పంచాయతీ భవనాలు పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.పొదిలి కొండ మీద ఉన్న నరసింహ స్వామి దేవాలయం కి 4 కోట్లతో రోడ్డు ను మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు.అదేవిధంగా గుడి ఆధునీకరణకు కూడా నిధులు మంజూరు చేశామన్నారు. జువ్విగుంట నుండి శివరాయనిపేట, ఉప్పలపాడు వరకు 6 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు.ఇటువంటి ఎన్నో అబివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని, పేదరికాన్ని నిర్మూలించటమే ధ్యేయంతో రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు.వలసలని నిర్మూలించాలని ఇండస్ట్రియల్ పార్కులను తీసుకొచ్చిందన్నారు. .ఇన్ని మంచి పనులు చేస్తున్న మన కూటమి ప్రభుత్వం కి ప్రజల అండగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.. మారిటైమ్ బోర్డు చైర్మెన్ దామచర్ల సత్య గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచి దాదాపు 18 నెలల కాలంలో అనేక అబివృ, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకున్న ప్రభుత్వం మనదన్నారు. సూపర్ సిక్స్ పథకాలన్నీ సూపర్ హిట్ అయ్యాయని అని కొనియాడారు. తల్లికి వందనం పథకం కింద సుమారు 10 వేల కోట్ల రూపాయలు సుమారు 67 లక్షల మంది విద్యార్థులు కు అందించామన్నారు. స్త్రీ శక్తి కింద మహిళలకి ఉచిత బస్సు ప్రయాణం సుమారు 3 కోట్ల 25 లక్షలు మంది బస్సులో ప్రయాణం చేసుకున్నారన,.దీనికి ప్రభుత్వం 1100 కోట్ల రూపాయలను ఖర్చు చేసిందన్నారు.అన్నదాత సుఖీభవ కింద 46 లక్షల మంది రైతులకు 6 వేల మూడువందల పది కోట్ల రూపాయలు వారి ఖాతాల్లో జమసేచిందన్నారు.ఈరోజు దీపం కింద రాష్ట్రం మొత్తం 2 కోట్ల సిలిండర్లు మనం పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు వీటికోసం .2 వేల ఆరువందల ఎనబై కోట్లు ఖర్చు అయిందన్నారు.అదేవిధంగా పెన్షన్లు,మత్స్యకార బరోసా,రహదారుల నిర్మాణాలు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్క పెదవారికీ ఉచిత ఇళ్లను అందించనున్నారు అని ఆయన తెలిపారు.విశాఖపట్నంలో సుమారు 14 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడు రాష్ట్రానికి వచ్చినట్టు ఆయన స్పష్టం చేశారు.ప్రజల సంక్షేమం, అబివృద్ధి కోసం ప్రభుత్వం ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో డి.ఎస్.ఓ. శ్రీమతి. పద్మ శ్రీ , సాంఘీక సంక్షేమ శాఖ డీడీ లక్ష్మానాయక్, యస్సీ కార్పొరేషన్ ఈడి అర్జున్ నాయక్, తహసీల్దార్, ఎమ్. పి.డి. ఓ , మండల స్థాయి ఆదికి,తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు సీఎం అభినందనలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రభుత్వ అధికారులకు, గ్రామ సచివాలయ సిబ్బందికి, గ్రామస్థాయి ఉద్యోగులందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు.నూతన సంవత్సరం సందర్భంగా పేద కుటుంబాల్లో ఆనందం నింపాలనే ఉద్దేశంతో ఒక రోజు ముందుగానే పింఛన్లు అందించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థవంతంగా అమలు చేసిన ప్రభుత్వ యంత్రాంగానికి ధన్యవాదాలు తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ద్వారా పేదలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ సంకల్పమని,. పింఛన్లు అందుకున్న లబ్ధిదారులందరికీ మరోసారి సీఎం 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## జనవరి 8న ఏపీ కేబినెట్ సమావేశం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కొత్త సంవత్సరంలో తొలి ఏపీ మంత్రి మండలి సమావేశం జనవరి 8న జరగనుంది. ఈ సమావేశానికి సంబంధించిన ప్రతిపాదనలను జనవరి 6వ తేదీ లోగా పంపించాలని వివిధ శాఖలకు మెమో జారీ చేశారు. కేబినెట్‌లో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని అధికార వర్గాలు తెలిపాయి. ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష, భవిష్యత్ పెట్టుబడుల ప్రణాళికలు, విద్య, రోడ్లు, రవాణా వంటి ముఖ్య అంశాలపై చర్చ జరగనుంది. శాఖల నుంచి వచ్చే ప్రతిపాదనల ఆధారంగా ప్రధాన నిర్ణయాలు తీసుకునే అవకాశముంది.

## పెమ్మసాని పేరుతో అమరావతిలో ఇసుక టిప్పర్లు




అమరావతిః సాఫ్ట్ గా ఉండే సెంట్రల్ మినిస్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఒక్కసారిగా సీరియస్ అయ్యారు. తన పేరును ఒక బ్రాండ్ గా గుంటూరు ప్రాంతంలో క్రియేట్ చేసుకున్న ఆయన ఇప్పుడు ఆ పేరుకు భంగం వాటిల్లుతుంటే చూసి తట్టుకోలేకపోయారు. అంతే ఒక్కసారిగా అభిమానులకు, కార్యకర్తలకు సైతం వార్నింగ్ ఇచ్చారు. సహజంగా రాజకీయాల్లో ఉన్న నేతల పేర్లను అభిమానులు వారివారి వాహనాలపై రాయించుకుంటారు. అయితే కొందరు ఆ పేరును తప్పుడు పనులకు కూడా వాడటం పెమ్మసానికి కోపం తెప్పించింది. దీంతో గతంలో ఎన్నడూ లేని విధంగా తొలిసారి ఆయన ఒక అధికారిక ప్రకటనను కూడా విడుదల చేశారు.

**అసలేం జరిగిందంటే..**
2019 లో జరిగిన ఎన్నికల్లో గుంటూరు పార్లమెంట్ స్థానం నుంచి కనీవినీ ఎరుగని ఘన విజయాన్ని అందుకున్నారు డా. పెమ్మసాని చంద్రశేఖర్. ప్రస్తుతం మోదీ కేబినెట్‌లో గ్రామీణాభివృద్ధి శాఖకు సహాయ మంత్రిగా కూడా పని చేస్తున్నారు. అమరావతి నిర్మాణంలో కీలక భూమికను సైతం పోషిస్తున్నారు. అమరావతి రైతుల సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటిలో పెమ్మసాని కూడా సభ్యులు. అయితే గత కొద్ది రోజులుగా పెమ్మసానిపై రాజకీయ విమర్శలు ఎక్కువయ్యాయి. అమరావతి రైతుల నుంచి పెమ్మసానికి భంగపాటు కలిగిందనే వార్తలు కూడా చక్కర్లు కొట్టాయి. అయితే ఇవేం పట్టించుకోకుండా తన పని తాను చేసుకుంటూ పోతున్నారు పెమ్మసాని.

అయితే రాజధానిలో ఇసుక టిప్పర్లు ఎక్కువగా తిరుగుతుంటాయి. గతంలో ఈ ప్రాంతంలో వైసీపీ ఎంపీ నందిగం సురేష్ సైతం ఇసుక లారీలు తిప్పారనే విషయం అందరికి తెలిసిందే. అయితే ఇప్పుడు పెమ్మసాని పేరుతో టిప్పర్లు రాజధాని ప్రాంతంలో తిరుగడం చర్చనీయాంశంగా మారింది. కేంద్రమంత్రి ఇసుక వ్యాపారం చేస్తున్నారా?.. సొంతంగా లారీలు పెట్టి ఇసుక సరఫరా చేస్తున్నారా? అనే అనుమానాలు రాజధాని ప్రాంతంలో వ్యాపించాయి. టిప్పర్ వాహనాలపై పెమ్మసాని అంటూ తాటికాయంత అక్షరాలు పసుపు రంగులో ముద్రించి లారీలు తిప్పుతున్నారు కొందరు.. దీంతో ఆ టిప్పర్ లారీ ఫొటోలు పెట్టి పలువురు సోషల్ **మీడియాలో ట్రోలింగ్ చేయడం మొదలుపెట్టారు.**

ఈ వార్త చివరికి పెమ్మసానికి చేరడంతో నేరుగా ఆయనే స్పందించారు. సోషల్ మీడియా వేదికగా కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ రియాక్ట్ అయ్యారు. తనకు రియల్ ఎస్టేట్, మైనింగ్, రవాణా లేదా అనుబంధ రంగాల్లో ఎలాంటి వ్యాపార సంబంధాలు లేవని తేల్చి చెప్పారు. భారత్‌లో తనకు ఎలాంటి లాజిస్టిక్స్ కంపెనీలతో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎలాంటి సంబంధం లేదన్నారు. తాను ఏ కంపెనీలను నడపలేదన్నారు. ప్రోత్సహించలేదన్నారు. అలాగే మద్దతు ఇవ్వలేదని తేల్చిచెప్పేశారు. ఎక్కడైనా ఆ తరహా ప్రచారం జరుగుతున్నా ప్రకటనలు, ఫోటోలు కనిపించినా పూర్తిగా అవాస్తమని తెలిపారు.

## గిరిజన మహిళలకు పవన్ కళ్యాణ్ నూతన సంవత్సర కానుక

● సికిల్ సెల్ ఎనేమియా బాధితుల కోసం అరకులో బ్లడ్ బ్యాంకు ● పవన్ కళ్యాణ్ చొరవతో దాతల సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రికి అనుబంధంగా బ్లడ్ బ్యాంక్ భవనం నిర్మాణం ● కురిడీ మాటా మంతిలో సమస్యను ఉపముఖ్యమంత్రికి వివరించిన గిరిజన మహిళ ● వైద్య నిపుణుల సూచనలతో బ్లడ్ బ్యాంకు ఏర్పాటుకు సన్నద్ధం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గిరిజన మహిళల్లో గర్భస్రావాలు, రక్తహీనత తదితర రుగ్మతలకు కారణమవుతున్న సికిల్ సెల్ ఎనేమియా నుంచి రక్షణ కల్పించేందుకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో అరకు నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో బ్లడ్ బ్యాంక్ భవనం ఏర్పాటు కానుంది. గిరిజన మహిళలకు నూతన సంవత్సర కానుకగా నిర్మించనున్న ఈ బ్లడ్ బ్యాంకు భవనంలో అవసరాలకి అనుగుణంగా రక్తం నిల్వ చేసుకునేందుకు వీలుగా అత్యాధునిక సౌకర్యాలు కల్పించనున్నారు పవన్ కళ్యాణ్ చొరవతో.. దాతల సహకారంతో నిర్మించనున్న ఈ భవనాన్ని నిర్మాణం అనంతరం అరకు ప్రభుత్వ ఆసుపత్రికి అనుసంధానిస్తారు. అడవితల్లి బాట కార్యక్రమం ప్రారంభోత్సవానికి వెళ్లిన సందర్భంలో కురిడీ గ్రామంలో నిర్వహించిన మాటా మంతి కార్యక్రమంలో ఓ మహిళ సికిల్ సెల్ ఎనేమియా కారణంగా గిరిజన మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. జన్యుపరంగా వచ్చే ఈ రుగ్మత గర్భిణుల ఉసురు తీస్తోందని వివరించారు. ఈ సమస్యకు పరిష్కారం చూపుతానని ఆనాడు మాటిచ్చారు. గిరిజనుల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న పవన్ కళ్యాణ్ సికిల్ సెల్ ఎనేమియా నివారణ ఎలా? అనే అంశంపై వైద్య నిపుణులతో పలు సందర్భాల్లో చర్చించారు. వారసత్వంగా వచ్చే ఈ వ్యాధి తీవ్రత రక్తమార్పిడి ద్వారా తగ్గించే అవకాశం ఉందన్న వారి సూచన మేరకు – నూతన సంవత్సర కానుకగా బ్లడ్ బ్యాంకు భవన నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా ఉన్న సుమారు 1,500 మంది సికిల్ సెల్ ఎనేమియా బాధితులకు పవన్ కళ్యాణ్ నిర్ణయం ఉపశమనాన్ని ఇవ్వనుంది.






# కోటి ఆశలతో వచ్చేసిన కొత్తసంవత్సరం

## ఘనంగా స్వాగతం పలికిన ప్రపంచ దేశాలు

## ఈ ఏడాది అద్భుత విజయాలు అందుకోవవాలన్న తపన

**ప్రతి ఏడాది నూతన సంవత్సర వేడుకలు ఏ దేశంలో ముందు జరుగుతాయని అంటే ఎవరైనా టక్కున న్యూజిలాండ్ అని చెబుతారు. కానీ అధికారికంగా మాత్రం ముందుగా నూతన సంవత్సరానికి స్వాగతం పలికే దేశం న్యూజిలాండ్ కాదు. పసిఫిక్ సముద్రంలోని ద్వీప దేశమైన కిరిబాటి ముందుగా కొత్త సంవత్సరానికి వెల్‌కమ్ చెబుతుంది. భారత కాలమానం ప్రకారం న్యూజిలాండ్‌లో సాయంత్రం 4.30 గంటలకు అర్ధరాత్రి 12 అయితే, కిరిబాటిలో మధ్యాహ్నం 3.30 గంటలకే కొత్త సంవత్సరం మొదలవుతుంది. ఇక ప్రపంచంలోనే చిట్టచివరిగా న్యూఇయర్‌ను సెలబ్రేట్ చేసుకునేది అమెరికానే. మరిన్ని వివరాలలోకి వెళితే....**




డిసెంబర్ 31 రాత్రి, నూతన సంవత్సర వేడుక అని పిలుస్తారు, ఇది ప్రపంచవ్యాప్తంగా ఉత్సాహం, ఉత్సాహం మరియు కొత్త ప్రారంభాల ఆశతో జరుపుకునే గొప్ప వేడుక. చాలా దేశాలు ప్రజలు వేడుకలలో పాల్గొనడానికి వీలుగా ప్రభుత్వ సెలవుదినాన్ని పాటిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా అనేక నగరాల్లో, వేడుకలు చాలా గొప్పగా ఉంటాయి, మొత్తం వాతావరణం రంగురంగుల పండుగగా మారుతుంది.

**నూతన సంవత్సర వేడుక చరిత్ర**

నూతన సంవత్సర వేడుక వేల సంవత్సరాల నాటిది. దీని మూలాలు పురాతన మెసొపొటేమియా మరియు బాబిలోనియన్ నాగరికతల నాటివి, ఇక్కడ అకిటు అనే పండుగ సుమారు 4,000 సంవత్సరాల క్రితం జరుపుకునేవారు. ఈ వేడుక వసంతకాలంలో, విత్తే కాలంలో నిర్వహించబడింది మరియు 12 రోజులు కొనసాగింది. ఇందులో మతపరమైన ఆచారాలు, నాటకాలు, ఉత్సవాలు మరియు కొత్త రాజు పట్టాభిషేకం ఉన్నాయి.

రోమన్ కాలంలో, 46 బిసిలో, జూలియస్ సీజర్ జూలియన్ క్యాలెండర్‌ను అమలు చేశాడు మరియు జనవరి 1ని కొత్త సంవత్సరం మొదటి రోజుగా ప్రకటించాడు. ఈ రోజు రోమన్ దేవుడు జానస్‌కు అంకితం చేయబడింది, అతనికి రెండు ముఖాలు ఉన్నాయని నమ్ముతారు: ఒకటి గతాన్ని ఎదుర్కొంటుంది మరియు మరొకటి భవిష్యత్తును ఎదుర్కొంటుంది. ఇక్కడే నూతన సంవత్సరం పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి భవిష్యత్తులోకి ముందుకు సాగడం అనే సంకేత అర్థాన్ని పొందింది.

మధ్యయుగ ఐరోపాలో క్రైస్తవ మతం ప్రభావంతో, నూతన సంవత్సర దినోత్సవాన్ని మతపరమైన పండుగగా జరుపుకోవడం ప్రారంభించారు. తరువాత, పోప్ గ్రెగొరీ 1582లో గ్రెగోరియన్ క్యాలెండర్‌ను అమలు చేశాడు, జనవరి 1ని కొత్త సంవత్సరం ప్రారంభంగా తిరిగి స్థాపించాడు, ఈ తేదీని ప్రపంచవ్యాప్తంగా నేడు అనుసరించాడు.

ప్రస్తుత దృశ్యంలో నూతన సంవత్సర వేడుకల రూపం 19వ శతాబ్దం చివరి నాటికి, కుటుంబం మరియు సమాజంతో కలిసి నూతన సంవత్సర వేడుకను జరుపుకునే సంప్రదాయం బలంగా మారింది. 1907లో, న్యూయార్క్‌లోని టైమ్స్ స్క్వేర్‌లో మొదటిసారిగా బాల్ డ్రాప్ జరిగింది మరియు ఇప్పుడు ప్రపంచ ప్రసిద్ధి చెందిన సంఘటనగా మారింది. 12 అడుగుల వ్యాసం మరియు సుమారు 12,000 పౌండ్ల బరువున్న క్రిస్టల్ బాల్ 60 సెకన్లలో దిగుతుంది. ప్రజలు చివరి 10 సెకన్లను లెక్కిస్తారు, మరియు గడియారం 12 గంటలు కొట్టగానే, నూతన సంవత్సరం ప్రారంభమవుతుంది. ప్రజలు ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటారు. వారు రోజులు గడిచిపోవడాన్ని జరుపుకునే పాత స్కాటిష్ పాట “ఆల్డ్ లాంగ్ సైనే” పాడతారు. న్యూయార్క్‌తో పాటు, లాస్ వెగాస్, అట్లాంటా, లాస్ ఏంజిల్స్, ఆక్లాండ్, సిడ్నీ, టోక్యో, సింగపూర్, ఢిల్లీ, ముంబై, ఉదయపూర్, దుబాయ్, పారిస్, మాస్కో మరియు లండన్ వంటి నగరాల్లో ప్రత్యేకమైన కార్యక్రమాలు జరుగుతాయి. నూతన సంవత్సర వేడుకలు పార్టీలు, బాణసంచా కాల్చడం మరియు సరదాగా గడిపే సమయం. నూతన సంవత్సరాన్ని స్వాగతించడానికి ప్రజలు అర్ధరాత్రి వరకు మేల్కొని ఉంటారు.

**2026కు ఘనంగా స్వాగతం**




న్యూజిలాండ్ కొత్త ఏడాదిలోకి ప్రవేశించింది. 2026కు ఘనంగా స్వాగతం పలికింది. ఈ సందర్భంగా ఆక్లాండ్‌లో పెద్దఎత్తున వేడుకలు నిర్వహించారు. దేశంలోనే ఎత్తయిన నిర్మాణం (240 మీటర్లు) ‘స్కై టవర్’ వేదికగా బాణసంచా ప్రదర్శన ఆకట్టుకుంది. అంతకుముందు పసిఫిక్ మహాసముద్రంలోని కిరిబాటి అనే ద్వీప దేశాన్ని న్యూ ఇయర్ పలకరించింది. న్యూజిలాండ్ అనంతరం ఆస్ట్రేలియాలో సంబరాలు మొదలయ్యాయి. ప్రఖ్యాత సిడ్నీ హార్బర్ బ్రిడ్జిపై బాణసంచా వెలుగులు మిరుమిట్లు గొలిపాయి. ఇటీవలి ఉగ్రఘటన నేపథ్యంలో పోలీసులు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేశారు. జపాన్, ఉత్తర కొరియా, దక్షిణ కొరియా, తైవాన్, చైనా, మంగోలియా తదితర దేశాల్లో సంబరాలు ప్రారంభం కానున్నాయి

**శుభానికి సంబంధించిన నమ్మకాలు**

చాలా దేశాలలో, అనేక సంప్రదాయాలను నూతన సంవత్సరానికి శుభప్రదంగా భావిస్తారు. అక్కడి ప్రజలు అదృష్టాన్ని తీసుకురావడానికి ఈ సంప్రదాయాలను ఖచ్చితంగా పాటిస్తారు. కెనడా సరిహద్దులో ఉన్న యునైటెడ్ స్టేట్స్‌లోని న్యూ ఇంగ్లాండ్ ప్రాంతంలో, క్యాబేజీని శ్రేయస్సుకు చిహ్నంగా భావిస్తారు. యునైటెడ్ స్టేట్స్‌లోని దక్షిణ రాష్ట్రాలలో, బ్లాక్ బీన్స్‌తో తయారు చేసిన వంటకాలు, ముఖ్యంగా “హాపిన్’ జాన్” సంపద మరి యు జీవితంలో సంతృప్తికి చిహ్నంగా పరిగణించబడతాయి. షాంపైన్ మరియు కేక్ కూడా శుభకరమైన ఆహారాలుగా పరిగణించ బడతాయి. ఇటాలియన్–అమెరికన్ సమాజంలో, నూతన సంవత్సర దినోత్సవం నాడు ఎరుపు రంగు లోదుస్తులు ధరించడం ప్రేమ మరియు అదృష్టానికి చిహ్నంగా పరిగణించబడుతుంది. అర్ధరాత్రి, ప్రజలు నూతన సంవత్సరాన్ని స్వాగతించడానికి ఈలలు మరియు బ్లోయర్‌ల వంటి శబ్దం చేసేవారిని ఉపయోగిస్తారు. ఇది దురదృష్టాన్ని దూరం చేస్తుందని ప్రజలు నమ్ముతారు. నూతన సంవత్సర వేడుక అనేది చరిత్ర, సంప్రదాయం, వేడుక మరియు కొత్త ఆశల సంగమం. ఈ రాత్రి గత సంవత్సరానికి కృతజ్ఞతలు చెప్పడానికి, మన తప్పుల నుండి నేర్చుకోవడానికి మరియు నూతన సంవత్సరాన్ని విశాల హృదయాలతో స్వీకరించడానికి మనకు అవకాశాన్ని ఇస్తుంది. అందుకే డిసెంబర్ 31 రాత్రి ప్రపంచవ్యాప్తంగా చిరునవ్వులు, లైట్లు మరియు ఆశతో ప్రకాశిస్తుంది.

**తొలుత కిరిబాటిలో**

2025 కి బై బై చెప్పేస్తూ 2026 నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ప్రపంచమంతా రెడీ అవుతోంది. ఈ క్రమంలోనే ప్రపంచంలోనే అందరికంటే ముందుగా కొత్త ఏడాదిని (2026) జరుపుకునే దేశం కిరిబతి దీనిని క్రిస్మస్ ఐలాండ్ అని కూడా పిలుస్తారు. భారత కాలమానం ప్రకారం డిసెంబర్ 31 మధ్యాహ్నం 3:30 గంటలకు అక్కడ కొత్త ఏడాది ప్రారంభమవుతుంది. కిరిబతి ద్వీపం అంతర్జాతీయ దినరేఖకు అత్యంత దగ్గరగా లైన్ ఐలాండ్స్ టైమ్ జోన్‌లో ఉండటం వల్ల అక్కడ అందరికంటే ముందుగా సూర్యోదయం వస్తుంది. అందుకే కొత్త ఏడాది రాక ముందుగా జరుగుతుంది. కిరిబాటి చిన్న దేశం కాబట్టి దాని గురించి ఎవరికీ పెద్దగా తెలియదు. అందుకే తొలుత అక్కడే నూతన సంవత్సర వేడుకలు జరిగినా పెద్దగా పబ్లిసిటీ ఉండదు. ఇక పెద్ద దేశాల్లో ముందుగా న్యూ ఇయర్ వేడుకలు జరుపుకునేది న్యూజిలాండే. ప్రపంచంలో మొట్టమొదట వేడుకలు చేసుకునే దేశమని అంతా భావిస్తారు. కిరిబాటి మొత్తం 33 దీవుల సముదాయం. ఈక్వెటోరియల్ పసిఫిక్ మహా సముద్రంలో ఉత్తర–దక్షిణంగా 4 వేల కిలోమీటర్లు, తూర్పు–పడమరల్లో 2 వేల కిలోమీటర్ల పరిధిలో ఈ దీవులు విస్తరించి ఉన్నాయి. కాగా కిరిబతి తర్వాత టోంగా ( సమోవా దేశాల్లో న్యూ ఇయర్ వేడుకలు మొదలవుతాయి. ఆ తర్వాత గంటకు న్యూజిలాండ్, మరో రెండు గంటలకు ఆస్ట్రేలియా కొత్త ఏడాదిలోకి అడుగుపెడతాయి. అలానే భారత్ వేడుకలు జరుపుకుంటున్న సమయానికి జపాన్, కొరియా, చైనా ఇప్పటికే కొత్త సంవత్సరాన్ని ఆహ్వానించి ఉంటాయి. చివరగా అమెరికా ఖండం కొత్త ఏడాదిలోకి ప్రవేశిస్తుంది. క్యాబ్, ఆటో డ్రైవర్లకు సజ్జనార్ వార్నింగ్.. అలా చేస్తే కఠిన చర్యలు.. ప్రపంచంలో అందరూ సంబరాలు పూర్తి చేసుకున్న తర్వాత, చిట్టచివరగా కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేవి అమెరికా సమీప ప్రాంతాలు. పసిఫిక్ మహాసముద్రంలోని జనవాస రహిత హౌలాండ్, బేకర్ దీవులలో అందరికంటే చివరగా న్యూ ఇయర్ జరుపుకుంటారు. అయితే, మనుషులు నివసించే ప్రాంతాల్లో చివరిగా కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టేది అమెరికాకు చెందిన అమెరికన్ సమోవా దీవులే. భారత కాలమానం ప్రకారం జనవరి 1వ తేదీ సాయంత్రం 5:30 గంటలకు, అమెరికన్ సమోవాలో అర్ధరాత్రి అవుతుంది. అయితే ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. అమెరికన్ సమోవా, కిరిబతి మధ్య భౌగోళిక దూరం తక్కువైనా, టైమ్ జోన్‌ల కారణంగా ఒక చోట న్యూ ఇయర్ పూర్తైన 24 గంటల తర్వాతే మరో ప్రాంతంలో వేడుకలు మొదలవుతాయి. కాలం స్థిరమైనా, ప్రాంతాన్ని బట్టి కొత్త ఏడాది రాక మారుతుందని దీన్ని బట్టి తెలుస్తోంది. ఒకే రోజున ప్రపంచం నలుమూలలా లక్షలాది మంది ప్రజలు విభిన్న సమయాల్లో ఒకే ఉత్సాహంతో నూతన సంవత్సరాన్ని పండుగ చేసుకోవడం నిజంగా ఒక అద్భుతంగా భావించవచ్చు.

కె.అనిల్ 6304018050...

ఇండియా కంటే ముందుగా

### న్యూఇయర్ సెలబ్రేట్ చేసుకునే దేశాలివే..



న్యూజిలాండ్ డిసెంబర్ 31 – సాయంత్రం 04:30
ఆస్ట్రేలియా డిసెంబర్ 31 – సాయంత్రం 06:30
జపాన్ డిసెంబర్ 31 – రాత్రి 08:30
చైనా డిసెంబర్ 31 – రాత్రి 09:30
థాయిలాండ్డి సెంబర్ 31 – రాత్రి 10:30
దుబాయ్ జనవరి 01 – తెల్లవారుజామున 01:30
యూకే జనవరి 01 – తెల్లవారుజామున 05:30
అమెరికా జనవరి 01 – ఉదయం 10:30
అమెరికా జనవరి 01 – మధ్యాహ్నం 01:30

## సూర్యోదయ వేళల్లో తేడాలు ఎందుకు?



భూభ్రమణం అనేది పశ్చిమం వైపు నుంచి తూర్పు దిశగా జరుగుతుంది. సూర్యుడు రోజూ తూర్పు నుంచి పశ్చిమం వైపుగా కదులుతాడు. అందుకే తొలుత సూర్యకిరణాలు భూమి తూర్పు భాగంలోని దేశాలపై పడతాయి. అనంతరం క్రమంగా గంటలు గడిచే కొద్దీ, భూభ్రమణం జరుగుతున్నందు వల్ల మిగతా వైపుల ఉన్న దేశాలపైనా సూర్యకిరణాలు పడతాయి. అక్కడ సూర్యోదయాలు మొదలవుతాయి. సూర్యోదయ వేళలను బట్టి, యావత్ ప్రపంచాన్ని 24 టైమ్ జోన్‌లుగా వర్గీకరించారు. ప్రపంచంలోని కొన్ని ప్రాంతాలలో సాంస్కృతిక, మతపరమైన క్యాలెండర్లు కూడా వేర్వేరు నూతన సంవత్సర తేదీలకు దారితీస్తాయి.



ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో

# విరాట్ వరల్డ్ రికార్డు



టీమిండియా దిగ్గజ బ్యాటర్?, రికార్డుల రారాజు విరాట్? కోహ్లి 2025వ సంవత్సరం చివరి రోజు కూడా ఓ ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. ఈ ఏడాది చివరి రోజు విడుదలైన ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్?లో రెండు స్థానా మెరుగుపర్చుకొని, రెండో స్థానానికి ఎగబాకిన విరాట్?.. చరిత్రలో అత్యధిక సార్లు (10) టాప్?లో (ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్?లో) సంవత్సరాన్ని ముగించిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. నేటికి ముందు ఈ రికార్డును విరాట్? మరో దిగ్గజ బ్యాటర్?, విండీస్? యోధుడు వివ్? రిచర్డ్స్? (9), సౌతాఫ్రికా లెజండరీ ఆల్?రౌండర్? షాన్? పొల్లాక్?తో (9) కలిసి షేర్? చేసుకున్నాడు. తాజాగా సింగిల్?గా ఈ ప్రపంచ రికార్డును కబ్జా చేశాడు.ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్?లో వరుసగా 2017, 2018, 2019, 2020 సంవత్సరాలను టాప్-1 బ్యాటర్?గా ముగించిన విరాట్?.. 2013, 2014, 2015, 2016, 2021, 2025 సంవత్సరాలను రెండో నంబర్? బ్యాటర్?గా ముగించాడు. డిసెంబర్? నెలలో సౌతాఫ్రికాతో జరిగిన మూడు మ్యాచ్?ల వన్డే సిరీస్?లో రెండు శతకా, ఓ అర్ధశతకం సాయంతో 302 పరుగు చేసిన విరాట్?.. ఐసీసీ వన్డే బ్యాటర్ల ర్యాంకింగ్స్?లో రెండో స్థానానికి ఎగబాకాడు. 2025ను నంబర్? వన్? బ్యాటర్?గా ముగించిన ఆటగాడు మరో భారత దిగ్గజం రోహిత్? శర్మ కావడం మరో విశేషం. రోహిత్?కు విరాట్?కు రేటింగ్? పాయింట్ల పరంగా కేవలం 8 పాయింట్ల వ్యత్యాసం మాత్రమే ఉంది. రోహిత్? ఖాతాలో 781 పాయింట్లు ఉండగా.. విరాట్? ఖాతాలో 773 పాయింట్లు ఉన్నాయి.ఈ ఏడాదే టెస్ట్?లకు, అంతకుముందు ఏడాది టీ20లకు రిటైర్మెంట్? ప్రకటించి వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్న విరాట్?.. వన్డేల్లో ఈ ఏడాది అద్భుత ప్రదర్శన కనబర్చాడు. 13 మ్యాచ్?ల్లో 3 శతకాల సాయంతో 651 పరుగు చేశాడు. ఇందులో ఛాంపియన్స్? ట్రోఫీ ఫైనల్లో పాక్?పై శతకం ప్రత్యేకంగా నిలిచిపోతుంది.

# ఎలిస్ పెర్రీ దూరం.. ఆర్సీబీకి భారీ ఎదురుదెబ్బ



కెప్టెన్ స్మృతి మంధానతో పెర్రీ (PC: BCCI)

వుమెన్? ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)-2026లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ)కి చిక్కు తప్పవని భారత మాజీ క్రికెటర్? ఆకాశ్ చోప్రా అన్నాడు. ఎలిస్ పెర్రీ లేనిలోటును ఎవరూ భర్తీ చేయలేరని పేర్కొన్నాడు. కాగా డబ్ల్యూపీఎల్ తాజా సీజన్ ఆరంభానికి ముందే ఆర్సీబీ కీలక ప్లేయర్ సేవ కోల్పోయింది. వ్యక్తిగత కారణాలతో ఈ ఎడిషన్ నుంచి పూర్తిగా తప్పుకొంటున్న ఆస్ట్రేలియా స్టార్ పెర్రీ ప్రకటించింది.

**అత్యధిక పరుగు**

గత మూడు సీజన్లుగా తమతోనే కొనసాగుతున్న పెర్రీని ఆర్సీబీ.. ఈ ఏడాది రూ.2 కోట్లతో జట్టు అట్టి పెట్టుకుంది. గతేడాది (2024) జట్టు టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషించిన ఆమె (972)...లీగ్? చరిత్రలో అత్యధిక పరుగు చేసిన ప్లేయర్ల జాబితాలో రెండో స్థానంలో ఉంది.

అయితే, తాజా ఎడిషన్?కు ఆమె దూరం కావడంతో.. భారత యువ క్రీడాకారిణి సయాలీ సత్‌గరేను ఆర్సీబీ జట్టులోకి తీసుకుంది.ఇక గతంలో గుజరాత్ జెయింట్స్ తరఫున రెండు సీజన్లలో కలిపి 4 మ్యాచ్ ఆడిన సయాలీ.. 20 పరుగు చేయగలిగింది. తాజాగా పెర్రీ స్థానంలో.. కనీస ధర రూ.30 లక్షలకు సయాలీని ఈసారి ఆర్సీబీ ఎంచుకుంది.

**సదర్లాండ్‌ కూడా**

మరోవైపు.. ఢిల్లీ క్యాపిటల్స్ ప్లేయర్, ఆస్ట్రేలియాకే చెందిన అనాబెల్ సదర్లాండ్ కూడా వ్యక్తిగత కారణాలతోనే లీగ్‌కు దూరమైంది. ఒక ఏడాది గుజరాత్ జట్టు తరఫున ఆడిన సదర్లాండ్ గత రెండు సీజన్లుగా ఢిల్లీతోనే ఉంది.ఈ ఏడాది రూ.2.20 కోట్లకు ఆమెను ఢిల్లీ కొనసాగించింది. సదర్లాండ్ స్థానంలో ఆసీస్ లెగ్ స్పిన్నర్ అలానా కింగ్‌ను క్యాపిటల్స్ తీసుకుంది. కింగ్ గత ఏడాది యూపీ వారియర్స్ తరఫున ఒకే ఒక డబ్ల్యూపీఎల్ మ్యాచ్ ఆడింది. ఈ నేపథ్యంలో కామెంటేటర్ ఆకాశ్ చోప్రా ఆసక్తికర వ్యాఖ్య చేశాడు.

**ఆ ప్లేయర్‌కు ఎవరూ సాటిరారు!**

ఈసారి ఎలిస్ పెర్రీ రావడం లేదు. అనాబెల్ సదర్లాండ్ కూడా ఈ సీజన్ ఆడటం లేదు. దీంతో ఆర్సీబీ, ఢిల్లీలకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆర్సీబీ ఈసారి ఫేవరెట్‌గా ఉంది.కానీ ఎలిస్ పెర్రీ లేకపోవడం వారి గెపు అవకాశాలపై కచ్చితంగా ప్రభావం చూపుతుంది. పెర్రీ స్థానంలో ఆర్సీబీ సయాలీ సత్‌గరేను తీసుకువచ్చింది. వీరి స్కిల్ సెట్ ఒకటే కావొచ్చు.. కానీ సయాలీ.. పెర్రీ స్థానాన్ని భర్తీ చేయలేదు.నైపుణ్యాల పరంగా ఎలిస్ పెర్రీకి సయాలీ దరిదాపుల్లోకి కూడా రాలేద్ను అని ఆకాశ్ చోప్రా చెప్పుకొచ్చాడు.అదే విధంగా.. అనాబెల్ స్థానంలో అలనా సరైన ప్లేయర్ కాదని ఈ మాజీ క్రికెటర్ అభిప్రాయపడ్డాడు. అనాబెల్ మీడియం పేస్ బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్ చేయగలదన్న ఆకాశ్ చోప్రా.. అలనా మంచి స్పిన్నర్ మాత్రమే అని.. బ్యాటింగ్ పరంగా ఆమె పెద్దగా ఆకట్టుకోలేదని పేర్కొన్నాడు.

**తారా నోరిస్ దూరం**

ఇదిలా ఉంటే.. యూపీ వారియర్స్ జట్టు సభ్యురా తారా నోరిస్ కూడా లీగ్‌కు దూరమైంది. టీ20 వరల్డ్ కప్ క్వాలిఫయర్స్‌లో తన జట్టు అమెరికా తరఫున బరిలోకి దిగేందుకు నోరిస్ ఈ నిర్ణయం తీసుకుంది. నోరిస్ స్థానంలో ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ చార్లీ నాట్‌ను వారియర్స్ జట్టులోకి ఎంచుకుంది. నాట్ గతంలో ఎప్పుడూ డబ్ల్యూపీఎల్ ఆడలేదు.

హర్మన్‌ప్రీత్ నాయకత్వంలో

# భారత్ మహిళల 5-0 క్లీన్ స్వీప్




తిరువనంతపురం: కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ధైర్యవంతమైన 68 పరుగులతో ముందుండి నడిపించగా, బౌలర్లు కూడా అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. ఫలితంగా, ఆధిపత్యం చెలాయించిన భారత్ మంగళవారం జరిగిన ఐదో టీ20లో శ్రీలంకపై 15 పరుగుల తేడాతో విజయం సాధించి, సిరీస్‌ను 5-0తో క్లీన్‌స్వీప్ చేసింది.భారత్ 77 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న కీలక సమయంలో హర్మన్‌ప్రీత్ ఈ సిరీస్‌లో తన తొలి అర్ధ సెంచరీని సాధించింది. ఆమె 43 బంతుల్లో చేసిన ఈ ఇన్నింగ్స్ సహాయంతో ఆతిథ్య జట్టు 175 పరుగుల గౌరవప్రదమైన స్కోరును సాధించింది.శ్రీలంక తరఫున ఓపెనర్ హసిని పెరీరా (65) మరియు ఇమేషా దులాని (50) అర్ధ సెంచరీలు చేసినప్పటికీ, చివరిలో వేగంగా పరుగులు చేయడంలో విఫలమై 160 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయి ఇన్నింగ్స్‌ను ముగించింది. దీంతో భారత్ ప్రపంచ కప్ గెలిచిన ఈ అద్భుతమైన సంవత్సరాన్ని విజయవంతంగా ముగించింది.ఛేజింగ్‌లో తమ కెప్టెన్ చమరి అటపట్టు (2)ను త్వరగా కోల్పోయినప్పటికీ, పెరీరా మరియు దులాని మధ్య రెండో వికెట్‌కు 79 పరుగుల భాగస్వామ్యం శ్రీలంకను రేసులో నిలబెట్టింది.పెరీరా మరియు దులాని ఇద్దరూ ఆత్మవిశ్వాసంతో బ్యాటింగ్ చేస్తూ క్రమం తప్పకుండా బౌండరీలు బాదుతూ, స్ట్రైక్‌ను కూడా చక్కగా మార్చుకున్నారు. అయితే, వారి 56 బంతుల భాగస్వామ్యంలో బౌండరీలు ఎక్కువగా రాబట్టలేకపోవడంతో, శ్రీలంక అవసరమైన రన్‌రేట్‌కు కాస్త వెనుకబడే ఉంది.శ్రీలంక నెం.3 బ్యాటర్ దులాని తన 39 బంతుల ఇన్నింగ్స్‌లో ఎనిమిది ఫోర్లు కొట్టగా, పెరీరా తన 42 బంతుల ఇన్నింగ్స్‌తో ఒక ఎండ్‌లో నిలదొక్కుకుంది. కానీ, వరుసగా వికెట్లు కోల్పోవడంతో అవసరమైన రన్‌రేట్ ఓవర్‌కు 13 పరుగులకు పైగా పెరిగింది.రెండో భాగంలో శ్రీలంకకు భారీ స్కోరు అవసరమైంది, కానీ వారు దానిని సాధించలేకపోయారు. భారత స్పిన్నర్లు దీప్తి శర్మ (1/28) మరియు వైష్ణవి శర్మ (1/33) కట్టుదిట్టమైన బౌలింగ్ చేశారు.12వ ఓవర్‌లో అమన్‌జోత్ కౌర్ (1/17) దులానిని అవుట్ చేసి భారత్‌కు తొలి వికెట్ అందించగా, దీప్తి దానిని సద్వినియోగం చేసుకుంది.14వ ఓవర్‌లో దీప్తి, నిలక్షికి సిల్వాను లెగ్-బిఫోర్ వికెట్ల ముందు దొరకబుచ్చుకుని, 134 మ్యాచ్‌లలో 18.62 సగటుతో 152 వికెట్లు తీసి మహిళల టీ20లలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచింది. ఈ క్రమంలో ఆమె ఆస్ట్రేలియాకు చెందిన మేగాన్ షట్ (123 మ్యాచ్‌లలో 16.57 సగటుతో 151 వికెట్లు) రికార్డును అధిగమించింది. 17వ ఓవర్లో పెరీరా బౌలింగ్ చేయడంతో ఐలాండర్స్ జట్టుకు ఎదురుదెబ్బ తగిలింది.అంతకుముందు, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (68) దృఢమైన ఇన్నింగ్స్, అరుంధతి రెడ్డి (27 నాటౌట్) చివరి ధాటితో భారత్ ఏడు వికెట్లకు 175 పరుగులు చేసింది.10 ఓవర్లు ముగిసేసరికి భారత్ ఐదు వికెట్లకు 77 పరుగులు చేసి కష్టాల్లో పడింది, కానీ హర్మన్‌ప్రీత్ సిరీస్‌లో తన తొలి ప్రభావవంతమైన ఇన్నింగ్స్‌తో నిలదొక్కుకుంది.తరువాత, అరుంధతి నాలుగు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 11 బంతుల్లో 27 నాటౌట్‌గా నిలిచి ఆతిథ్య జట్టు స్కోరును 150 దాటించింది.హర్మన్‌ప్రీత్ 43 బంతుల్లో తొమ్మిది ఫోర్లు, ఒక సిక్సర్‌తో రెండు వైపులా శక్తివంతమైన హిట్స్‌తో అబ్బురపరిచింది, అదే సమయంలో అమన్‌జోత్ కౌర్ (21)తో కలిసి ఆమె ఆరో వికెట్‌కు 61 పరుగుల భాగస్వామ్యం కూడా అంతే ముఖ్యమైనది.తన ఇన్నింగ్స్‌లో ఎక్కువ భాగం, హర్మన్‌ప్రీత్ భాగస్వామిని కోల్పోవడంతో భారత్ భారీ స్కోరు సాధించాలనే ఆశలు దెబ్బతినాయి, కానీ అమన్‌జోత్‌తో కలిసి భారత కెప్టెన్ తన బౌలర్లు తమను తాము రక్షించుకోవడానికి సిద్ధంగా ఉన్నారని నిర్ధారించుకుంది. లాంగ్ హ్యాండిల్‌ను మంచి ప్రభావానికి ఉపయోగిస్తూ, హర్మన్‌ప్రీత్ ఆఫ్-సైడ్‌లో కొన్ని బౌండరీల కోసం నేర్పుగా మైదానాన్ని ఛేదించేసింది.వైస్-కెప్టెన్ స్మృతి మంధానను ఈ మ్యాచ్ నుండి విశ్రాంతి తీసుకున్న తర్వాత, అరంగేట్రం చేసిన జి కమలినీ మరియు షఫాలీ వర్మల కొత్త ఓపెనింగ్ జోడీ చౌకగా పడిపోవడంతో ఇది భారతదేశానికి అనువైన ప్రారంభం కాదు.వరుసగా మూడు అర్ధ సెంచరీలు చేసిన షఫాలీ (5) ప్రారంభం నుండి దాడి చేయాలని అనిపించింది, కానీ రెండవ ఓవర్‌లో నిమాషా మీపేజ్ బౌలింగ్‌లో ఇమేషా దులానీ లాంగ్-ఆన్‌లో క్యాచ్ ఇచ్చింది.తన తొలి ఇన్నింగ్స్‌లో రెండు ఫోర్లు కొట్టిన కమలినీ (12) కవిషా దిల్హారి (2/11) బౌలింగ్‌లో స్వీప్ చేయడానికి ప్రయత్నించినప్పుడు కనెక్ట్ అవ్వలేకపోయింది మరియు ద్వారా నిర్ణయాన్ని తారుమారు చేసే ప్రయత్నం ఫలించకపోవడంతో ముందు నిలిచింది.భాగస్వామ్యం అవసరమైనప్పుడు, భారతదేశం హర్లీన్ డియోల్ (13) మరియు హర్మన్‌ప్రీత్‌లపై ఆశలు పెట్టుకుంది. కానీ ఒక క్యాచ్‌ను వదిలేయడం ద్వారా లైఫ్‌లైన్ అందుకున్న హర్లీన్, రష్మిక సెవ్వాండి బంతిని లైన్‌లోకి అడ్డంగా పెద్ద ఎత్తుకు తీసుకెళ్లింది, కానీ ఆమె స్టంప్స్‌పై ఇన్‌సైడ్ ఎడ్జ్‌ను పొందింది.అథాపత్తు (2/21) ఇన్నింగ్స్‌లో నాలుగో వికెట్‌ను పడగొట్టి, ప్రమాదకరమైన రిచా ఘోష్‌ను (5) వికెట్ల వెనుక క్యాచ్ ద్వారా అవుట్ చేయడంతో భారత్ పతనం కొనసాగింది.ఆ తర్వాత వెంటనే దీప్తి శర్మ (7) కూడా లంక కెప్టెన్‌కు వికెట్ సమర్పించుకోవడంతో స్కోరు 77 పరుగులకు ఐదు వికెట్లకు చేరింది.

జయ్ హజారే ట్రోఫీ..

# మళ్లీ ఓడిన ఆంధ్ర, హైదరాబాద్

బెంగళూరు: విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా సౌరాష్ట్రతో జరిగిన మ్యాచ్?లో ఆంధ్ర 74 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. ఆంధ్రకు నాగు మ్యాచ్?ల్లో ఇది మూడో ఓటమి. తొత బ్యాటింగ్ చేసిన సౌరాష్ట్ర 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 254 పరుగుచేసింది. లక్ష్యఛేదనలో ఆంధ్ర 47.2 ఓవర్లలో 180 పరుగులకే ఆలౌటైంది. ఒక్క బ్యాటర్ కూడా కనీసం అర్ధ శతకం చేయలేదు. ఓపెనర్ సిఆర్ జ్ఞానేశ్వర్ (33) టాప్ స్కోరర్. కేఎస్ నరసింహ రాజు (30), నితీశ్ కుమార్ రెడ్డి (30), హేమంత్ రెడ్డి (29), జాగర్లపూడి రామ్ (20లి) పరుగుచేశారు. శ్రీకర్ భరత్ (4), రికీ భుయ్ (4) సింగిల్ డిజిట్?కే పరిమితమయ్యారు. సౌరాష్ట్ర బౌలర్లలో అంకుర్ పన్వార్ (5/27) సత్తాచాటాడు. చిరాగ్ జైన్, హితేన్ కాన్బి, పార్త్ భుట్, సమర్ గజ్జర్ ఒక్కో వికెట్ తీశారు.

విశ్వరాజ్ జడేజా (3), హెత్విక్ కోటక్ (7), ప్రేరక్ మన్కడ్ (13), సమర్ గజ్జర్ (0) వరుసగా పెవిలియన్?కు చేరడంతో సౌరాష్ట్ర తొత తక్కువ స్కోరుకే ఆలౌటయ్యేలా కనిపించింది. 62 పరుగులకే నాగు వికెట్లు కోల్పోయిన ఆ జట్టును ఓపెనర్ హార్విక్ దేశాయ్ (61).. ఆరు, ఏడు స్థానాల్లో వచ్చిన చిరాగ్ జైన్ (69), రుచిత్ అహిర్ (76బీ 54 బంతుల్లో) ఆదుకున్నారు.ఆంధ్ర బౌలర్లలో సత్యనారాయణ రాజు 3, కేఎస్ నరసింహ రాజు 2, నితీశ్ రెడ్డి, జాగర్లపూడి రామ్ చెరో వికెట్ పడగొట్టారు.

**హైదరాబాద్?కు వరుసగా నాగో ఓటమి**

విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్?లో బరోడా 37 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొత బ్యాటింగ్ చేసిన బరోడా 4 వికెట్ల నష్టానికి 417 పరుగు చేసింది. టాప్?బ్యాటర్లు నిత్య పాండ్య (122), అమిత్ పాసి (127), కృనాల్ పాండ్య (109బీ 63 బంతుల్లో) శతకాల మోత మోగించారు. లక్ష్యఛేదనలో హైదరాబాద్ 49.5 ఓవర్లలో 380 పరుగులకు ఆలౌటైంది. అభిరత్ రెడ్డి (130), ప్రగ్యాన్ రెడ్డి (113) శతకా చేశారు. ఓపెనర్లు అమన్ రావు పేరాల (39), తన్మయ్ అగర్వాల్ (32) పరుగు చేశారు. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు.

## అర్జున్ ఇరిగేశి ఫిడే బ్లిట్జ్ కాంస్య విజేత



ఫిడే వరల్డ్ బ్లిట్జ్ చెస్ ఛాంపియన్ షిప్‌లో కాంస్య పతకం గెలుచుకున్న తెలంగాణ కుర్రాడు అర్జున్ ఇరిగేశిని.. ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం అభినందించారు. అతడి విజయం దేశ యువతకు స్ఫూర్తినిస్తోందన్నారు. 'చెస్‌లో భారతదేశం ప్రగతి కొనసాగుతోంది. ఇటీవల ఫిడే రాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో, దోహాలో జరిగిన ఫిడే వరల్డ్ బ్లిట్జ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకాలు గెలుచుకున్న అర్జున్ ఇరిగేశికి అభినందనలు' అని ప్రధాని మోదీ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు.అతడి నైపుణ్యాలు, ఓర్పు, అభిరుచి ఆదర్శప్రాయమైనవి. అతడి విజయాలు మన యువతకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయి. అతడికి నా శుభాకాంక్షలు అని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. మంగళవారం దోహాలో జరిగిన ప్రపంచ బ్లిట్జ్ ఛాంపియన్‌షిప్‌లో భారత గ్రాండ్‌మాస్టర్ అర్జున్ ఇరిగేశి కాంస్య పతకాన్ని సాధించిన విషయం తెలిసిందే. ఈ ఘనతతో, అతను ఓపెన్ కేటగిరీలో ప్రపంచ బ్లిట్జ్ ఛాంపియన్‌షిప్‌లో విశ్వనాథన్ ఆనంద్ తర్వాత పతకం గెలుచుకున్న రెండో భారతీయుడిగా నిలిచాడు.

షాహీన్ అఫ్రిది గాయంతో

## టీ20WC ముందు తిరిగి పాకిస్తాన్



కరాచీ: అనుభవజ్ఞుడైన పాకిస్తాన్ ఎడమచేతి వాటం పేస్ బౌలర్ షాహీన్ షా అఫ్రిది బుధవారం తర్వాత ఆస్ట్రేలియా నుండి స్వదేశానికి తిరిగి రానున్నాడు. వచ్చే ఏడాది ప్రారంభంలో భారత్ మరియు శ్రీలంకలో జరగబోయే టీ20 ప్రపంచ కప్‌లో అతని లభ్యతపై సందేహానెలకొన్నాయి. బిగ్ బాష్ లీగ్ (బీబీ)లో బ్రిస్బేన్ హీట్ తరఫున ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు మోకాలికి గాయం కావడంతో, చికిత్స మరియు పునరావాసం కోసం పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) అతన్ని లాహోర్‌లోని హై పెర్ఫార్మెన్స్ సెంటర్‌కు పిలిచింది.బీబీఎల్‌లో తన తొలి ప్రదర్శనలో ఇబ్బంది పడిన షాహీన్, 2021-22లో శ్రీలంకలో జరిగిన ఒక టెస్ట్ మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తూ గాయపడిన తర్వాత మోకాలి శస్త్రచికిత్స చేయించుకుని చాలా కాలం పాటు క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు.క్రికెట్ ఆస్ట్రేలియా (సిఎ)తో చర్చల తర్వాత షాహీన్‌ను వెనక్కి పిలిచినట్లు పిసిబి అధికారి ఒకరు తెలిపారు. గాయం నుండి కోలుకోవడానికి అతనికి పూర్తి విశ్రాంతి మరియు సమయం అవసరమని ప్రాథమిక సమాచారం అందిందని ఆయన చెప్పారు. బోర్డు వైద్యులతో సమావేశం తర్వాత గాయం తీవ్రత మరియు కోలుకోవడానికి పట్టే సమయం నిర్ధారించబడుతుందని ఆయన అన్నారు. టోర్నమెంట్ నుండి ముందుగానే వైదొలగడంపై షాహీన్ సోషల్ మీడియాలో నిరాశ వ్యక్తం చేశాడు.బ్రిస్బేన్ తరఫున ఆడటాన్ని నేను చాలా ఆస్వాదించాను మరియు జట్టుతో కలిసి ఈ సీజన్‌ను పూర్తి చేయలేకపోతున్నందుకు విచారంగా ఉంది, అని బీబీ జట్టు విడుదల చేసిన ఒక ప్రకటనలో అతను చెప్పాడు.ఆశాజనకంగా, నేను త్వరలోనే మైదానంలోకి తిరిగి వస్తాను, అని అతను రాశాడు. షాహీన్ బ్రిస్బేన్ హీట్ తరఫున నాగు మ్యాచ్‌లలో ఆడి, 76.50 సగటుతో రెండు వికెట్లు పడగొట్టాడు. తన మొదటి మ్యాచ్‌లో, రెండు ఫుల్-టాస్ బంతువేసిన తర్వాత అతన్ని బౌలింగ్ నుండి తప్పించారు. గాయం కాకముందే, శ్రీలంకతో జరగబోయే మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ (జనవరి 7-11) కోసం పాకిస్తాన్ జట్టులో షాహీన్‌ను చేర్చలేదు.

# సూర్య సినిమా

## భర్త మహాశయులకు విజ్ఞప్తి నుంచి వామ్మో వాయ్యో సాంగ్

మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వంలో, సుధాకర్ చెరుకూరి ఎస్ఎల్వి సినిమాస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ భర్త మహాశయులకు విజ్ఞప్తితో ఈ సంక్రాంతికి అద్భుతమైన వినోదాన్ని అందించడానికి సిద్ధంగా ఉన్నారు. ఆషికా రంగనాథ్, డింపుల్ హయతి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలు సినిమాపై మ్యాసీవ్ బజ్‌ను సృష్టించాయి. తాజాగా మేకర్స్ మరో బిగ్ అప్డేట్ ఇచ్చారు. భర్త మహా శయులకు విజ్ఞప్తి నుంచి వామ్మో వా య్యో సాంగ్ జనవరి 2న వరంగల్ లో నిర్వహిస్తున్న గ్రాండ్ ఈవెంట్ లో లాంచ్ చేయనున్నారు. సాంగ్ అనౌన్స్ మెంట్ పోస్టర్ లో రవితేజ మాస్ ఎనర్జీ అదిరిపోయింది. రవితేజ, ఆషికా రంగనాథ్, డింపుల్ హయతి కలర్ ఫుల్ అవుట్ ఫిట్స్ లో మాస్ అండ్ స్టైలిష్‌గా డాన్స్ చేస్తూ కనిపించిన



ఈ పోస్టర్ పర్ఫెక్ట్ ఫెస్టివల్ వైబ్ ని సెట్ చేసింది. సాంగ్ ప్రోమో అదిరిపోయింది. ఫస్ట్ బీట్ నుంచే పండుగ జోష్‌ను తెరపైకి తీసుకొచ్చింది. రవితేజ తన ట్రేడ్‌మార్క్ ఎనర్జీ, స్వాగ్‌తో మెస్మరైజ్ చేశారు. ఆషికా రంగనాథ్, డింపుల్ గ్లామర్‌తో పాటు గ్రేస్‌ఫుల్ డాన్స్ మూమెంట్స్‌తో అలరించారు. మాస్ ఆడియెన్స్‌ను ఆకట్టుకునే హుక్ స్టెప్స్, గ్రాండ్ విజువల్స్ తో థియేటర్‌లో అదిరిపోయే వామ్మో వాయ్యో పర్ఫెక్ట్ ఫెస్టివల్ సాంగ్. ఈ సినిమాకి టాప్ టెక్నికల్ టీం పని చేస్తోంది. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ ప్రసాద్ మురెళ్ల, జాతీయ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్, ప్రొడక్షన్ డిజైనర్ ఏఎస్ ప్రకాష్.

## మన శంకరవర ప్రసాద్ గారులో చిరు, వెంకీ అల్లరి

సంక్రాంతి వేడుకలు ముందుగానే ప్రారంభమయ్యాయి, మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేష్ కలిసి నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ ఎంటర్‌టైనర్ మన శంకర వర ప్రసాద్ గారు. హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న థర్డ్ సింగిల్ మెగా విక్టరీ మాస్‌లో వారి డైనమిక్ కెమిస్ట్రీ అదిరిపోయింది. ఇది ఎక్సయిట్మెంట్‌ని మరింతగా పెంచింది. ప్రేక్షకులను అలరించే సాంగ్స్ రూపొందించడంలో ప్రసిద్ధి చెందిన భీమ్స్ సిసిరోలియో, పండుగ పల్స్, డ్యాన్స్-ఫ్లోర్ ఎనర్జీతో నిండిన మరో అద్భుతమైన ట్రాక్‌ను అందించారు. నక్ష్ అజీజ్, విశాల్ దద్లాని పవర్ ఫుల్ వోకల్స్ అందిస్తూ పాటలో ఎనర్జీ నింపారు. కాసర్ల శ్యామ్ సాహిత్యం పక్కా మాస్ టచ్‌తో పాటు నాస్టాల్జియా ఫీల్‌ని మేళవించి, ఈ స్టార్ స్టడెడ్ రీయూనియన్‌కి పర్ఫెక్ట్ గా నిలిచింది. స్టైలిష్ పబ్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందిన ఈ పాటలో ఇద్దరు పవర్‌హౌస్ పెర్ఫార్మర్లు అదరగొట్టారు. చిరంజీవి గారి మెగాస్టార్ ఆరా, వెంకటేష్ గారి క్లాసీ చార్మ్ కలిసి ప్రతి ఫ్రేమ్ అద్భుతంగా వుంది. ఇద్దరి డాన్స్ మూవ్స్, కలర్‌ఫుల్ కాస్ట్యూమ్స్, సిగ్నేచర్ స్వాగ్ ఈ పాటను విజువల్‌మ్యూజికల్ స్పెక్టకిల్‌గా నిలబెట్టాయి. కొరియోగ్రాఫర్ విజయ్ పోలకి హై-వోల్టేజ్ స్టెప్పులతో పాట ఎనర్జీని మరింత పెంచారు. చిరంజీవి గారి ట్రేడ్‌మార్క్ గ్రేస్, వెంకీ గారి కూల్ స్టైల్.. ప్రతి బీట్ పండుగ ఉత్సాహాన్ని తాకేలా వుంది. ఈ ట్రాక్ ఒక విజువల్ ఫీస్ట్, మ్యూజికల్ ట్రీట్..ఫ్యాన్స్‌కి పర్ఫెక్ట్ న్యూ ఇయర్ సెలబ్రేషన్. మన శంకర వర ప్రసాద్ గారు జనవరి 12, 20226న సంక్రాంతికి గ్రాండ్‌గా విడుదల కానుంది.





## ఆద్యంతం వినోదభరితం అనగనగా ఒక రాజు

మూడు వరుస ఘన విజయాలతో తెలుగు ప్రేక్షకుల హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న స్టార్ ఎంటర్‌టైనర్ నవీన్ పొలిశెట్టి, 2026 సంక్రాంతికి తన తదుపరి చిత్రం అనగనగా ఒక రాజుతో అలరించనున్నారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తుండగా, శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. నూతన దర్శకుడు మారి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి కథానాయిక. మిక్కీ జె మేయర్ సంగీతం అందిస్తున్నారు. అసలుసిసలైన పండగ చిత్రంగా జనవరి 14న థియేటర్లలో అడుగుపెట్టనున్న అనగనగా ఒక రాజుపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే ప్రచార చిత్రాలలో వైవిధ్యం చూపిస్తూ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది ఈ చిత్రం. ఇక తాజాగా మరో వైవిధ్యమైన వేడుకను నిర్వహించింది చిత్ర బృందం. హైదరాబాద్‌లోని రాడిసన్ బ్లూ ప్లాజా హోటల్‌లో రాజుగారి పెళ్లి రిసెప్షన్ వేడుకను ఘనంగా నిర్వహించారు. పాత్రికేయ మిత్రుల సమక్షంలో వైభవంగా జరిగిన ఈ వేడుకలో అడుగడుగునా వైవిధ్యం ఉట్టిపడింది. నాయకానాయికలు నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి అనగనగా ఒక రాజు చిత్రంలోని భీమవరం బాల్మా, రాజుగారి పెళ్లిరో పాటలకు వేదికపై నృత్యం చేసి అందరిలో ఉత్సాహం నింపారు. అనంతరం అతిథులందరికీ స్వాగతం పలికి, నిజంగానే పెళ్లి రిసెప్షన్ వేడుకను తలపించారు. ఇక నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి నూతన వధూవరులులా వేదికపై కనిపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాత్రికేయులు బంధుమిత్రుల్లా ఒక్కొక్కరిగా వేదికపైకి వచ్చి.. ఆ జంటను ఆశీర్వదించడం, గిఫ్ట్ కవర్ ఇచ్చి వారిని ఓ ప్రశ్న అడగటం.. ఇలా ఎంతో కొత్తగా, సరదాగా ఈ వేడుక నడిచింది. నవీన్ పొలిశెట్టి మాట్లాడుతూ.. ఈ నూతన సంవత్సరం 2026 అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటున్నాను. 2024 అనేది నా జీవితంలో క్లిష్టమైన సంవత్సరం. వరుసగా మూడు విజయాలు అందుకున్న తర్వాత అదే ఉత్సాహంలో మీ ముందుకు మరో అదిరిపోయే సినిమాని తీసుకొద్దాం అనుకున్నాను. కానీ, ఒక యాక్సిడెంట్ జరగడం వల్ల నేను షూటింగ్ కి దూరమయ్యాను. మానసికంగా, శారీరకంగా కోలుకోవడానికి చాలా సమయం పట్టింది. అయితే అదే సమయంలో మా బృందంతో కలిసి ఈ అనగనగా ఒక రాజు కథ రాసుకోవడం జరిగింది. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి షూటింగ్ మొదలుపెట్టాము. ఆ సమయంలో అన్నా సినిమా ఎప్పుడు? అని చాలామంది మెసేజ్‌లు చేశారు. మీ అందరి ప్రేమ, మద్దతు వల్లే నేను త్వరగా కోలుకోగలిగాను.

## ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సఃకుటుంబానాం

రామ్ కిరణ్, మేఘ ఆకాష్ జంటగా నటిస్తున్న చిత్రం సఃకుటుంబానాం. నటకిరీటి రాజేంద్రప్రసాద్, హాస్యబ్రహ్మ బ్రహ్మానందం, శుభలేఖ సుధాకర్, సత్య, రాజశ్రీ నాయర్, రచ్చ రవి, గిరిధర్, తాగుబోతు రమేష్, భద్రం తదితరులు కీలకపాత్రలో పోషిస్తున్నారు. హెచ్ ఎన్ జి సినిమాస్ ఎల్ ఎల్ పి బ్యానర్ పై ఉదయ్ శర్మ రచన దర్శకత్వంలో మహదేవ్‌గౌడ్, నాగరత్న నిర్మా తలుగా



ప్రేక్షకుల ముందుకు న్యూ ఇయర్ సందర్భంగా జనవరి 1వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల దగ్గర ఉన్న సందర్భంగా ఒకరోజు ముందు గానే కొన్ని కుటుంబాలకు ప్రీమియర్స్ వేయగా అద్భు తమైన స్పందన లభించింది. కుటుంబ సమేతంగా వచ్చిన ప్రేక్షకులతో థియేటర్ హౌస్‌ఫుల్ కావడం విశేషం. ప్రేక్షకులంతా ఈ చిత్రం కుటుంబ సమేతంగా చూడవలసిందనీ, కుటుంబ విలువలు మరింత అందంగా, అర్థమయ్యే విధంగా ప్రేక్షకులకు చూపించడం వారికి ఎంతో సంతోషంగా అనిపించదని ప్రీమియర్ షో చూసిన ప్రేక్షకులు తెలిపారు. మణిశర్మ ఈ సినిమాకు సంగీతాన్ని అందించగా మధు దాసరి డిఓపిగా పని చేశారు. ఎడిటర్‌గా శశాంక్ మలి చేశారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర ట్రైలర్ కు సోషల్ మీడియా ద్వారా మంచి ప్రశంసలు వచ్చాయి. న్యూ ఇయర్ సందర్భంగా 2026 జనవరి1వ తేదీన ప్రేక్షకుల ముం దుకు రానుంది. 2026 సంవత్సరంలో అందరి జీవితాలు మరింత వెలుగు పొందాలని ప్రేక్షకులకు న్యూ ఇయర్ విషెస్ తెలుపుతూ సఃకుటుంబానాం చిత్ర బృందం నూతన సంవత్సర సందర్భంగా జనవరి 1వ తేదీన ఈ చిత్రం విడుదల కానందుని తెలిపారు.

## ‘టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్ అప్స్’ గంగ పాత్రలో నయన్



రాకింగ్ స్టార్ యశ్ లేటెస్ట్ సెన్సేషనల్ మూవీ ‘టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్-అప్స్’ మార్చి 19న ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున రిలీజ్ అవుతోంది. ఈ క్రమంలో మేకర్స్ మూవీలోని ఎవరికీ తెలియని, ఆకట్టుకునే ప్రపంచాన్ని బయట పెడుతోంది. రోజు రోజుకీ సినిమాపై అంచనాలు పెరుగుతున్నాయి. ఇప్పటికే కియారా అద్వానీ, హుమా ఖురేషి పాత్రలకు సంబంధించిన ఫస్ట్ లుక్స్ విడుదల చేసిన మేకర్స్.. ఇప్పుడు గంగ పాత్రలో నటిస్తోన్న నయనతార పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఈ లుక్‌లో నయనతార అందంగా, పవర్‌ఫుల్‌గా కనిపిస్తోంది. యశ్ చేస్తోన్న ఈ బిగ్గెస్ట్ ప్రాజెక్ట్‌లో నయనతార పాత్ర చాలా కీలకంగా ఉండబోతుందని ఈ పోస్టర్ ద్వారా తెలుస్తోంది. తన స్టార్ పవర్, వైవిధ్యమైన ఎమోషనల్ యాక్టింగ్‌తో నయనతార భారతదేశంలోని స్టార్ హీరోయిన్స్‌లో ఒకరిగా ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. అయితే ఇప్పుడు చేస్తోన్న టాక్సిక్ సినిమాలోని పాత్ర.. ఆమె ఇప్పటివరకు చేయనిది. ఈ సినిమాలో ఆమె ఓ డార్క్ వరల్డ్‌లోని పాత్రను పోషిస్తున్నారు. నయనతార తన సహజ సిద్ధమైన నటనతో బలమైన ప్రభావాన్ని చూపిస్తూ.. ప్రేక్షకులకు ఆ పాత్రను సరికొత్తగా అనిపించేలా పరిచయం చేయబోతుంది. గంగ పాత్రలోని నయనతార లుక్ చూస్తుంటే.. ఆమెలోని ధైర్యం, భయంలేని వైఖరి సినిమా భారీ స్థాయికి తగ్గట్టుగా కనిపిస్తోంది. పోస్టర్‌లో నయనన్. గంభీరమైన హావభావాలతో కనిపిస్తోంది. ఆమె చేతిలో తుపాకీ పట్టుకుని కనిపిస్తోన్న స్టైల్ అందంగా, మరోవైపు ప్రమాదకరంగా అనిపిస్తుంది. ఇది నాదంటూ చెప్పేలా, నా నిర్ణయాలు చెల్లుబాటవుతాయనే రీతిలో విశాలవంతమైన క్యాసినో ఎంట్రన్స్ దగ్గర నయన్ నిలుచుంది.

## నిజాయితీతో తీసిన సినిమా ‘ఈషా’ -నిర్మాత సురేష్ బాబు

ఇటీవల లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి వంటి బ్లాక్‌బస్టర్స్ అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటిల సక్సెస్‌ఫుల్ ద్వయం తాజాగా నందిపాటి ఎంటర్‌టైన్‌మెంట్స్, బన్నీవాస్ వర్క్స్ బ్యానర్స్‌పై ఈషాఅనే



హారర్ థ్రిల్లర్‌ను అందించారు. ఈ క్రిస్మస్‌కు విడుదలైన ఈ చిత్రం ఈ క్రిస్మస్ విజేతగా నిలిచింది. అంతేకాదు ఈ చిత్రంతో ఈ మిత్రద్వయం హ్యాట్రిక్ విజయాలను అందుకున్నారు. కేఎల్ దామోదర్ ప్రసాద్ సమర్పణలో హెచ్‌విఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద పోతుల హేమ వెంకటేశ్వరరావు నిర్మించిన చిత్రం ‘ఈషా’. ఈ చిత్రంలో త్రిగుణ్, హెబ్బా పటేల్, అఖిల్ రాజ్, సిరి హన్మంత్, పృథ్వీరాజ్ తదితరులు కీలక పాత్రల్ని పోషించారు. ఈ సినిమాని బన్నీ వాస్, వంశీ నందిపాటి సంయుక్తంగా డిసెంబర్ 25న రిలీజ్ చేశారు. ప్రస్తుతం ఈ మూవీ థియేటర్లో సక్సెస్ ఫుల్‌గా దూసుకుపోతోంది. ఈ క్రమంలో చిత్రయూనిట్ సక్సెస్ మీట్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ నిర్మాత సురేష్ బాబు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ ఈవెంట్‌లో.. సురేష్ బాబు మాట్లాడుతూ.. ‘మా దాముని ఫిల్మ్ ఛాంబర్ పనులు చూసుకోమని ఇటు సైడ్ పంపించాం. ఆ బాధ్యతలన్నీ కూడా దాము ఎంతో సమర్థవంతంగా చూసుకుంటున్నారు. మళ్లీ ఇలా ఆయన ‘ఈషా’ ఆడియెన్స్ ముందుకు రావడం ఆనందంగా ఉంది. ఆడియెన్స్ ముందుకు తీసుకు వచ్చి హిట్ చేసిన బన్నీ వాస్, నంది వంశిపాటికి కంగ్రాట్స్. నిజాయితీతో సినిమా తీస్తే హిట్ చేస్తామని ఆడియెన్స్ మరోసారి నిరూపించారు.

## ‘మ్యాజిక్’ని చూసి హిట్ చేయాలని కోరుకుంటున్నాను - మెహర్ రమేష్

ట్రీ వెంచర్స్ బ్యానర్ మీద రాజు సత్యం నిర్మించిన మరాఠీ చిత్రం ‘మ్యాజిక్’. జితేంద్ర జోషి హీరోగా రానున్న ఈ మూవీకి రవింద్ర విజయ కర్మార్కర్ దర్శకత్వం వహించారు. ఈ మూవీని జనవరి 1న రిలీజ్ చేయబోతో న్నారు. ఈ క్రమంలో చిత్రయూనిట్ మీడియా ముందుకు వచ్చింది. ఈ మేరకు నిర్వహించిన కార్యక్రమానికి మహా రాష్ట్ర మండలి అధ్యక్షురాలు గీతా, ఎమ్మెల్సీ అరుణ్ కుమార్, దర్శకుడు మెహర్‌రమేష్‌లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు.అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో.. మెహర్ రమేష్ మాట్లాడుతూ .. ‘రాజు సత్యం నాకు చాలా మంచి స్నేహితుడు. స్వర్గీయ పునీత్ రాజ్ కుమార్‌గారితో నేను చేసిన ‘వీర కన్నడిగ’ చిత్రంలో రాజు నటించాడు. అప్పటి నుంచి మా స్నేహం కంటిన్యూ అవుతూనే ఉంది. ఆయన ఇప్పుడు ‘మ్యాజిక్’ మూవీని నిర్మించారు. ట్రైలర్ చూశాను. నాకెంతో గ్రిప్పింగ్‌గా అనిపించింది. పూరిగారి చిత్రాల్లో రాజ్ నటించాడు. ఇప్పుడు ప్యాషనేట్ ప్రొడ్యూ సర్‌గా మారిపోయారు. బాలీవుడ్ అంతా కదిలి వచ్చి ఈ చిత్రం కోసం సపోర్ట్ చేశారు. హైదరాబాద్‌లోని మరాఠీ ప్రేక్షకులకు కూడా స్క్రీన్స్ ఉంటాయి. ఇక్కడి వారంతా ‘మ్యాజిక్’ మూవీని చూసి సక్సెస్ చేయండి’ అని అన్నారు.

## RK దీక్ష నుండి ట్రైలర్, సాంగ్ లాంచ్



ఆర్ కె ఫిలిమ్స్, సిగ్ధ క్రియేషన్స్ బ్యానర్‌లో డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ నిర్మాణ దర్శకత్వంలో బిఎస్ రెడ్డి సమర్పణలో ఢీ జోడి ఫేమ్ అక్స ఖాన్, అలేఖ్య రెడ్డి హీరోయిన్స్‌గా, కిరణ్ హీరోగా నటిస్తూ ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం దీక్ష. తులసి, అనూష, కీర్తన, ప్రవల్లిక, రోహిత్ శర్మ కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రా నికి రాజ్ కిరణ్ సంగీతం అందించగా మేఘన శ్రీను ఎడిటర్‌గా పనిచేశారు. విడుదల దగ్గర పడుతున్న సందర్భంగా చిత్ర ప్రముఖుల చేతుల మీదగా ఈ చిత్ర ట్రైలర్, సాంగ్ లాంచ్ చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు, తెలుగు చిత్ర ప్రొ డ్యూస్ కౌన్సిల్ సెక్రటరీ తుమ్మల ప్రసన్నకుమార్ తది తరులు పాల్గొన్నారు. చిత్ర దర్శక నిర్మాత పితాని రామ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ... నేడు సాంగ్ ? ట్రైలర్ లాంచ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన చదలవాడ శ్రీని వాసరావుకి, ఇతర అతిథులకు, ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. దీక్ష చిత్రాన్ని ఫిబ్రవరిలో విడుదల చేయా లని అనుకుంటున్నాను. ఎన్టీఆర్ అభిమానిగా ఆయన సినిమా పేరు మీద మరొక సినిమా చేయడం ఒక అదృష్టంగా భావిస్తున్నాను.






## సిద్ధు గాడి లవ్ స్టోరీ ఫస్ట్ లుక్ పోస్టర్

మహాన్, శృతి, మోహన సిద్ధి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా సిద్ధు గాడి లవ్ స్టోరీ. ఈ సినిమాను బాలబ్రహ్మాచారి సమర్పణలో శివ బ్రహ్మేంద్ర క్రియేషన్స్ బ్యానర్ పై సావిత్రమ్మ.సి. నిర్మిస్తున్నారు. రమేష్.సి. దర్శకత్వం వహిస్తున్నారు. వేణుగోపాల చారి కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ రోజు సిద్ధు గాడి లవ్ స్టోరీ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ లాంఛ్ ఈవెంట్ హైదరాబాద్ ఫిలింఛాంబర్ లో జరిగింది. ప్రముఖ దర్శకుడు వీఎన్ ఆదిత్య ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సిద్ధు గాడి లవ్ స్టోరీ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ లాంఛ్ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వీఎన్ ఆదిత్య మాట్లాడుతూ -డైరెక్టర్ కావాలనే తన కొడుకు రమేష్ కలను సిద్ధు గాడి లవ్ స్టోరీ సినిమాతో సావిత్రమ్మ నిజం చేశారు. రమేష్ ను యూఎస్ లో కలిశాను. సినిమా మీద ప్యాషన్ ఉన్న వ్యక్తి ఆయన. అక్కడ తన ప్రొఫెషనల్ కెరీర్ కంటిన్యూ చేస్తూ ఇండియా వచ్చి ఈ సినిమా కంప్లీట్ చేశారు. సిద్ధు సిద్ధార్థ్ రాయ్ లవ్ స్టోరీని ఖుషి సినిమాలో చూసి హిట్ చేశాం. ఇప్పుడీ సిద్ధు గాడి లవ్ స్టోరీ ని కూడా అలాగే ప్రేక్షకులు హిట్ చేయాలని కోరుకుంటున్నా. మహాన్, శృతి, మోహన సిద్ధి ముగ్గురూ కొన్ని మూవీస్ చేశారు. ఈ సినిమా వీళ్లకు మంచి పేరు తీసుకురావాలి. అలాగే ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా చేస్తున్న సాంబశివరావు నాకు మంచి మిత్రుడు. సిద్ధు గాడి లవ్ స్టోరీ పాటలు చాలా బాగున్నాయి. ఈ సినిమా ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నా అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044